నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

సంపుటి 11 | సంచిక 119

శుక్రవారం | 23 ఫిబ్రవరి 2018 | హైదరాబాద్ | పేజీలు 12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, ఫాల్గుణ మాసం, శుక్ల పక్ష తిథి : అష్టమి రా.10.06, కృత్తిక ఉ.10.33, వర్జ్యం రా.1.40 నుంచి 3.10 వరకు, రాహుకాలం: ఉ.10.30 నుంచి 12.00 వరకు; దుర్ముహూర్తం: ఉ.8.24 నుంచి 9.12 వరకు, తిరిగి మ.12.24 నుంచి 1.12 వరకు సూర్యోదయం : ఉ.6.42 గం; సూర్యాస్తమయం: సా. 6.17 గం.

కొత్త కార్పొరేషన్ ఆర్ఎస్ఎస్

సంక్షేమం కోసం రైతు సమన్వయ సమితి

- సంక్షేమం కోసం కార్పొరేషన్ చర్యలు
- లాభాపేక్షలేని సంస్థగా కార్యక్రమాలు
- త్వరలోనే జిల్లా, రాష్ట్రస్థాయి సమితుల ఏర్పాటు
- ఆర్ఎస్ఎస్‌కు విధులు, బాధ్యతలు అప్పగింత
- ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణాలో కొత్తగా మరో కార్పొరేషన్ ఏర్పాటు కానుంది. తెలంగాణ రాష్ట్ర రైతు సమన్వయ సమితి పేరిట రాష్ట్రంలో కొత్త కార్పొరేషన్ ప్రారంభించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు. వ్యవసాయాభివృద్ధి –రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను క్షేత్రస్థాయికి తీసుకుపోవడంలో ఈ కార్పొరేషన్ కృషి చేస్తుందని ప్రకటించారు. లాభాపేక్ష లేని సంస్థ (నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్)లాగా ఈ కార్పొరేషన్ పనిచేస్తుందని, ఈ సంస్థకు సమకూరిన నిధులను ఈ సంస్థ ఏర్పాటు చేసిన లక్ష్యాల సాధన కోసమే వినియోగిస్తారని స్పష్టం చేశారు. గ్రామ, మండల రైతు సమన్వయ సమితుల మాదిరిగానే త్వరలోనే జిల్లా, రాష్ట్రస్థాయి రైతు సమన్వయ సమితులు ఏర్పాటవుతాయని వెల్లడించారు. రైతు సమన్వయ సమితుల నిర్మాణం, విధులు, బాధ్యతలను నిర్ణయించడంతో పాటు, ఈ నెల 25,26 తేదీల్లో నిర్వహించే ప్రాంతీయ సదస్సులపై గురువారం ప్రగతి భవన్ లో సిఎం కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, మంత్రులు పోచారం శ్రీనివాస రెడ్డి, ఈటెల రాజెందర్, ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్ శర్మ, విప్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్ రెడ్డి, ఎంపిలు బి.వినోద్ కుమార్, గుత్తా సుఖేందర్ రెడ్డి, బాల్క సుమన్, అడ్వకేట్ జనరల్ ప్రకాశ్ రెడ్డి, సీఎం ముఖ్యకార్యదర్శి ఎస్.నర్సింగ్ రావు, వ్యవసాయ శాఖ కమిషనర్ జగన్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

విధులు..బాధ్యతలు : విత్తనం వేసిన దగ్గర నుంచి పంటకు మద్దతు ధర వచ్చే వరకు ప్రతీ దశలోనూ రైతు సమన్వయ సమితులు చురుకైన పాత్ర పోషించేలా వారికి విధులు, బాధ్యతలుంటాయని సిఎం స్పష్టం చేశారు. రైతు సమన్వయ సమితుల్లో కనీసం 51 శాతం మంది బలహీన వర్గాలు, మహిళలు ఉండేలా నిర్మాణం జరుగుతుందని చెప్పారు. ఈ నెల 25, 26 తేదీల్లో సదస్సుల్లో మండల రైతు సమన్వయ సమితి సభ్యులతో పాటు ఆయా జిల్లాలకు చెందిన

మిగతా 6లో

జగన్ కేసులో మోడీకి నోటీసులు

ఇందూ ఐటీ సెజ్ కేసులో కోర్టుకు లాగిన మారిషస్

ప్రధాని మోడీకి, ఆర్థిక, రెవెన్యూ మంత్రిత్వ శాఖలకు కూడా

- నెదర్లాండ్స్‌లోని ఆర్బిట్రేషన్ కోర్టును ఆశ్రయించిన మారిషస్
- ఈ మేరకు ప్రధాని మోడీకీ నోటీసులు
- తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రా కార్పొరేషన్‌కు ఓ లేఖ రాసిన మారిషస్ ప్రభుత్వం
- 50 మిలియన్ డాలర్ల నష్టపరిహారాన్ని డిమాండ్ చేసిన మారిషస్ సర్కారు





సెయింట్ లూయిస్: జగన్ అక్రమాస్తుల కేసులో భారత ప్రభుత్వాన్ని అంతర్జాతీయ కోర్టుకు మారిషస్ ప్రభుత్వం లాగింది. ఇందూ టెక్ జోన్ ఐటీ సెజ్ కేసుతో తాము భారీగా నష్టపోయామని, న్యాయం చేయాలని కోరుతూ మారిషస్ ప్రభుత్వం నెదర్లాండ్స్‌లోని ఆర్బిట్రేషన్ కోర్టుకు విన్నవించుకుంది. ప్రధాని నరేంద్ర మోడీ సహా కేంద్ర ఆర్థిక, వాణిజ్య పన్నులు, న్యాయ శాఖ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రులకు నోటీసులు జారీ చేసింది. తమ పెట్టుబడులకు విఘాతం కలిగిందని పేర్కొంటూ, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రా కార్పొరేషన్‌కు మారిషస్ ప్రభుత్వం ఓ లేఖ రాయడంతో పాటు మోడీకి లీగల్ నోటీసులు జారీ చేసింది. తాము భారీగా నష్టపోయామని, 50 మిలియన్ డాలర్ల నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ అంతర్జాతీయ న్యాయస్థానాన్ని మారిషస్ ప్రభుత్వం ఆశ్రయించింది. ఈ వ్యవహారంలో మోడీకి నోటీసులు పంపడమే కాకుండా, కేంద్ర ఆర్థిక, వాణిజ్య పన్నులు, న్యాయ శాఖ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రులను ప్రతివాదులుగా చేర్చింది. కాగా, ప్రధాని మోడీకి నోటీసులు రావడంతో కేంద్ర మంత్రులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మారిషస్ ప్రభుత్వం

మిగతా 6లో

కోదండరాం పార్టీ

తెలంగాణ జన సమితి బాణం గుర్తుకై వినతి



- మార్చి 10న వెలువడనున్న రాజకీయ పార్టీ ప్రకటన
- భారీ బహిరంగ సభకోసం స్టీరింగ్ కమిటీ ఏర్పాటు
- ఢిల్లీలో రాజకీయాల నిపుణుడు యోగేంద్రతో కోదండరాం రహస్య మంతనాలు

6లో

ఖలిస్థాన్ ఉగ్రవాదికి జస్టిన్ ట్రూడో ఆహ్వానం

- ఇండియాలో కొనసాగుతున్న ట్రూడో పర్యటన
- కెనడా ప్రధాని విందుకు ఖలిస్థాన్ ఉగ్రవాది
- ట్రూడో భార్యతో ఫొటోలు
- కొత్త వివాదానికి తెర లేపిన విందు

11లో



జనంతో జగన్

- అదే ఊపు అదే జోరు
- ప్రజా సంకల్ప యాత్రకు తగ్గని ప్రజాదరణ
- 95వ రోజు ముగిసిన జగన్ పాదయాత్ర
- హైదరాబాద్‌కు వై.ఎస్.జగన్
- తిరిగి శనివారం యాత్ర ప్రారంభం
- సమస్యలు వింటూ హామీలు ఇస్తూ
- తొలి రోజు నుంచి నేటి వరకు జనంలోకి దూసుకెళుతున్న వై.ఎస్.జగన్



(ప్రకాశం నుంచి సూర్య పొలిటికల్‌బ్యూరో ప్రత్యేక ప్రతినిధి) : ప్రజా సంకల్పయాత్ర తొలి రోజు నుంచి నేటి వరకు అదే ఊపు అదే జనం తాకిడి వై.ఎస్. జగన్‌లో అదే జోరు కొనసాగుతోంది. ఇప్పటివరకు వై.ఎస్.జగన్ 95 రోజుల పాదయాత్ర పూర్తిచేశారు. తాను పర్యటించిన ప్రతిచోట జనం ఆదరణ, ప్రజల విన్నపాలు పర్వం ఇంకా కొనసాగుతోంది. వరుసగా ఈ ప్రజా సంకల్పయాత్ర కొనసాగుతున్నా ఎక్కడా జనం ఆదరణ లేని చోటు కనిపించలేదు. ఎక్కడ చూసిన జనం..అవ్వ, తాత్త, విద్యార్థులు, చిన్నారులు ఇలా ప్రతి ఒకరు వై.ఎస్.జగన్ ప్రజా సంకల్పయాత్రలో అడుగులో అడుగు వేస్తూ ముందుకు కదులుతున్నారు. వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి 95వ రోజు పాదయాత్రను ముగించుకుని హైదరాబాద్‌కు బయలుదేరారు. గురువారం ఉదయం పీసీపల్లి మండలం అలవలపాడు నుంచి జగన్ పాదయాత్ర ప్రారంభమైంది. రామాపురం, గుడెవారిపాలె మీదుగా సాగిన పాదయాత్ర హాజీజ్‌పురం వద్ద ముగిసింది. ఇప్పటి వరకు జగన్ 1275.9 కిలో మీటర్లు నడిచారు.

జనంలోకి విస్తృతంగా పార్టీ నేతలు?: వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా జగన్ పాదయాత్రకు శ్రీకారం చుడుతున్న విషయం తెలిసిందే. కడపజిల్లా ఇడుపులపాయ నుంచి వై.ఎస్.జగన్ పాదయాత్రను ప్రారంభించారు. ఇప్పటికే రాయలసీమ

మిగతా 6లో

కేసీఆర్ పాలన ఘోరం

- ప్రశ్నిస్తున్న వార్ని అణిచివేస్తున్న టీఆర్ఎస్ సర్కార్
- యథేచ్ఛగా మానవహక్కుల ఉల్లంఘన
- తెలంగాణ ఏర్పాటు వల్ల ఆ నలుగురే బాగుపడ్డారు
- టీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలు అసంతృప్తి
- టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మానవ హక్కుల ఉల్లంఘనకు కేసీఆర్ ప్రభుత్వం పాల్పడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ కుమార్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ సమాజంలో ప్రశ్నించిన వారిని టీఆర్ఎస్ సర్కార్ అణిచివేస్తోందని అన్నారు. అధికారం, డబ్బుతో ఇతర పార్టీ నేతలను కేసీఆర్ కొనుగోలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. దళితులకు థర్డ్ డిగ్రీ, గిరిజనులకు బేడీలు వేసిన ఘనత కేసీఆర్ సర్కార్‌కే దక్కిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వల్ల అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తే, కేవలం కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత నలుగురే బాగుపడ్డారని ఉత్తమ్ వ్యాఖ్యానించారు. ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి టీఆర్ఎస్‌ను అధికారంలో నుంచి దింపేందుకు కాంగ్రెస్ ప్రజా చైతన్య యాత్ర ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. అర్హులైన దళితులకు మూడెకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలకు జనాభా ప్రతిపాదిక రిజర్వేషన్లు కల్పిస్తానన్న హామీ ఎటుపోయిందని ప్రశ్నించారు. కేసీఆర్ నాలుగేళ్ల పాలనలో తెలంగాణను భ్రష్టు పట్టించారని విమర్శించారు. ఓయూలో యువకుడు చనిపోతే సానుభూతి తెలపడానికి వెళ్లిన ప్రతిపక్ష నేతల పై కేసులు పెట్టి వేధిస్తున్నది కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. బంగారు తెలంగాణలో బడుగు, బలహీన వర్గాల విద్యా ర్థులకు ఇవ్వడానికి డబ్బులు లేవా? అని ప్రశ్నించారు. తెలంగాణ లో బడుగు, బలహీన, మహిళ, నిరుద్యోగులు అసంతృప్తితో ఉన్నారన్నారు. సేవాదల్ ని బలపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని పార్టీ నేతలు కోరారు. బ్రిటిష్ పరిపాలనను కూడా సేవాదల్ గడ గడ లాడించిందన్నారు. దేశ స్వతంత్ర

మిగతా 6లో

మహిళా విశ్వవిద్యాలయంగా కోఠి విమెన్స్ కాలేజీ

- సిఎం కేసిఆర్ ఆమోదంతో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభం
- విశ్వవిద్యాలయంగా మార్చడానికి కోఠి విమెన్స్ కాలేజీకి అన్ని వసతులున్నాయి
- విశ్వవిద్యాలయంగా మార్చేందుకు నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలి
- అధికారులకు ఆదేశించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి

6లో



అంతా ఇంతే!



ఈయన కూడా వెన్నుపోటు పొడవడు కదా!

అక్కడ అరకొర - ఇక్కడ అసలే లేదు

బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ రిస్క్‌లో తెలుగు రాష్ట్రాలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలుగు ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా బడుగు విద్యార్థుల భవితవ్యం ఆందోళనకరంగా మారింది. ఈ విద్యాసంవత్సరం పూర్తి కావస్తున్నా కూడా..గత ఏడాది ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ బకాయిలను విడుదలచేయకుండా అటు ఏపీలో చంద్రబాబు సర్కార్..ఇటు తెలంగాణలో కేసీఆర్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. ఏపీలో ట్యూషన్ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు అంతకంతకూ పేరుకుపోతున్నాయి. విద్యా సంవత్సరం మొత్తానికి కలిపి ఒకేసారి ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని ప్రొఫెషనల్ కాలేజీలు కోరుతున్నాయి. అలా సాధ్యంకాదు, నాలుగు క్వార్టర్లలో విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. వాస్తవంగా క్వార్టర్లవారీగా కూడా ఫీజులు విడుదల కాని పరిస్థితి! 2016-17 విద్యా సంవత్సరానికిగాను రూ.445 కోట్ల నిధులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని కలుపుకుంటే, ఇప్పటివరకు ప్రొఫెషనల్ కాలేజీలకు ప్రభుత్వం దాదాపు రూ.1,545 కోట్లు బకాయి పడింది. 2017-18 విద్యా సంవత్సరంలో చివరి క్వార్టర్ వరకు కూడా లెక్కతీస్తే ఈ మొత్తం రూ.2,500 కోట్లకు చేరే అవకాశం ఉందని సమాచారం. ప్రస్తుత విద్యా సంవత్సరం ఆరంభమై ఆరు నెలలు గడుస్తోంది. అంటే

- స్కాలర్‌షిప్స్ విడుదలలోనూ అదే తంతు
- భారీగా పేరుకున్న విద్యార్థుల ఫీజు బకాయిలు
- తెలంగాణాలో గత బకాయిలు రూ.1600 కోట్లు
- ఈ ఏడాదివి రూ. 2200 కోట్లు విడుదల చేయని వైనం
- ఏపీలోరూ. 2,500 కోట్లకు చేరిన ఫీజు భారం? స్కాలర్‌షిప్‌లోనూ ఇదే సీన్
- హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తున్న ప్రైవేటు కాలేజీలు
- విద్యార్థులకు అండగా పోరుబాట పట్టేందుకు బీసీ సంఘాలు సై

మిగతా 6లో



ఆయన వస్తే కరవు ఉండదు

ఏపీ సీఎం చంద్రబాబు

అనంతపురం, సూర్య ప్రతినిధి : ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఇటీవల దావోస్ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. పర్యటన అనుభవాలను ఈ సందర్భంగా అనంత ప్రజలతో ఆయన పంచుకున్నారు. ఇటీవల దావోస్‌కు వెళ్లినప్పుడు దావోస్‌లో ఓ కొత్త విషయం చూశాను. ఆయన ఏపీకి రావాలని వర్క్ చేస్తున్నాం. కరువు అదికానీ జయప్రదమైతే ఈ అనంత జిల్లా కరువును సునాయశంగా ఎదుర్కొనవచ్చు. మన వేరుశెనగ పంటలోనే ఒక చిన్నవస్తువులాంటి దాన్ని తయారుచేస్తారు. అది కెమికల్ కాదు. దాన్ని మన పొలంలోనే కలిపేస్తే పడిన నీళ్లన్నీ కిందికి పోకుండా భూమిలోనే తేమ ఉంటుంది. ఈ తేమ ఎండకాచిన ఆర్నేళ్లపాటు ఉంటుంది. పంటకు ఎప్పుడు కావాలంటే అప్పుడు నీళ్లిస్తుంది. ఒకప్పుడు వర్షం పడలేదని నేను రెయిన్ గన్ తెచ్చాను.. కానీ దావోస్ ప్రయోగం సక్సెస్ అయితే రెయిన్ అవసరముండదు. పంట వేస్తే మళ్లీ పంట తీసుకునే అవకాశం వస్తుంది. ఇది ఒక వినూత్నమైన కార్యక్రమం. వినూత్న ప్రయోగం ఏపీలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు సీఎం స్పష్టం చేశారు. ఈ విషయం చెప్పగానే ప్రజలంతా చప్పట్లు కొట్టి వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టిన చంద్రబాబును అభినందించారు. నీటి సమస్య అటుంచితే రైతులకు మరోసమస్య కూడా ఉందని చంద్రబాబు చెప్పుకొచ్చారు. పంటకు ఎరువులు వేయగానే వర్షం వస్తే.. ఎరువులన్నీ కొట్టుకునిపోతాయి. అయితే ఇక్కడ ఒక పదార్థం వేస్తే ఎరువులు మాత్రం కొట్టుకోని పోకుండా ఉంటాయి.. రనాఫ్ కావు. ఏ పంటకు ఏ ఎరువు వేస్తారో అది అక్కడే విధంగా మరో కొత్త ప్రయోగం చేస్తున్నాం. సాయిల్ టెస్ట్ అందుబాటులోకి వచ్చింది. రానున్న రోజుల్లో డ్రోన్ ద్వారా మీ పొలంలో రన్ చేయించి ఆ సాయిల్‌ను క్లౌడ్‌కు పంపించి. అదే సమయంలో మీ దగ్గరుండే ఫోన్‌ల ద్వారా భూసార పరీక్షల గురించి నేరుగా చూసుకునే పరిస్థితులు వస్తాయి. ఎక్కడైనా పొలంలో తెగెళ్లు ఉంటే చూసుకుని అక్కడ మాత్రమే మందులు వాడుకునేందుకు పరిస్థితులు రానున్నాయి అని చంద్రబాబు ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు.


ప్రాజెక్టుల ద్వారా ఖరీఫ్‌కు నీరు

- యుద్ధ ప్రాతిపదికన పనులు
- పని చేయని ఏజెన్సీల తొలగింపు
- కొత్త ఏజెన్సీలకు కేటాయింపు
- శుక్ర, శనివారాల్లో పాలమూరు పర్యటన
- పాలమూరు ప్రాజెక్టులపై మంత్రి హరీశ్ సమీక్ష



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో నాలుగు ఆన్ గోయింగ్ ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని నీటిపారుదల, మార్కెటింగ్‌శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు నీటిపారుదలశాఖ అధికారులను ఆదేశించారు. వచ్చే ఖరీఫ్ నాటికి పూర్తి చేసి నాలుగు ప్రాజెక్టుల కింద నిర్ణీత ఆయకట్టుకు నీరివ్వాలని ఆయన కోరారు. శుక్ర,శనివారాల్లో రెండు రోజులపాటు పాలమూరు జిల్లాలో తాను పర్యటించనున్నట్టు మంత్రి ప్రకటించారు. పాలమూరులోని నాలుగు ప్రాజెక్టుల పురోగతిని గురువారం నాడిక్కడ జలసౌధలో ప్యాకేజీల వారీగా సూక్ష్మ స్థాయిలో సమీక్షించారు. శుక్రవారం రాత్రి నాగర్ కర్నూల్ జిల్లాకలెక్టరేట్ లో పాలమూరు ప్రాజెక్టులపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్టు ఆయన చెప్పారు. ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల పనులకు చెందిన పెండింగ్ భూసేకరణ, ఇసుక రీచ్ ల సమస్య , తదితర సమస్యలను సమావేశంలో చర్చించనున్నారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్ ప్రాజెక్టుల నిర్మాణంలో భూసేకరణ ప్రక్రియ ఇంకా పెండింగ్ లో ఉండడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణమే భూసేకరణ పనులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తి చేయకుండా జాప్యం చేస్తున్న ఏజెన్సీల పై చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ముఖ్య మంత్రి కేసీఆర్ పాలమూరు ఆన్ గోయింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రధాన ప్రాధాన్యత ఇస్తున్న విషయాన్ని హరీశ్ రావు గుర్తు చేశారు. నత్త నడకన పని చేస్తున్న ఏజెన్సీలను గుర్తించి ఆయా ఏజెన్సీలను 60 సి నిబంధన కింద టర్మినేట్ చేసి వేరే ఏజెన్సీలకు పనులు అప్పగించాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో ఇరిగేషన్ ఇ.ఎన్.సి. మురళీధరరావు, మహబూబ్ నగర్ ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ ఖగేందర్ రావు , ఎస్.ఈ లు భద్రయ్య, రఘు నాథరావు తదితరులు పాల్గొన్నారు.

'నేను ఇచ్చిన పనికి బిల్లును మంజూరు చేయాల్సిందే'



అనంతపురం,సూర్యబ్యూరో: నేను ఎవరి మాటా విననని విషయం తెలుసు కదా? నేను ఇచ్చిన పనికి బిల్లును మంజూరు చేయాల్సిందే. ఇది పద్ధతి కాదు. ఇది మీకు తగదు అంటూ తెలుగుదేశం ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి, చీఫ్ విప్ పల్లె రఘునాథరెడ్డికి ఫోన్ చేసి వార్నింగ్ ఇస్తున్న వీడియో ఒకటి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రూ. 10 లక్షల సిమెంట్ రోడ్డు విషయమై వీరిద్దరి మధ్యా వాగ్వాదం రాగా, ఓ పీఆర్ ఉద్యోగి ఈ వీడియోను తీసి సోషల్ మీడియాలో పెట్టినట్టు తెలుస్తోంది. పుట్టపర్తి మండలం పెడబల్లికి చెందిన ఓ రోడ్డు కాంట్రాక్టుపై వచ్చిన వివాదంలో ఇరువురు నేతలూ కల్పించుకున్నట్టు తెలుస్తోంది. వీరిమధ్య జరిగిన సంభాషణను వీడియో తీసి పోస్టు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం నేతలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు స్పందించారు. వీడియోను వైరల్ చేశారన్న ఆరోపణలపై కొండసాని సురేష్ రెడ్డితో పాటు మరో ముగ్గురిపై కొత్త చెరువు పోలీసులు కేసు రిజిస్టర్ చేశారు.

పేదల పెళ్లిళ్లకు కల్యాణ లక్ష్మి అండ: మంత్రి లాక్ష్మారెడ్డి



మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్: తెలంగాణ ప్రభు త్వం ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి పథకం పేదల పెళ్లిళ్లకు అండగా నిలుస్తున్నదని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం జిల్లాలో పర్యటించిన మంత్రి ఈ సందర్భంగా మిడ్జిల్ తహసి ల్దారు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం బొమ్మరాసిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో నీళ్ల ట్యాంక్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేదప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని చెప్పారు. అన్ని వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ..దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నారని మంత్రి లక్ష్మారెడ్డి చెప్పారు.

5 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

వెలగపూడి, సూర్య ప్రతినిధి : వచ్చే నెల 5 వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.4, 5 లను విడుదల చేసింది. శాసనసభ, శాసనమండలి సమావేశాలు వెలగపూడిలోని సచివాలయంలో ప్రారంభం కానున్నాయి. మార్చి 5వ తేదీన (సోమవారం) ఉదయం 9.30 నిమిషాల నుంచి శాసనసభ, శాసనమండలి సమావేశాలు ప్రారంభమవుతాయని గురువారం విడుదల చేసిన జీవోల్లో ప్రభుత్వం పేర్కొంది.

సీఎం కేసీఆర్‌కు గవర్నర్ దంపతుల పరామర్శ

ప్రగతిభవన్‌కు వెళ్లి సీఎంకు ఓదార్పు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్‌రావును తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ నరసింహన్ దంపతులు పరామర్శించారు. సోదరి వియోగంతో బాధపడుతున్న ముఖ్యమంత్రిని గవర్నర్‌దంపతులు గురువారంనాడు ప్రగతిభవన్‌లో కలిశారు. సోదరి వియోగంతో బాధపడుతున్న సీఎం కేసీఆర్‌కు గవర్నర్ దంపతులు ఓదార్చారు. సీఎం కేసీఆర్ రెండో సోదరి పి. విమాలా బాయి బుధవారం సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో కన్నుమూసిన విషయం తెలిసిందే. నిన్న సాయంత్రం ఆమెకు తిరుమల గిరిలోని స్వర్గ శ్మశాన వాటికలో అంత్యక్రియలు పూర్తిచేసిన విషయం తెలిసిందే!.

యాదవుల అభ్యున్నతికి జాగృతి సంస్థ కృషి చేయాలి

షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాలతోపాటు నిరుద్యోగ యాదవ యువతీ, యువకులను పలు అంశాలపై చైతన్యపర్చేందుకు యాదవ జాగృతి సంస్థ కృషి చేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సూచించారు. యాదవులు అభ్యున్నతి యాదవజాగృతి సంస్థ కృషి చేయాలని మాజీమంత్రి సీ.కృష్ణాయాదవ్ సూచించారు. అన్ని రంగాల్లోను యాదవులింకా వెనుకబడి ఉన్నారని ఆయన అన్నారు. గురువారం రవీంద్రభారతిలో రాగం సతీష్‌యాదవ్ నేతృత్వంలో జరిగిన యాదవజాగృతి సంస్థ ఆవిర్భావోత్సవ కార్యక్రమానికి కృష్ణాయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నొముల నర్సింహయ్యయాదవ్, కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్, ఆలిండియా యాదవ విమెన్ ఫ్రంట్ సంస్థ చైర్‌పర్సన్ బొంతు శ్రీదేవి యాదవ్, దైవజ్ఞశర్మ, మాజీ కార్పొరేటర్ రామస్వామి యాదవ్, యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ గౌరవాధ్యక్షుడు డా.రవికిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ట్వీట్‌కు మంత్రి కేటీఆర్ స్పందన

- మిత్రుడి చికిత్సకు సాయం చేయాలని ట్వీట్
- స్పందించి రూ.4 లక్షలు మంజూరు చేయించిన మంత్రి



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తన స్నేహితుడు ప్రమాదంలో ఆసుపత్రిలో జీవచ్ఛవంలా కొట్టుమిట్టాడుతుండగా తన వంతు సహాయం చేయాలని నిర్ణయించాడు. రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో ప్రాణా లతో పోరాడుతున్న తన మిత్రుడి వైద్య ఖర్చుల కోసం సాయం చేయాలను కున్నాడు. రూ.లక్షల సాయం చేసే ఆర్థిక స్తోమత లేకపోవడం.. మిత్రుడి చికి త్సకు ఎలాగైనా సాయపడాలన్న బలమైన కోరికతో మెరుపులాంటి ఆలోచన చేశాడు. అతడు చేసిన ప్రయత్నానికి ఏకంగా రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారకరామారావు మనసున్న వ్యక్తిగా స్పందించి రూ. 4 లక్షల ఆర్థిక సాయం మంజూరు చేశారు.

మనసున్న మంత్రి కేటీఆర్

సూరారం కాలనీకి చెందిన విజయభాస్కర్ ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్నారు. సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటుంటారు. ఆన్‌లైన్‌లో బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్‌లో సభ్యుడు. ఇదే ఆర్గనైజేషన్‌లో నిజామాబాద్‌కు చెందిన ఇంజినీరింగ్ తుది ఏడాది చదువుతున్న వినాయక్ కూడా సభ్యుడు. వీరు తరచూ ఆన్‌లైన్‌లో బ్లడ్ డోనర్స్ గురించి మాట్లాడుతూ.. వివిధ కార్యక్రమాలలో కలుస్తుండే వారు. దీంతో మంచి మిత్రులుగా మారారు. వినాయక్ జనవరి 22న కళాశాల నుంచి ఇంటికి వెళుతుండగా మేడ్చల్ వద్ద మినీ ట్రక్కు ఢీకొట్టింది. దీంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. పరిస్థితి విషమంగా ఉండటంతో అతన్ని సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చేర్పించారు. అతడి వైద్యం కోసం తల్లిదండ్రులు సుమారు రూ.15 లక్షలు ఖర్చు చేశారు. మరో రూ.11లక్షలు ఖర్చవుతుందని ఆసుపత్రి వర్గాలు అంచనా వేశారు. వినాయక్ తల్లిదండ్రులు ప్రైవేట్ ఉద్యోగులు.. అప్పటికే పెద్ద మొత్తం డబ్బు ఖర్చు చేయడంతో చేతిలో డబ్బు లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఈ విషయం గమనించిన విజయభాస్కర్ తన వంతు సాయం చేయాలనుకున్నాడు. వెంటనే రాష్ట్ర మంత్రి కేటీఆర్‌కు తన మిత్రుడిని ఆదుకోవాలని పరిస్థితిని వివరిస్తూ ట్వీట్ చేశాడు. వెంటనే స్పందించిన మంత్రి కేటీఆర్ సీఎం సహాయ నిధి నుంచి రూ.4 లక్షలు నిధులు మంజూరు చేయించారు. ఒక్క ట్వీట్‌తో తన మిత్రుడికి సాయం అందడంపై విజయభాస్కర్ సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆన్‌లైన్‌లో బ్లడ్ డోనర్స్ తరపున విరాళాలు సేకరించామని, తన మిత్రుడిని కాపాడుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

రైతుసంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

- ఒక్క ఎకరా కూడా ఎండిపోకుండా చర్యలు
- ప్రతి నీటిబొట్టు సద్వినియోగానికి చర్యలు
- రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రైతాంగానికినాణ్యమైనకరెంటు, సాగునీళ్లు పండినపంటకుగిట్టుబాటు ధరఅందించడానికి అనుక్షణం ఆరాటపడుతున్నామని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇరిగేషన్ అధికారులందరూ కాలువలమీదనేఉంటూ, రైతాంగానికి నీరందించేందుకు చర్యలు తీసుకుంటూంటే, కొంతమంది ప్రతిపక్షనాయకులు పొలాలు ఎండిపోవాలి దానిమీదరాజకీయంచేయాలిఅనీచంగా ఆలోచిస్తు న్నారని విమర్శించారు. గోదావరిమీదనిర్మిస్తున్న సాగునీటి ప్రాజెక్టులతో ఉమ్మడి కరీంనగర్ జిల్లానుసస్యశ్యామలం కానుందన్నారు. అలాగే ఇప్పుడు రైతాంగం వేసుకున్న పంటకూడా ఎండిపోకుండా ఉండేందుకు పకడ్బందీప్రణాళికతో ముందుకుపోతున్నామని మంత్రి చెప్పారు. వానాకాలంపంటదోమకాటు వచ్చితీవ్రంగానష్టపోయామని, ఖరీఫ్‌కు ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలని కరీంనగర్ జిల్లాఎంపీలు, ఎమ్మెల్యేలు, మ్మెల్సీలు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు విన్నవించుకోగా సింగూరు నుంచి ఎస్ఆర్ఎస్‌పీకి సాగునీళ్లుఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఆనీటితో మొత్తంగా నాలుగు లక్షలఎకరాలు కాపాడుకున్నామన్నారు. సరస్వతికాలువ ద్వారా ఆదిలాబాద్, ఎత్తిపోతల ద్వారా నిజామాబాద్ జిల్లాల రైతాంగాన్ని ఆదుకోవడమే కాకుండా, కరీంనగర్ జిల్లాలో రెండు లక్షలఎకరాలపంటనుకాపాడుతున్నామని చెప్పారు. మనిషిరక్తపు బొట్టుకుఎంతవిలువఇస్తామో నీటిబొట్టుకూ అంతేవిలువ ఇస్తూ ప్రతిచుక్కను ఒడిసిపట్టుకుని రైతు వేసిన పైరును కాపాడేందుకు ప్రయత్నిస్తున్నామని ఈటల రాజేందర్ అన్నారు. ఆయకట్టుహక్కుదారులంద రికినీళ్లుఅందేలాచూడాలన్న ఆయన, పైనఉన్నరైతులుకూడాసహకరించాలని కోరారు. 24 గంటలకరెంటువళ్ళ కాలువలమీదఉన్న మోటార్లునీటినిమొత్తంలాగివేస్తున్నాయివాటిని 9 గంటలకుతగ్గించుకోవాలనికోరినట్లు తెలిపారు. ఒక్కఎకరం కూడా ఎండిపోకూడదుఅనేదే ప్రభుత్వ లక్ష్యమని, దానిలో భాగంగానే ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులతో మంత్రి ఈటల సమావేశమయి, దిశానిర్దేశం చేశారు.

టీ-పీసీసీ ఎస్సీసెల్ కన్వీనర్‌గా వచన్ కుమార్

నియామక పత్రాన్ని అందజేసిన టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: టీ–పీసీసీ ఎస్సీసెల్ రాష్ట్ర కన్వీనర్‌గా ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బుర్క వచన్‌కుమార్‌ను నియమించారు. ఈమేరకు రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లుభట్టివిక్రమార్క, ఎస్సీసెల్ చైర్మన్ ఆరేపల్లి మోహన్, కేంద్రమాజీ మంత్రి సర్వేసత్యనారాయణలు ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. మొదటి నుంచి కాంగ్రెస్‌పార్టీలో అంచెలంచెలుగా ఎదిగిన వచన్‌కుమార్ సేవలను గుర్తించిన పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆయన్ని ఎస్సీసెల్ కన్వీనర్‌గా నియమించినట్లు వెల్లడించింది. ఈసందర్భంగా వచన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీసెల్‌ను పటిష్టం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. గత రెండు దశాబ్దలుగా కాంగ్రెస్‌పార్టీకి అంకితభావంతో తాను చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర ఎస్సీసెల్ కన్వీనర్‌గా నియమించిన ఆలిండియా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, టీ–పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు భట్టివిక్రమార్క, ఎస్సీసెల్ చైర్మన్ ఆరేపల్లి మోహన్‌లకు ధన్యవాదలు తెలియజేస్తున్నట్లుగా పేర్కొన్నారు.

ప్రత్యేక హోదా కోసం పోరాటం

- ప్రత్యేక హెూదాపై అమలు చేయబోతున్న ప్లాన్
- యువతను ఉత్తేజపరిచేందుకు డిజిటల్ ఉద్యమానికి సిద్ధం
- ఏపీ యూనివర్శిటీలో విద్యార్థులకు టీషర్టులు పంపిణీ
- టీషర్టులపై ప్రత్యేక హెూదా ఆంధ్రుల హక్కు
- విదివిధానాలు ప్రకటించనున్న జనసేన అధినేత పవన్



హైదరాబాద్,మేజర్‌న్యూస్: పవన్ కల్యాన్ కొంత కాలంగా ప్రత్యేక హోదా కోసం కొత్త ప్రణాళికలో రాజకీయం చేపట్టారు. అందులో భాగంగా అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేసి జేఎఫ్‌సీ ఏర్పాటు చేశాడు. ఏపీ యూనివర్శిటీలలో చదివే విద్యార్థులకు ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అంటూ ఓకొత్త నివాదంతో విద్యార్థులతో చర్చించి కార్యచరణరూపొందిచి కేంద్రంపై పోరాటానికి సిద్దమైన పవన్. జనసేన అధినేత పవన్ కల్యాన్ ప్రత్యేక హోదా–ఆంధ్రుల హక్కు అనే నినాదాన్ని ముద్రించారు. ఆంధ్రప్రదేశ్ లోని యూనివర్శిటీల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు టీషర్టులను పంపిణీ చేయాలని జనసేన పార్టీ నిర్ణయించింది. జనసేన అధినేత సూచనలతో హోదా పోరాటాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలనే అంశంపై జనసేన విద్యార్థి విభాగం విధివిధానాలను రూపొందించింది. ప్రత్యేక హోదాపై యువతను ఉత్తేజపరిచేందుకు జనసేన ప్రయాత్నాలను ముమ్మరం చేసింది. దీంతో యువత ఎక్కువగా వినియోగించే సోషియల్ మీడియా వేదికపై హోదాపై డిజిటల్ ఉద్యమానికి జనసేన శ్రీకారం చుట్టింది. భగత్ సింగ్ స్టూడెంట్స్ యూనియన్ పేరుతో విద్యార్థి విభాగాన్ని జనసేన ఏర్పాటు చేసింది. ఆంధ్రప్రదేశ్ లోని యూనివర్శిటీల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు టీషర్టులను పంపిణీ చేయాలని జనసేన పార్టీ నిర్ణయించింది. ఈ టీషర్ట్ పై ప్రత్యేక హోదా – ఆంధ్రుల హక్కు అని ముద్రించారు. ఏపీ చిత్రంతో పాటు బిగించిన పిడికిలిని ప్రింట్ చేశారు. కిందవైపు జనసేన అనే పెద్ద అక్షరాలు ఉన్నాయి. ప్రత్యేక హోదాపై పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే క్రమంలో, యువతను ఉత్తేజ పరిచేందుకు ఆ పార్టీ విద్యార్థి విభాగం విధివిధానాలను రూపొందించింది. సోషల్ మీడియా వేదికగా ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యాచరణలో భాగంగానే విద్యార్థులకు టీషర్టులను పంపిణీ చేస్తోంది. ఇంతకు ముందే అన్ని రాజకీయ పార్టీ లను కూడగట్టి జెఎఫ్ సి(జాయింట్ ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటి)పేరుతో ఏర్పాటు చేశారు. ప్రత్యేక హోదాకోసం కేంద్రానికి ఇచ్చిన గడువు ముగిసింది. దీంతో అన్ని రాజకీయ పార్టీలతో సహా అందరికి హోదా కోసం పిలుపు నిచ్చారు. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని నినాదంతో ఆంధ్రప్రదేశ్ యూనివర్శిటి విద్యార్థులకు టీషర్టులు పంపిణి చేయాలని నిర్ణయం, ఉద్యమాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలి విద్యార్థులతో చర్చించినట్లు సమాచారం మహాన్యూస్‌పై దాడి ప్రజా స్వామ్యంలో ఇది మంచి పరిణామం కాదు– పవన్ కల్యాణ్ ప్రముఖ తెలుగు న్యూస్ ఛానెల్ మహాన్యూస్ సిబ్బంది, వాహనాలపై విజయనగరంలో ఈ దాడిని ఖండిస్తూ జనసేన అధినేత, సినీనటుడు పవన్ కల్యాణ్ ప్రెస్‌నోట్ విడుదల చేశారు. 'మహాన్యూస్ చర్చ కార్యక్రమం నిర్వహిస్తోన్న సీఈవో మూర్తి, సిబ్బందిపై దాడికి ప్రయత్నించడాన్ని జనసేన పార్టీ ఖండిస్తోంది. మహా న్యూస్ వాహనాలను ధ్వంసం చేయడం అప్రజాస్వామికం. విజయనగరంలో జరిగిన ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ, ప్రజాస్వామ్యంలో ఇది మంచి పరిణామం కాదని, మీడియా స్వేచ్ఛను ప్రతి ఒక్కరు కాపాడాలని జనసేన విజ్ఞప్తి చేస్తోంది' అని పవన్ పేర్కొన్నారు.

హోదాపై చర్చ దాడులను ఖండించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్

ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక హోదా ఉద్యమం కొనసాగుతున్న నేపథ్యంలో వివిధ ప్రవేట్ టీవీ ఛానళ్లు నిర్వహిస్తున్న చర్చా వేదికల్లో చోటు చేసుకుంటున్న ఉద్రిక్తలు, పలువురిపై జరుగుతున్న దాడి ఘటనలపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పదించారు. గురువారం సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆయనతో భేటీ సందర్భంగా జేఎఫ్‌సీ నివేదికలు,తదితర అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా జేఎఫ్‌సీ నివేదికలు,తదితర అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా టీవీ ఛానల్స్ నిర్వహించే చర్చా వేదికల్లో పలువురిపై దాడి అంశంపై పవన్ మాట్లాడుతూ నాపై రకరకాలుగా మాట్లాడుతున్నా భరిస్తాను. వ్యక్తిగా నేను భరిస్తున్నా,పార్లమెంట్‌లో ఆమోదించిన బిల్లులపై ప్రజలకు సమాచారం తెలుసుకొనే హక్కు ఉంది. దానిపై వారి నిరసననుగానీ, అభిప్రాయాలను తెలియజేసే హక్కు ప్రజా స్వామ్మంలో కల్పించబడింది. ఇది నియంతృత్వం కాదు దయయేసి ఎవరి అభిప్రాయాలను వ్యక్త పరచనీయండి. ఒక్కోసారి ఇబ్బందులు కలిగినా అది మనం వినడం ప్రజాస్వామ్మం తాలూకు లక్షణం దాడులు చేస్తే మరింత చలహీనపడతారు తప్ప బలపడరు. ప్రజలు సంపూర్ణంగా స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు చెప్పుకొనే విధంగా వారికి ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరుతున్నా అని తెలిపారు. మొన్న విజయవాడకు వెళ్లినప్పుడు విద్యుత్ ఒప్పంద ఉద్యోగుల సమస్యలపై పోరాటానికి మద్దతు తెలిపారు. వారు తమ ఇబ్బందులను చెప్పారు. ఇప్పటికే మిగులు విద్యుత్ ఉంది. సీఎం వారి పక్షాన నిలిచి,ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి. అలాగే అగ్రిగోల్డ్ బాదితులకు న్యాయం చేయాలి. మార్చి1న గుంటూరులో ప్రత్యేక హోదాపై ఏర్పాటు చేసిన సదస్సుకు నన్ను రామకృష్ణ గారు ఆహ్వానించారు. రెండు రోజుల్లో నా నిర్ణయం చెపుతా, నాకు ఇప్పటికే ఇతర కార్యక్రమాలకు టైం కేటాయించినందుకు వారితో మాట్లాడి ఒప్పిస్తాను. రెండు రోజుల్లో నిర్ణయం చెపుతా అని పవన్ కల్యాణ్‌అన్నారు. ప్రత్యేక హోదా పై ఇటివల విజయవాడలో ఓ ప్రవేట్ టీవీ ఛానల్ నిర్వహించిన చర్చావేదికలో సినీనటుడు శివాజీపై కొందరు బీజేపీ కార్యకర్తలు దాడికి యత్నించిన విషయం తెలిసిందే.

టెలిఫోన్ శాఖలో కారుణ్యనియామకాలు చేపట్టాలి

కేంద్రమంత్రిని కోరిన రాష్ట్ర బీజేపీ నేత కొలన్ శంకర్‌రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: టెలిఫోన్ శాఖలో కారుణ్య నియామకాలను చేపట్టాలని కోరుతూ కేంద్ర టెలికమ్యూనికేషన్స్‌శాఖ సహాయ మంత్రి మనోజ్‌సిన్హాను రాష్ట్ర బీజేపీనేత కొలన్ శంకర్‌రెడ్డి వినతిపత్రాన్ని అందజేశారు. విధి నిర్వాహణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టి న్యాయం చేయాలని కోరారు. ఎంతోమంది కిందిస్థాయి ఉద్యోగులు విధినిర్వాహణలో ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన సంఘటలున్నాయని, వారిపైనే ఆధారపడి ఉన్న కుటుంబాన్ని ఆదుకునేందుకు కుటుంబంలోని ఒక వ్యక్తికి కారుణ్యనియామకం ద్వారా ఉద్యోగాన్ని కల్పించాలని కోరారు. న్యూఢిల్లీలో కేంద్ర సహాయమంత్రితో భేటీ అయిన ఆయన మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట, మామిడిపల్లి, కందుకూర్, మహేశ్వరం ప్రాంతాల్లోని టెలిఫోన్ ఎక్స్చేంజ్‌లతోపాటు తుర్కయంజాల్, వికారాబాద్, తాండూర్, చేవెళ్ల ప్రాంతాల్లోని లోకల్ లైన్లను డైరెక్ట్ ఎక్స్చేంజ్‌లుగా మార్చాలని కొలన్ శంకర్‌రెడ్డి కోరారు. కేంద్రమంత్రిని కలిసినవారిలో జంద్యాల శంకర్‌రెడ్డి, కే.రాము, ఈశ్వర్‌రెడ్డిలు ఉన్నారు.

ప్రవాస భారతీయుల కష్టాలు పట్టని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: కువైట్ ప్రభుత్వం ప్రకటించిన ఆమ్నెస్టీ పథకం ద్వారా స్వదేశానికి తిరిగి రావాలని భావిస్తున్న ప్రవాస భారతీయులు, ప్రత్యేకించి తెలంగాణ నుంచి వెళ్లిన వలస కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి ఆర్సీ కుంతియా, ఏఐసీసీ కార్యదర్శి వీ.హన్మంతరావులు ఆందోళన వ్యక్తం చేశారు. కువైట్ లోని ప్రవాస భారతీయులకు సహాయం చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా విఫలం అయ్యాయని ధ్వజమెత్తారు. గురువారం గాంధీభవన్‌లో కుంతియా, వీహెచ్‌లు విలేకర్లతో మాట్లాడుతూ చిన్న చిన్న కారణాలతో కువైట్ జైల్లో మగ్గుతున్న ప్రవాస భారతీయులను కాపాడాల్సిన భాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందన్నారు. స్థానికంగా ఉన్న కార్మికులు డబ్బు లేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అటువంటి వారికి ప్రభుత్వమే ఫ్రీగా ఎయిర్ టికెట్ ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన 20 మంది ప్రవాస భారతీయులకు ఉచిత విమాన ప్రయాణ టికెట్లు పంపిణీ చేయడం జరిగిందని వెల్లడించారు.

కువైట్ ప్రభుత్వం ఆమ్నెస్టీ పథకాన్ని ఏప్రిల్ 22 వరకు పొడిగించారని, వీసాకు దరఖాస్తు చేసుకుంటే గుడ్ కాండక్టు సెర్టిఫికెట్ అడుగుతున్నారన్నారు. కానీ ఇక్కడి తెలంగాణ ప్రభుత్వం వారికి గుడ్ కాండక్ట్ సర్టిఫికెట్ ,ఇవ్వడంలేదన్నారు. ఇప్పటి వరకు శంషాబాద్ విమానాశ్రయానికి 600 శవపేటికలు వచ్చాయని, ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని కుంతియా, వీహెచ్‌లు విమర్శించారు.

బాబు రోజుకో మాట మాట్లాడుతున్నారు

సి.రామచంద్రయ్య

విజయవాడ, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదాపై చంద్రబాబు రోజుకో మాట మాట్లాడుతున్నారని కాంగ్రెస్ నేత సీ రామచంద్రయ్య విమర్శించారు. ఏయే రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ఉందో కూడ సీఎంకు తెలియకపోవడం ఆంధ్రప్రదేశ్ ప్రజల దౌర్భాగ్యం అని అన్నారు. దేశ వ్యాప్తంగా 11 రాష్ట్రాల్లో ప్రత్యేక హోదా అమలౌతోందని తెలియచేశారు. ఏరాష్ట్రంలోనైనా హోదాను చట్టంలో పెట్టినట్లు ఉంటే చూపించాలని డిమాండ్ చేశారు

బీటలు వారుతున్న టీడీపీ

బీసీ ఓటు బ్యాంకు... పట్టు సాధిస్తున్న జగన్

- నవరత్నాల ప్రకటనలతో జగన్‌కు చేరువవుతున్న బీసీలు
- కాపు రిజర్వేషన్ల కల్పన విషయంలో టీడీపీపై బీసీల గుర్రు
- క్రమంగా జగన్ వైపు మళ్లుతున్న బీసీ ఓటు బ్యాంకు
- దివంగత నేత వై.ఎస్.బీసీ అభిమానులు సైతం వైసీపీ వైపే
- కాంగ్రెస్ బీసీ ఓటు బ్యాంకు జగన్ వైపే వెళుతోందా ?
- ప్రజా సంకల్పయాత్రలో జగన్‌ను కలుస్తున్న బీసీలోని వివిధ కుల వృత్తిదారులు
- నేనున్నానంటూ జగన్ అభయం
- అధికారంపై ధీమాతో వైసీపీ శ్రేణులు ?

(ఏపీ–పొలిటికల్‌బ్యూరో): టీడీపీకి వెన్నుముఖగా నిలిచిన బీసీ ఓటు బ్యాంకుకు ఇప్పుడు బీటలు వారుతున్నాయా ? ఆ ఓటు బ్యాంకును సాధించడంలో వైసీపీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సఫలీకృతమవుతున్నారా ? కాపు రిజర్వేషన్ల కల్పనతో టీడీపీపై అగ్గిమీద గుగ్గిలమవుతున్న బీసీలు జగన్‌నే తమ నేత అని అంగీకరిస్తున్నారా? మీకు నేనున్నానంటూ నవరత్న పథకాలతో బీసీలకు దగ్గరయ్యే ప్రయత్నంలో వై.ఎస్.జగన్ సఫలీకృతమవుతున్నారా అంటే అవుననే అంటున్నాయి రాజకీయ వర్గాలు. కొన్ని దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని, ప్రస్తుత విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని టీడీపీ ఏలిందంటే ఆ పార్టీకి కంచుకోటగా ఉన్న మెజార్టీ బీసీ ఓటు బ్యాంకు అని ఎవరైనా ఇట్టే చెబుతారు. కానీ ప్రస్తుతం పరిస్థితులు అందుకు భిన్నంగా మారుతున్నట్లు కనిపిస్తోంది. ఒకప్పుడు టీడీపీకి జై కొట్టిన బీసీ సామాజిక వర్గం ఇప్పుడు వైసీపీకి వెన్నుదన్నుగా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రత్యేక హామీల ద్వారా బీసీల మనస్సు గెలవడంలో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సఫలీకృతమవుతున్నారని వైసీపీ బీసీ నేతలు సైతం ప్రశంసిస్తున్నారు. ఒకప్పుడు బీసీలకు వైసీపీ దగ్గరవడంలేదు అన్న ఆ పార్టీ బీసీ నేతలు సైతం ప్రస్తుత పరిణామాల పట్ల హర్షం వ్యక్తంచేస్తున్నారు. మెజార్టీ బీసీలను ఆకర్షించడంలో వై.ఎస్.జగన్ ప్రకటించిన నవరత్నాల పథకాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని వారు పేర్కొంటున్నారు. మరోవైపు కాపు రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బీసీలు గుర్రుగా ఉన్న విషయం తెలిసిందే. దీంతో టీడీపీ వెంటనడుస్తున్న బీసీలు కాస్త ఇప్పుడు ప్రత్యామ్నాయంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ విషయాన్ని అధికార టీడీపీ నేతలు కూడా అంతర్గతంగా ధృవీకరించడమే కాదు ఆందోళనకు గురవుతున్నట్లు సమాచారం.

వైసీపీ నేతల్లో పెరుగుతున్న ధీమా?: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తొలినుంచి రెడ్లు, మైనార్టీలు, దళిత ఓట్లు అని చెప్పవచ్చు. అందుకే మెజార్టీ జనాభా వున్న బీసీలు ఆ పార్టీకి దగ్గరకాకపోవడం వల్లే గత 2014 ఎన్నికల్లో ఆ పార్టీ అధికారానికి దూరమైంది. కానీ మారుతున్న రాజకీయ సమీకరణల నేపథ్యంలో బీసీ ఓటు బ్యాంకుపై పట్టుసాధించడంలో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సఫలీకృతమవుతున్నారని చెప్పవచ్చు. తమ పార్టీకి బీసీలు దగ్గరవ్వడంలేదని, ఇందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని వైసీపీ అధినేత వై.ఎస్.జగన్‌కు పలుమార్లు ఆ పార్టీ నేతలు మొరపెట్టుకొన్నారు. కానీ ఆ తారువాత కాలంలో



వాస్తవాలను గ్రహించిన వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఓ ప్రత్యేక కార్యచరణ ద్వారా బీసీలకు దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. అదే సందర్భంలో కాపు రిజర్వేషన్ల కల్పన చర్యలతో టీడీపీపై గుర్రుగా ఉన్న బీసీలు తమకు ఏకైక ప్రత్యామ్నాయంగా వైసీపీని భావిస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా బీసీలలోని వివిధ కులాల వృత్తులకు, వారి అభ్యుదయానికి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తన నవరత్నాలు పథకాలలో పలు హామీలు చేర్చారు. దీంతో తన తండ్రి దివంగత నేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి వలే వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి కూడా హామీల అమలులో ముందడుగు వేస్తారన్న దీమను బీసీలు వ్యక్తంచేస్తున్నారని వైసీపీ బీసీ నేతలు పేర్కొంటున్నారు. తాము బీసీ సమస్యలపై అధ్యయనం చేస్తున్న సమయంలో తమను కలసిన బీసీ వర్గాలు ఈ రకమైన అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తున్నారని వారు పేర్కొంటున్నారు. అదే సందర్భంలో కాంగ్రెస్ వైపు ఉన్న బీసీలు సైతం వైసీపీ వైపు దృష్టిసారిస్తున్నారని హస్తం నేతలు సైతం పేర్కొంటున్నారు. ఇదిలావుంటే దివంగత నేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి హయాంలో ఆయన అన్ని వర్గాలకు మేలు చేశారని, అందులోనూ బీసీలు ఉన్నారని ఆయన సహచర నేతలు పేర్కొంటున్నారు. వచ్చే ఎన్నికల నాటికి దివంగత నేత వై.ఎస్.కు ఉన్న బీసీ అభిమానులు సైతం వై.ఎస్.జగన్ వైపు మళ్లే అకాశయుందని వారు పేర్కొంటున్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీఎం చంద్రబాబు ఇంతవరకు బీసీల కోసం ప్రత్యేక పథకాలేవీ తీసుకురాలేదని, కానీ నవరత్న పథకాల ప్రకటన ద్వారా బీసీల్లో మాత్రం వై.ఎస్.జగన్ నమ్మకం పెంచుకోగలిగారని బీసీ సంఘాల నేతలు సైతం పేర్కొంటున్నారు.

అధికార పీఠంపై పెరుగుతున్న ధీమా ?: గత సార్వత్రిక ఎన్నికల్లో ఐదు లక్షల పై చిలుకు ఓట్ల తేడాతో వైసీపీ అధికారానికి దూరమైంది. నాడు వై.ఎస్.జగన్ వెంట రెడ్లు, దళిత, మైనార్టీ వర్గాలు ఏకపక్షంగా నిలిచాయి. అయితే ఇప్పుడు మారుతున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో బీసీలు టీడీపీ దూరమవుతున్నారు. అయితే వచ్చే ఎన్నికల నాటికి బీసీలు సైతం వైసీపీనే ప్రత్యామ్నాయంగా భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ గెలుపుఖాయమన్న ధీమాను వైసీపీ నేతలు వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికే ప్రజా సంకల్ప యాత్ర ద్వారా బీసీలో తమ అధినేత వై.ఎస్.జగన్ నమ్మకం పెంచుతున్నారని, త్వరలో తమ పార్టీ తరపున నిర్వహించే బీసీ గర్జనలో అది రెట్టింపు అవుతుందని వారు పేర్కొంటున్నారు.

నా వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా

విజయసాయిరెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: కొందరు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్నారంటూ తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయి రెడ్డి స్పష్టం చేశారు. రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తిస్తున్న నలుగురు ఆల్ ఇండియా సర్వీస్ అధికారులపై తక్షణ చర్య తీసుకోవాలని ఆయన గురువారమిక్కడ డిమాండ్ చేశారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను టీడీపీ నేతలతో కలిసి ప్రలోభాలకు గురి చేస్తూ పెద్ద మొత్తంలో లంచాలు ఇవ్వజూపుతూ అనైతికంగా వ్యవహరిస్తున్నారని విజయసాయి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి కార్యాలయంలో పని చేస్తున్న ఐఏఎస్ అధికారి సతీష్ చంద్ర, మరో ఇద్దరు ఐఏఎస్ అధికారులు రాజమౌళి, సాయిప్రసాద్‌తో పాటు ఐపీఎస్ అధికారి ఇంటలిజెన్స్ అడిషనల్ డీజీ ఏబీ వెంకటేశ్వరరావుల వ్యవహార శైలిని ఆయన తప్పుబట్టారు.

2న జాతీయ రహదారుల దిగ్బంధం

- ఏపీ ప్రజల్ని నడిరోడ్డున పడేశారు
- 17 పార్టీల మద్దతుతో అవిశ్వాసం
- ఏపీ పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి

చిత్తూరు, మేజర్‌న్యూస్: టీడీపీ, బీజేపీ పార్టీలు రెండు రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేశాయని ఏపీ పీసీసీ అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి విమర్శించారు. వారి సొంత లాభం కోసం ప్రజల్ని నడిరోడ్డున పడేశారన్నారు. నాలుగేళ్లుగా ఒకరికొకరు పొత్తు పేరిట అధికారం కొనసాగించి, ఇప్పుడు ప్రజల్ని మోసం చేయడానికి కొత్త నాటకం ఆడుతున్నారని విమర్శించారు. ఏపీకు హోదా ఇవ్వడానికి చట్టంలో సవరణ చేయాలంటున్నారని మరి గత నాలుగేళ్లుగా ఎందుకు సవరణ చేయలేదని ఆయన ప్రశ్నించారు. 2019లో కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం అధికారంలో రాగానే, రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని, ఏపీకి హోదాపై తొలి సంతకం చేస్తారంటూ ఆయన పేర్కొన్నారు. గురువారం చిత్తూరు నగరంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయం ఎదుట 'ఆంధ్రుల ఆత్మగౌరవ దీక్ష' పేరిట



సమావేశం నిర్వహించారు. రఘువీరారెడ్డి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల విభజన అన్ని రాజకీయ పార్టీల ఆమోదంతోనే జరిగిందని, ఎన్‌డీఏ, టీడీపీలు పదేళ్లపాటు హోదా ఇస్తామని చెప్పి ప్రజల్ని మోసం చేశాయన్నారు. ఇప్పుడేమో కొత్తగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ కొత్త నాటకాలు ఆడుతున్నారన్నారు. జరగనున్న పార్లమెంటు సమావేశాల్లో హోదానే ప్రజల ఎజెండాగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందన్నారు. రాహుల్‌గాంధీ నేతృత్వంలో 17పార్టీల మద్దతు కూడగట్టి పార్లమెంటులో అవిశ్వాసం పెడతామన్నారు.

టీడీపీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఏప్రిల్ 5లోపు కేంద్రం మెడలు వంచి రాష్ట్రానికి హోదా తీసుకురావడంతోపాటు విభజన చట్టం ప్రకారం నిధులు సమకూర్చేలా ఎన్‌డీఏపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. లేనిపక్షంలో ప్రజాదోహుల పార్టీగా మిగిలిపోతుందన్నారు. హోదా ఇవ్వాలని డిమాండ్‌తో మార్చి 2న రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ రహదారుల దిగ్బందం, 6,7,8వ తేదీల్లో పార్లమెంటు ముట్టడి చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మాజీ ఎంపీ చింతా మోహన్, మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌భాషలు మాట్లాడుతూ గద్వాలలో జరిగిన సమావేశంలో రాష్ట్ర విభజనకు మొట్టమొదట లేఖ ఇచ్చింది తమ పార్టీనేనని చంద్రబాబు నాయుడు బహిరంగంగా అంగీకరించారని, ఎన్నికల్లో ఈ నెపం మొత్తం కాంగ్రెస్‌పై వేశారన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టుపెట్టిన వ్యక్తిగా చంద్రబాబు నాయుడు చరిత్రలో నిలిచి పోతారన్నారు.

పార్టీ కోసం పనిచేసే వారికే ప్రాధాన్యత

- రానున్నా ఎన్నికల్లో యువతకు చాన్స్
- ఇది కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ నిర్ణయం
- రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి ఆర్సీ కుంతియా

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః పార్టీ కోసం ఎవరైతే పనిచేస్తారో వారికి అధిక ప్రాధాన్యతనివ్వాలని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ నిర్ణయించారని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి ఆర్సీ కుంతియా తెలిపారు. రానున్నా ఎన్నికలలో యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తామని రాహుల్ గాంధీ చాలా స్పష్టంగా చెబుతున్నారని ఆయన పేర్కొన్నారు. టీఆరెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని కుంతియా అన్నారు. గురువారం ఇందిరాభవన్‌లో జరిగిన సేవాదళ్ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్‌పార్టీ ఇస్తే మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్, బంగారు తెలంగాణ చేస్తానని చెప్పి ప్రజలను ఇంకా మభ్యపెట్టే ప్రయత్నాన్ని చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ బంగారు తెలంగాణ కాలేదని కానీ కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారు కుటుంబం అయిందని ఆయన ఎద్దేవా చేశారు. దేశ స్వతంత్ర పోరాటంలో,తరువాత కాంగ్రెస్ పార్టీ బలీయమైన శక్తిగా ఎదగడానికి సేవాదళ్ కృషి ఎంతో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కి ఎవరు వ్యతిరేకంగా మాట్లాడిన వారిని కాంగ్రెస్ శత్రువులుగా



చూడాలన్న ఆయన, కాంగ్రెస్ వాదులందరూ ఐక్యంగా ముందుకుసాగాలన్నారు. రానున్నా ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త సైనికుని మాదిరిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అదుకారంలోకి రావడానికి కృషిచేయాలన్నారు. సేవాదల్ ప్రజల దృష్టిని ఆకర్షించాలంటే పోలీసులకుధీటుగా,సమాజంలో సేవ చేయాలన్నారు. .అప్పుడే ప్రజల దృష్టి సేవాదల్ పై ఉంటుందని కుంతియా అన్నారు.

చంద్రబాబు మరో నాటకం : వైసీపీ నేత అంబటి

విజయవాడ, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక ఊసరవెల్లి అని, ఆయనకు ఎప్పుడు ఎలాంటి మోసాలు చేయాలో బాగా తెలుసని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అంబటి రాంబాబు ధ్వజమెత్తారు. ప్రత్యేక హోదాతో లాభం లేదని చెప్పిన చంద్రబాబు, ప్రత్యేక హోదాను చంపేయాలనుకున్నారని మండిపడ్డారు. ప్రత్యేక హోదాను పొందిన రాష్ట్రాలు నష్టపోయాయని, ప్యాకేజీనే అద్భుతం అంటూ చంద్రబాబు ప్రచారం చేశారని అన్నారు. ఈ సమయంలో ప్రత్యేక హోదాను బతికించేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉద్యమాలు చేశారని స్పష్టం చేశారు. సభలు, సమావేశాలు పెట్టి ఇప్పటికీ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్న ఘనత వైఎస్ జగన్‌దేనని, ప్రత్యేక హోదా కోసం ఎంపీలు రాజీనామాలు చేస్తారని కూడా వైఎస్ జగనే చెప్పారని గుర్తు చేశారు. ప్రత్యేక హోదా ఉద్యమం ఉధృతమవుతున్న సమయంలో చంద్రబాబు మరోనాటకానికి తెరలేపుతున్నారని, ఇప్పుడు ప్రత్యేక హోదా పల్లవి అందుకున్నారని విమర్శించారు. గడిచిన నాలుగేళ్లలో చంద్రబాబు ఒక్కసారైన ప్రత్యేక హోదా కావాలన్నారా అని ప్రశ్నించారు. పార్టీలు, ప్రజలు రోడ్డు మీదకొచ్చి ఉద్యమాన్ని ఉధృతం చేస్తుంటే చంద్రబాబు మాత్రం కోవర్టులా వచ్చి దాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని, గతంలో డ్రామాలు ఆడిన చంద్రబాబుకు ఏగతి పట్టిందో ఇప్పుడు నాటకాలాడుతున్న బీజేపీ, టీడీపీకి అదే గతి పడుతుందని అంబటి హెచ్చరించారు.

సంపాదకీయం

editpage@suryaa.com

“ సైన్యాధిపతి జనరల్ బిపిన్ రావత్ ఇటీవల తరచు వార్తల్లో నిలుస్తున్నారు. ఆయనకు ముందు సైన్యాధిపతులుగా ఉన్నవారు కూడా మీడియాతో మాట్లా డుతుండడం, తమ అభిప్రాయాలు వెలిబుచ్చుతుండడం జరిగింది. కాని జనరల్ రావత్ వైఖరి వారికి భిన్నంగా కానవస్తోంది. సరిహద్దులలో పరిస్థి తిపై ఆయన ఈమధ్య కాలంలో ఏవో ప్రకటనలు చేస్తూనే ఉన్నారు. ఆ సంగతి అలా ఉంచితే, దేశానికి శీర్షం అనదగిన జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో పరిస్థితిపై జనరల్ రావత్ గత జనవరిలో వ్యక్తం చేసిన అభిప్రాయం మాత్రం స్వాగతిం చదగినదిగా కనిపిస్తోంది. వాస్తవానికి బంగ్లాదేశీయుల అక్రమ వలస అస్సాంలో అత్యంత తీవ్ర సమస్యగా ఉంటున్నది. అస్సాంలో అసలు పౌరులకు వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు, ఉద్యోగాలు అక్రమ వలసదారుల వల్ల దూరమవుతున్నాయనే ఆందోళన గతంలో తీవ్ర స్థాయిలో నిరసన ప్రదర్శనలకు దారి తీసింది. విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న అస్సాం గణ పరిషత్ వంటి పార్టీలు ఆ ఆందోళనల కారణంగానే ఒకప్పుడు అధికారంలోకి వచ్చాయి కూడా. రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న వారిని కనుగొనేందుకు జాతీయ పౌరుల రిజిస్టర్‌ను రూపొందించే పనిలో ప్రస్తుతం అస్సాం ప్రభుత్వం ఉన్నది. అయితే, ఆ రిజిస్టర్ రూపకల్పన ఆలోచన కూడా ఆరోపణలు, ప్రత్యారోపణలకు దారి తీసింది. ఆ రిజిస్టర్ పని ఎంత త్వరగా పూర్తయితే అస్సాం రాష్ట్రానికే కాకుండా దాని పొరుగు రాష్ట్రాలకు కూడా మేలు జరుగుతుంది. ఈ లోగా బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసలు జరగకుండా చూడడం కూడా ముఖ్యం. ”

రావత్‌కిది తగునా?

సైన్యాధిపతి జనరల్ బిపిన్ రావత్ ఇటీవల తరచు వార్తల్లో నిలుస్తున్నారు. ఆయనకు ముందు సైన్యాధిపతులుగా ఉన్నవారు కూడా మీడియాతో మాట్లా డుతుండడం, తమ అభిప్రాయాలు వెలిబుచ్చుతుండడం జరిగింది. కాని జనరల్ రావత్ వైఖరి వారికి భిన్నంగా కానవస్తోంది. సరిహద్దులలో పరిస్థితిపై ఆయన ఈమధ్య కాలంలో ఏవో ప్రకటనలు చేస్తూనే ఉన్నారు. ఆ సంగతి అలా ఉంచితే, దేశానికి శీర్షం అనదగిన జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో పరిస్థితిపై జనరల్ రావత్ గత జనవరిలో వ్యక్తం చేసిన అభిప్రాయం మాత్రం స్వాగతిం చదగినదిగా కనిపిస్తోంది. ఒక సంవత్సరం క్రితం తాను పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి జమ్మూ కాశ్మీర్‌లో పరిస్థితి 'స్వల్పంగా' మాత్రమే మెరుగు పడిందని జనరల్ రావత్ ఒప్పుకున్నారు. ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన అలా చెప్పారు. రాష్ట్రంలో పరిస్థితిపై ఇది సమంజస మైన మదింపుగా పరిగణించవచ్చు.

ఆ విషయం అలా ఉంచితే ఈశాన్య రాష్ట్రాలలో, ముఖ్యంగా అస్సాంలో పరిస్థితులపై తాజాగా జనరల్ రావత్ వ్యక్తం చేసిన అభిప్రాయాలు రాజకీయంగా సంచలనం కలిగిస్తున్నాయి. ఈశాన్య ప్రాంతంపై బుధవారం ఢిల్లీలోని డిఆర్‌డిఒ భవన్‌లో జరిగిన ఒక గోష్ఠిలో ప్రసంగించిన జనరల్ రావత్ అస్సాంలో ఒక రాజకీయ పార్టీ ఉత్థానం గురించి ప్రస్తావించి భారతీయ జనతా పార్టీతో పోలిక తెచ్చారు. అస్సాంలోని అఖిల భారత యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ (యుఐయుడిఎఫ్) వృద్ధి అసాధారణ స్థాయిలో ఉందని, ముస్లిం జనాభా మద్దతు ఉండడమే అందుకు కారణం కావచ్చునని జనరల్ రావత్ అన్నారు.

బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసదారులను భారత్‌లోకి ప్రవేశించేలా పాకిస్తాన్, చైనా ఒత్తిడి తీసుకువస్తుండడం ఇందుకు దోహదం చేసి ఉండవచ్చునని ఆయన అన్నారు. ఈశాన్య భారతాన్ని కల్లోలిత ప్రాంతంగా కొనసాగించే తలంపుతో చైనా దన్ను చూసుకుని పాకిస్తాన్ పరోక్షంగా సాగిస్తున్న యుద్ధ తంత్రంలో భాగంగానే ఆ ప్రాంతంలోకి బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసలు జరుగుతున్నాయని జనరల్ రావత్ అన్నారు. అస్సాంలోని పలు జిల్లాలలో ముస్లిం జనాభా పెరుగుదల గురించిన వార్తలను ఆర్మీ చీఫ్ ప్రస్తావిస్తూ అజ్మల్ నేతృత్వంలోని ఎఐయుడిఎఫ్ గురించి మాట్లాడారు. 1980 దశకంలోని బిజెపి వృద్ధితో పోలిస్తే ఆ పార్టీ 'శరవేగంగా' వృద్ధి చెందిందని ఆయన పేర్కొన్నారు. 1984లో బిజెపి రెండు లోక్‌సభ సీట్లు మాత్రమే గెలుచుకున్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు.

ఈశాన్య ప్రాంతంలో వలసలు కొనసాగుతుండడం చూస్తున్నామని జనరల్ రావత్ చెబుతూ అసలు సమస్యను గుర్తించి సమగ్ర పరిష్కారాన్ని కనుగొని అభివృద్ధి చేయవలసి ఉంటుందని సూచించారు. అస్సాంలో ముస్లిం మెజారిటీ ఐదు జిల్లాల నుంచి తొమ్మిది జిల్లాలకు పెరిగిందన్న వార్తలను జనరల్ రావత్ ప్రస్తావిస్తూ, 'ఆ ప్రాంతంలో జనాభా దామాషాను ఇప్పుడు మార్చగలమని నేను అనుకోవడం లేదు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ ఆ పెరుగుదల చోటు చేసుకున్నది' అని అన్నారు. ఈశాన్య రాష్ట్రాలను అభివృద్ధి చేయడం ద్వారానే ఈ సమస్యను పరిష్కరించగలమని రావత్ సూచించారు.

రావత్ వ్యాఖ్యలకు సహజంగానే ఆ పార్టీ అధ్యక్షుడు బద్రుద్దీన్ అజ్మల్ ట్విట్టర్‌లోతీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. జనరల్ రావత్ వ్యాఖ్యలు 'దిగ్భ్రాంతికరమ'ని అజ్మల్ అన్నారు. అయితే, జనరల్ రావత్ వ్యాఖ్యలను సైన్యం సమర్థించింది.

ఒక గోష్ఠిలో ఆయన అన్న మాటలలో రాజకీయపరమైనవి గాని, మతపరమైనవి గాని లేవని సైన్యం స్పష్టం చేసింది. అభివృద్ధి, వివిధ వర్గాలు సమ్మిళితం కావడం గురించి మాత్రమే జనరల్ రావత్ ప్రస్తావించారని సైన్యం వివరించింది. జనరల్ బిపిన్ రావత్ రాజకీయ ప్రకటన చేశారని, అది దిగ్భ్రాంతికరమని అజ్మల్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య, సెక్యులర్ విలువల ఆధారంగా ఒక రాజకీయ పార్టీ బిజెపి కన్నా వేగంగా వృద్ధి చెందితే ఆర్మీ చీఫ్‌కు ఆందోళన ఎందుకని ఆయన ప్రశ్నించారు. బడా పార్టీల దుష్పరిపాలన కారణంగానే ఎఐయుడిఎఫ్, ఎఎపి వంటి ప్రత్యామ్నాయ పార్టీలు వృద్ధి చెందాయని అజ్మల్ ట్వీట్ చేశారు. అంతే కాదు. తనకు రాజ్యాంగం నిర్దేశించిన బాధ్యతలకు విరుద్ధంగా ఆర్మీ చీఫ్ రాజకీయం చేస్తున్నారని అజ్మల్ విమర్శించారు.

ముస్లిం సమాజం ప్రయోజనాలు సాధించే ధ్యేయంతో 2005లో ఏర్పాటైన ఎఐయుడిఎఫ్‌కు ప్రస్తుతం లోక్‌సభలో ముగ్గురు పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర శాసనసభలో 13 మంది సభ్యులు ఉన్నారు. జనరల్ రావత్ వ్యాఖ్యలను ఎఐఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఒవైసీ కూడ తప్పు పట్టారు. ఆర్మీ చీఫ్ ఎందుకు రాజకీయ వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. పార్టీల స్థాపనకు, విస్తరణకు ప్రజాస్వామ్య వ్యవస్థలు అనుమతిస్తున్నాయని ఒవైసీ అన్నారు.

వాస్తవానికి బంగ్లాదేశీయుల అక్రమ వలస అస్సాంలో అత్యంత తీవ్ర సమస్యగా ఉంటున్నది. అస్సాంలో అసలు పౌరులకు వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు, ఉద్యోగాలు అక్రమ వలసదారుల వల్ల దూరమవుతున్నాయనే ఆందోళన గతంలో తీవ్ర స్థాయిలో నిరసన ప్రదర్శనలకు దారి తీసింది. విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న అస్సాం గణ పరిషత్ వంటి పార్టీలు ఆ ఆందోళనల కారణంగానే ఒకప్పుడు అధికారంలోకి వచ్చాయి కూడా. రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న వారిని కనుగొనేందుకు జాతీయ పౌరుల రిజిస్టర్‌ను రూపొందించే పనిలో ప్రస్తుతం అస్సాం ప్రభుత్వం ఉన్నది. అయితే, ఆ రిజిస్టర్ రూపకల్పన ఆలోచన కూడా ఆరోపణలు, ప్రత్యారోపణలకు దారి తీసింది. ఆ రిజిస్టర్ పని ఎంత త్వరగా పూర్తయితే అస్సాం రాష్ట్రానికే కాకుండా దాని పొరుగు రాష్ట్రాలకు కూడా మేలు జరుగుతుంది. ఈ లోగా బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసలు జరగకుండా చూడడం కూడా ముఖ్యం.

బంగ్లాదేశ్ ప్రభుత్వంతో కూడా ఈ విషయం గురించి చర్చలు జరపడం ఆవశ్యకం. ఒక వైపు పశ్చిమాన పాకిస్తాన్ కాక రగులుస్తూనే ఉండగా సరిహద్దు ఆవలి నుంచి ఈశాన్య ప్రాంతంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనకుండా జాగ్రత్త పడవలసి ఉంటుంది. జనరల్ రావత్ సదుద్దేశంతోనే తాజా వ్యాఖ్యలు చేసినప్పటికీ ఆయన రాజకీయ ప్రస్తావనలకు దూరంగా ఉండడం శ్రేయస్కరం. ప్రభుత్వం కూడా ఆయనకు ఆ విషయం సూచిస్తే బాగుంటుంది.

నవ్యాంధ్రలో గ్రూపు రాజకీయాలు

ఇస్మా రాజేష్‌బాబు,
'సూర్య' అమరావతి బ్యూరో చీఫ్,
96520 39780

- రెండు వర్గాలుగా విడిపోయిన బీజేపీ నేతలు
- చంద్రబాబును ఇరుకున పెట్టే వ్యూహం
- హెూదా మాటను భుజానికెత్తుకున్న చంద్రబాబు
- టీడీపీ, బీజేపీ మధ్య పెరుగుతున్న దూరం
- మళ్లీ కేంద్రంపై దాడి ప్రారంభించిన తెలుగు దేశం



నవ్యాంధ్రలో ప్రస్తుతం కుల రాజకీయాలు జోరందుకున్నాయి. అధికార పార్టీతో అంటకాగుతున్న బీజేపీ నేతలు నేడు వేరుకుంపటి పెట్టి చోద్యం చూస్తున్నారు. అడుసు తొక్కనేల...కాలు కడగనేల..అని అధికార పార్టీ అంతర్మథనంలో ఉన్న సమయంలో ఆ చిచ్చును మిత్రపక్షం మరింత రాజేసి ఆనందపడుతోంది. కాగా కియా కార్ల తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం కార్యక్రమంలో మాట్లాడిన సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీలో కొన్ని పార్టీలు ఉన్నాయి. ప్రత్యేక హోదా కేంద్రాన్ని అడగడం లేదు. వాళ్లు నన్ను తిడతారు. అంటే ఏం చెప్పాలని వీళ్లను అడుగుతున్నా. ఎక్కడ ఏం మాట్లాడాలో తెలియకుండా నన్ను తిడితే వీళ్లకు ఓట్లు పడతాయని నిద్ర లేచినప్పట్నుంచి నన్ను తిట్టడం. పత్రికలో అసత్యాలు రాసి రాసి అలిసిపోతున్నారు. ఏమైనా లాభం ఉంటుందా తమ్ముళ్లు అని మిమ్మల్ని అడుగుతున్నానంటూచంద్రబాబు ప్రసంగించారు. అలాగే హోదాకు సమానమైన ప్యాకేజీ ఇస్తామంటేనే ఆరోజు ఒప్పుకున్నానని బాబు చెబుతున్నారు.

రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారిపోతున్నాయి. ఏ రోజున ఏ పార్టీ ఎటువంటి నిర్ణయం ప్రకటిస్తుందోనని ప్రజలతోపాటు ఇతర రాజకీయ పక్షాలు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదంటూ కేంద్ర ప్రభుత్వంలో భాగ స్వామ్యమైన తెలుగుదేశం పార్టీ అవసరమైతే అవిశ్వాసానికి కూడా వెనకా డబోమని చేసిన హెచ్చరిక ఢిల్లీ కోటలో ప్రతిధ్వనించి ప్రకంపనలు సృష్టిస్తోంది. బీజేపీ అంతర్మథనంలో పడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా బీజేపీని దోషిగా చూస్తున్న ప్రస్తుత తరుణంలో ఈ సుడిగుండం నుంచి సురక్షితంగా బయటకు రావడం ఎలా? అనే దానిపై ఆ పార్టీ దృష్టిసారించింది. తెలుగుదేశం పార్టీ ఇప్పటివరకు కేవలం పార్లమెంటులో ఆందోళనలు మాత్రమే చేసిందని, ఇకపై అంతకు మించి చేయాలని భావిస్తున్నందున దానిని ఎదుర్కొనడానికి బీజేపీ వర్గాలు సన్నద్ధమవుతున్నాయి. అందుకు సంబంధించి ఇప్పటికే ఆ పార్టీకి స్పష్టమైన సంకేతాలు అందాయి. మరోవైపు సానుకూల నిర్ణయాల కోసం ఎదురుచూస్తున్న టీడీపీ నేతలు సంయమనంతో వ్యవహరిస్తున్నారు. బీజేపీలో కొందరి మాటలు హద్దులు దాటుతున్నా ప్రతిదాడి చేయకుండా వ్యూహాత్మకంగా రాష్ట్రానికి జరిగిన నష్టంపైన, ప్రజల్లో నెలకొన్న ఆందోళనపైనే మాట్లాడుతున్నారు. మంత్రి మాణిక్యాలరావు మాకు పోతే వెంట్రుక. వాళ్లకైతే బోడిగుండే అన్న మాటలు టీడీపీ నాయకులకు తీవ్ర ఆగ్రహాన్ని కలిగించినా ఎక్కడా ఎవరూ దాన్ని బయటపడకుండా పార్టీ అధినేత కంట్రోల్ చేశారు. వ్యక్తిగత విమర్శలు వద్దని, కేవలం రాష్ట్ర ప్రయోజనాలపైనే మాట్లాడాలని స్పష్టంచేయడంతో అంతా ఆ మార్గాన్నే అనుసరిస్తున్నారు. అధికార పార్టీకి చెందిన మంత్రులు మాత్రం బీజేపీ నేతల తీవ్రవిమర్శలను సైతం వారిది చిన్నపిల్లల మనస్తత్వమని, వారు మాకు ఎప్పటికీ మిత్రపక్షమే అంటూ ఆయన తేలికగా తీసి పక్కన పెట్టేస్తున్నారు. అంటే రాష్ట్ర ప్రయోజనాల కోసమే తప్ప ఇది రాజకీయం కాదని చెప్పేందుకు టీడీపీ యత్నిస్తోంది. ఆ మేరకే ముందుకు వెళుతోంది. బీజేపీ చేతులు కాలాక ఆకులు పట్టుకోవడానికి యత్నిస్తోంది. తెలుగుదేశం పార్టీ వ్యూహాత్మకంగా తమపై బుంద జల్లుతోందని, దాన్ని తిప్పికొట్టకపోతే భవి ష్యత్తు లేకుండా పోతుందని ఆలస్యంగా గుర్తించింది.

ఎన్నికలు ఇంకో ఏడాది వున్నాయనగా, కేంద్రం ప్రకటిం చిన సాయం చేయలేదంటూ టీడీపీ చేస్తున్న ప్రచార యుద్ధాన్ని బీజేపీ జీర్ణించుకోలేకపోతుంది. ఇది ఏపీకే పరిమితం కాకుండా ఢిల్లీ వరకు వెళ్లడంతో దీనికి తక్షణమే అడ్డుకట్ట వేయాలని అధిష్ఠానం నిర్ణ యించింది. ఇప్పటివరకు ఏపీకి చేసిన సాయాన్ని గ్రామగ్రామానికి తెలియజే యాలని సూచించింది. ఇదంతా బీజేపీ చేసిన సాయంగానే ప్రజలకు చేరాలే తప్ప టీడీపీని విమర్శించే ధోరణిలో వుండకూడదని, ఆపార్టీ నాయకులను ఎక్కడా విమర్శించవద్దని స్పష్టంగా సూచించింది. ఘర్షణ ధోరణి, రెచ్చగొట్టే ప్రసంగాలు చేయవద్దని హితవు పలికింది. ఈ కార్యక్రమాన్ని తక్షణమే చేపట్టా లని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, విశాఖ ఎంపీ కంభంపాటి హరిబాబుకు బాధ్యత అప్పగించింది. ఏపీలో చావు తప్పి కన్ను లొట్టపోయిన పరిస్థితి నుంచి గట్టెక్కించడానికి ఢిల్లీ నేతలు చేయాల్సినదంతా చేస్తారని అధిష్ఠానం స్పష్టమైన భరోసా ఇచ్చింది. మార్చి 3లోగా అన్ని సర్దుకుంటాయని, మిత్రపక్షం, ప్రజలు అంతా శాంతించేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు కర్మాగారం, దుగ్గరాజుపట్నం కొత్త పోర్టు అంశాలపై కీలక ప్రకటనలు వెలువరించే అవకాశం వుందని భావిస్తున్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ విశాఖపట్నం వచ్చి కీలకమైన చర్చలు జరుపుతారని సమాచారం. టీడీపీని వ్యతిరేకించాలనే ఆలోచన పక్కనపెట్టి బీజేపీని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి ఏం చేయాలనే అంశంపైనే దృష్టి సారించాలని అధిష్ఠానం నాయకులకు సూచించినట్టుగా తెలుస్తోంది.

మారనున్న బీజేపీ స్వరాలు...

రాష్ట్రంలో బీజేపీని పరిశీలిస్తే విశాఖలోనే బలం ఎక్కువ. ఇక్కడ ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఉన్నారు. ఎంపీ హరిబాబే రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగాను వ్యవహరిస్తున్నారు. బీజేపీ రాష్ట్రానికి ఏమి చేసిందనే విషయం ఢిల్లీ నుంచి గల్లీ దాకా ఆయనే వివరిస్తున్నారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు తెలుగుదేశం పార్టీ మిత్ర ధర్మం పాటించడం లేదంటూ అమరావతిలో, విశాఖలో మాట్లాడుతు న్నా రు. ఆ పార్టీ వాదనను బలంగా వినిపిస్తున్నారు. తాజాగా ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ మాధవ్ కూడా నాలుగు రోజులుగా టీడీపీని విమర్శిస్తూ రాష్ట్ర పర్యటన చేస్తు న్నారు. కేంద్రం చేసింది చెబుతూ, రాష్ట్రం దాస్తున్న విషయాలు అంటూ కొన్నిం టిపై ప్రకటనలు చేస్తున్నారు. బీజేపీ నగర అధ్యక్షులు నాగేంద్ర సైతం విశాఖలో ఒక్కొక్కరిపైన రూ. 24 వేల అప్పు ఉందని, జీవీఎంసీకి ఎన్నికలు నిర్వహించడం లేదంటూ టీడీపీపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఇకపై వీరందరి స్వరం మారనుంది. టీడీపీపై విమర్శలకు ఫుల్‌స్టాప్ పెట్టి, కేవలం పార్టీ చేసిన సాయంపైనే దృష్టిసారించాలని అధిష్ఠానం చెప్పడంతో ఆ దిశగా వార్డు స్థాయి నాయకులకు కూడా అవగాహన కల్పించేలా సమావేశాలు నిర్వహించనున్నారు.

(తరువాయి రేపు)

బాడా బాబుల బ్యాంకుల లూటీలు

ఎల్. రాజశేఖర్
75883 99999

- బాకింగ వ్యవస్థలో లోపాలే వరంగా మార్చుకున్న వైనం
- ఉద్యోగుల సాయంతోనే వేల కోట్లు రుణాలు
- అవినీతి అధికారుల అండతోనే చెల్లింపులు గాలికి
- ఆడిట్ తనిఖీలలో వెల్లడైనా పట్టని బ్యాంకులు
- వ్యాపారం పేరుతో సామాన్యులపైనే అస్త్రాలు



స్విస్ బ్యాంకుల్లో ఉన్న లక్ష కోట్ల నల్ల ధనం వెలికితీయటం సంగతి ఏమోగాని, మన దేశంలోనే వుండి వేలకోట్ల రూపాయలు స్వాహా చేసి బ్యాంకులకు కుచ్చుటోపి పెడుతున్న దొంగల సంగతి ఎమిటి? మన బ్యాంక్ సాఫ్ట్ వేర్‌లలో వుండే చిన్న చిన్న లోపాలను సరిదిద్దుకోవాల్సింది పోయి, వాటిని తెలివిగా ఉపయోగించుకొని అలాంటి దొంగలకు సహాయపడే ఇంటి దొంగల మాటేమిటి? మేము మాత్రం తక్కువ తిన్నామా అంటూ మరోవైపు అవినీతి తిమింగలాలు ఎప్పటికప్పుడు తమరికార్డులు తామే బ్రేక్ చేస్తూ, కోట్లకుకోట్లు స్వాహా చేస్తున్నారు. చివరికి పరిస్థితి ఎలా ఉందంటే, మొత్తం 2 లక్షల అవినీతి సొమ్ము సంపాదించిన అధికారి అనే వార్త చదివినా, విన్నాఅంతేనా అని సామాన్యుడు పెదవి విరిచే పరిస్థితికి చేరాం. మన దేశంలో లంచాలు తీసుకుంటూ ఒకసారి పట్టుబడిన అధికారులు అదే లంచం ఇచ్చి తిరిగి ఉద్యోగాల్లో చేరి మళ్ళీ అవినీతి కేసుల్లో పట్టుబడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. మరి ఎంత ప్రయత్నించినా కుక్కతోక వంకరే కదా.

ఈ అవినీతి భూతాలకు పాపం 'గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ మీద కోరిక కలగ లేదు కాని లేకపోతే దేశంలోనే అత్యంత అవినీతి వ్యక్తి, దేశంలోనే అధిక మొత్తంలో బ్యాంకులకు టోపి పెట్టిన వ్యక్తి, ఇలా ఎవరికివారు గిన్నిస్ బుక్ లో స్థానం ఎగరేసుకుపోయేవారేమో.

తాజాగా పంజాబ్ నేషనల్ బ్యాంకును మోసం చేసి అక్షరాలా11,345 కోట్లు స్వాహా చేసిన నిరవ్ మోడి ఉదంతం తీసుకుంటే, కేవలం ఇద్దరు,ముగ్గురు బ్యాంకు ఉద్యోగుల సహాయంతో పై అధికారుల దృష్టి పడకుండా వేలకోట్ల రూపాయలు స్వాహాచేయటం మన బ్యాంకింగ్ వ్యవస్థలోని లోపాలను ఎత్తి చూపుతుంది. ఒక సామాన్యుడు ఇంటిలోనుకు దరఖాస్తుచేస్తే ఎన్నో పత్రాలు సమర్పించి, ఎన్నోసార్లు ప్రదక్షిణలు చేస్తే గాని స్పందించని కొంతమంది బ్యాంకు అధికారులు ఇలాంటివారికి మాత్రం రాజమార్గంలో దారిచూపు తున్నారు. బ్యాంకులలో కనీస బాలన్స్ లు లేకపోతే ఛార్జీలు,ఎక్కువసార్లు వాడితే ఛార్జీలు, కార్డు ఉపయోగించకుండాక్యాష్ డిపాజిట్ మెషిన్లో డబ్బులు వేస్తే ఛార్జీలు,ఇలా ఒకటేమిటిబాదుడే బాదుడు. 30వ తేదిలోవు చెల్లించాల్సిన బ్యాంకు లోను ఇన్ స్టాల్ మెంటు 5 వ తేదిన కట్టామంటే చచ్చినట్లు ఆ 5 రోజులకూ వడ్డీ కట్టి తీరాల్సిందే. ఒకప్పుడు కార్డులు ఫ్రీగా ఇచ్చి, సామాన్యుడికి బాగా అలవాటు చేసిన బ్యాంకులు ఇప్పుడు సంవత్సర ఛార్జీలు,5 సార్లుకన్నా ఎక్కువ ఉపయోగిస్తే (ట్రాన్సాక్షన్)ఛార్జీలు అంటూ ఛార్జీల మోతమోగిస్తున్నాయి. సామాన్యుడిని ఇలా ముక్కుపిండి మరీ డబ్బువసూలు చేసే బ్యాంకులు ఇలాంటి వారిని మాత్రం చూసి చూడనట్లు వదిలేస్తున్నాయి. అంతేకాదు అవసరమయితే మాఫీలు కూడా చేస్తాయి. రాజ్యాంగం ముందు అందరు సమానమే అంటే ఇదేనా?

ఒక పక్క విజయ్ మాల్యా లాంటి బడా వ్యక్తులు 9,000 కోట్లకు బ్యాంకులను ముంచి హాయిగా లండన్ లో జల్సా చేసుంటే మరో ప్రక్క ఇలాంటి స్కాంల వల్ల వచ్చే భారం ఎవరి మీద పడుతోంది? మాయమయ్యే లక్షల కోట్ల భారం తిరిగి సామాన్యుడి మీదే పడుతుందన్నది వాస్తవం కాదా? 2015లో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను మోసగించన జైన్ ఇన్ ప్రాజెక్ట్ కంపెనీ 6,000 వేల కోట్ల రూపాయల స్కాం, 2016లో సిండికేట్ బ్యాంక్ ను 1,000 కోట్ల రూపాయలకు మోసం చేసిన స్కాం ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయి. 2008 ఆర్థిక మాంద్యం తరువాత ప్రపంచ బ్యాంకులు తమ తమ వ్యవస్థల మీద పర్యవేక్షణను మరింత కఠినతరం చేస్తే, మరి మనమేం చేస్తున్నాం? ఏకంగా ఏడు సంవత్సరాల పాటు ఒకే వ్యక్తి దొంగ 'లెటర్ ఆఫ్ అండర్టేకింగ్' ద్వారా వేల కోట్లు దారి మళ్ళిస్తుంటే, మరి బ్యాంకు ఆంతరంగిక ఆడిట్ వారు ఏమి చేస్తున్నట్లు? బహుశా గాఢ నిద్రలో జోగాడుతున్నారేమో. ఎప్పుడో 1990 ల్లో జరిగిన 1500 కోట్ల రూపాయల ఇండియన్ బ్యాంక్ కుంబకోణం నుంచి నేటి 11,435 కోట్ల పంజాబ్ నేషనల్ బ్యాంక్ కుంభకోణం దాకా ఎప్పటికప్పుడు రికార్డు బ్రేకులే.

ఇంత పెద్ద మోసాన్ని (పంజాబ్ నేషనల్ బ్యాంక్ కుంభకోణం) అడ్డుకోలేకపోయారని ఒక ప్రక్క ప్రభుత్వాన్ని కాంగ్రెస్ విమర్శిస్తోంటే మరో ప్రక్క తమ ఒత్తిడి వల్లే కుంభకోణం బయటకు వచ్చిందని అధికార బిజెపి ప్రభుత్వం చెప్తోంది. అయినా దొంగలకు సహకరించే వారు ఇంటి దొంగలే అయితే ఎవర్ని అనుకొని ఏమి లాభం? ఇలాంటి వ్యక్తుల్ని గట్టిగా శిక్షించటంతో పాటు ఇకనైనా మన బ్యాంకింగ్ వ్యవస్థను మరింత కఠినతరం చేసి ఇలాంటి రికార్డులు మళ్ళీ మళ్ళీ పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కమల్ స్వాతిముత్యమా! నాయకుడా!

అసలే 'ఆకలి రాజ్యం'. అందులోనూ 'చీకటి రాజ్యం'.(అఫ్ కోర్స్, 'రెండా'కుల రాజ్యం కూడా ప్రస్తుతం). తాను 'నాయకుడు'గా వచ్చి అందరికీ 'అందమైన అనుభవం' తెచ్చే 'మరోచరిత్ర' సృష్టిస్తానంటూ 'శుభసంకల్పం'తో ముందుకు వచ్చిన కమల్ హాసన్ కి అభినందనలు. (ఇంతవరకూ ఉటంకించినవన్నీ కమల్ సినిమాలే)

తాజాగా 'పీపుల్ జస్టిస్ సెంటర్' అంటూ పార్టీ పెట్టిన ఆయన కొంత మేరకైనా తమిళ రాజకీయాల్లో మంచి ప్రభావం చూపగలగలేరేమో చూడాలి. సామాజిక విప్లవాత్మక భావాలతో మొదలైన ద్రవిడ రాజకీయాలు,రాజకీయ పక్షాలు రాను రాను వ్యక్తి కేంద్రక,వ్యక్తి పూజల రాజకీయాలుగా మారిపోయాయి. ఎన్నికల్లో గెలుపు కోసం ఒక పక్షాన్ని మించి మరో పక్షం తాయిలాల పండుగలా మార్చేశాయి. ఎన్నికల్లో డబ్బు పంచడం ఒక ఎత్తు,అధికారం అందివచ్చాక ఉచిత టీవీలు,ఉచిత గ్రైండర్లు తరహా ఖజానాని అడ్డదారిలో ఖాళీ చేసే కార్యక్రమాలు కొనసాగించడం మరో ఎత్తు. వెరసి ప్రజాస్వామ్య పాలనని ప్రహసన స్థాయికి దిగజార్చాయి. బలంగా ఉన్న రెండు ప్రాంతీయ పార్టీలూ అవినీతి, కుంభకోణాల మరకలంటిం చుకొన్నవే. దక్షిణ భారతంలో విద్య,ఆరోగ్యం, మద్యనియంత్రణ, కుటుంబ సంక్షేమం, పౌరసరఫరాలు తదితర విషయాల్లో ఉభయ తెలుగు రాష్ట్రాలకన్నా మెరుగ్గా ఉన్నప్పటికీ,అవినీతి,విచ్చలవిడి పాలనలో మాత్రం దిగజారి పోయా యి. జయలలిత మరణం తర్వాత రాజకీయ అస్థిరత ఆ పార్టీలో కొనసాగుతూ, తమిళ డ్రామా దేశవ్యాప్తంగా పాపులర్ అయ్యింది. కమల్ హాసన్ వస్తూనే తాను ఎన్నికల్లో డబ్బు పంచనని చెప్పడం ముదావహం. అయితే కావేరీ జలాల పంపిణీపై ఆయన ఆలోచనలు అపరిపక్వమే. కర్ణాటక తో దశాబ్దాలుగా తేలని పంచాయితీ మళ్ళీ సంప్రదింపులతోనే సాధించగలమని చెప్పడం ఊహాత్మకం. ఆరోగ్యం,ఉపాధి,విద్య లకు పెద్ద పీట వేస్తానన్నా ప్రస్తుతా నికి అవి హామీల ప్రాయమే. ఎలా చేస్తారో రోడ్ మ్యాప్ లేదు కాబట్టి. తమ పార్టీ విధానం కుడి, ఎడమల కాని తటస్థ వైఖరి అన్నది ప్రస్తుత ఘర్షణాత్మక వాతావరణం లో కేవలం తప్పించుకొనే ధోరణి. ఇప్పటికే ఆయన తన విధానాల్ని,ప్రణాళికల్ని,దిశని స్పష్టంగా తెలియజెప్పాల్సింది. 'ప్రజలే నా నాయకులు,నేను వారి చేతిలో ఆయుధాన్ని' అనడం సినిమాల్లో బాగుంటుంది కానీ ముందుండి నడపాల్సిన ఒక పార్టీ అధినేతకు సూట్ అవ్వదు. ఏదేమైనా మంచి ఆలోచనలతో స్వాతిముత్యం లా రాజకీయాల్లోకి దూకిన కమల్ హాసన్ మంచి నాయకుడిగా అవతరిస్తే సమాజానికి మేలు.

-డా.డి.వి.జి.శంకరరావు, మాజీఎంపీ, పార్వతీపురం.

చరిత్రలో ఈరోజు

ఫిబ్రవరి 23

1483: బాబర్, మొఘల్ సామ్రాజ్య స్థాపకుడు జననం.
1762: వెలుగోటి కుమార యాచమ నాయుడు వెంకటగిరి సంస్థానాన్ని పాలించిన జమీందారు జననం.
1957: కింజరాపు ఎర్రన్నాయుడు కేంద్ర మాజీమంత్రి జననం.
1967: శ్రీ శ్రీనివాసన్, ప్రముఖ అమెరికన్ న్యాయవేత్త జననం.
1503: అన్నమయ్య పదకవితా పితామహుడు మరణం.
1821: బ్రిటీష్ రచయిత జాన్ కీట్స్ మరణం.
1848: అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ క్విన్సీ ఆడమ్స్ మరణం.
2014: తవనం చెంచయ్య, సాంఘిక బహిష్కరణలవంటి దురాచారాలకు వ్యతిరేకంగా పోరాటాలు సాగించారు. మరణం.

మొగల్ పాదుషా బాబర్


బాబరు ఫిబ్రవరి 23, 1483న జన్మించి, జనవరి 5, 1531న మరణించాడు. ఇతని బిరుదులు అల్ సుల్తాన్ అల్-ఆజమ్ వల్ లాహ్ ఖాన్ అల్-ముకర్రం జహీరుద్దీన్ ముహమ్మద్ జలాలుద్దీన్ బాబర్ పాద్షాహ్ ఘాజీ, కాగా ఈతను 'బాబర్' నామముతోనే సుప్రసిద్ధుడయ్యాడు. బాబర్ 'మధ్య ఆసియా'కు చెందినవాడు. దక్షిణాసియాలో మొఘల్ సామ్రాజ్యాన్ని స్థాపించాడు. ఇతను తండ్రివైపున తైమూర్ లంగ్ ('తైమూర్ లంగ్డా') మరియు తల్లి వైపున చెంఘీజ్ ఖాన్‌ల వంశాలకు చెందినవాడు. ఎన్నో అవాంతరాలను ఎదుర్కొంటూ, భారతదేశంలో 1526లో తన రాజ్యాన్ని స్థాపించగలిగాడు. కణ్వాయుద్ధం, ఘాగ్రా యుద్ధాల ద్వారా ఉత్తర భారతదేశాన్ని తన అధీనంలోకి తెచ్చుకున్నాడు. ఆయన గొప్ప కవి. తుజుకే బాబరీ అనే ఆత్మకథను రచించాడు.

కింజరాపు ఎర్రన్నాయుడు



కింజరావు ఎర్రన్నాయుడు 23 ఫిబ్రవరి, 1957న జన్మించి, 2 నవంబర్, 2012న మరణించారు. 11వ, 12వ, 13వ మరియు 14వ లోకసభకు శ్రీకాకుళం స్థానంనుండి ఎన్నికయ్యాడు. ఇతడు తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, కేంద్ర మాజీమంత్రి. ఎన్.టి. రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరి 1982లో హరిశ్చంద్రపురం నియోజకవర్గం నుండి శాసన సభ్యునిగా ఎన్నికయ్యాడు. 1967లో స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా హరిశ్చంద్రపురం నుండి ఎన్నికైన కింజరావు కృష్ణమూర్తి ఇతడి చిన్నాన్న. అతను, గౌతు లచ్చన్న, ఎన్.జి. రంగాల అడుగుజాడల్లో నడచి ప్రజాసేవ ధ్యేయంగా కష్టించి పని చేశాడు. అప్పటి నుండి వరుసగా నాలుగుసార్లు శాసన సభ్యునిగా, ఆ తరువాత శ్రీకాకుళం లోక్‌సభ నియోజకవర్గం నుండి నాలుగుసార్లు లోక్‌సభ సభ్యునిగా ఎన్నికయ్యాడు.

తాళ్లపాక అన్నమాచార్యులు



అన్నమయ్య లేదా తాళ్ళపాక అన్నమాచార్యులు కడపలోని తాళ్లపాక గ్రామ వాస్తవ్యులు. ఆయన మే 9, 1408న జన్మించి, ఫిబ్రవరి 23, 1503లో మరణించారు. తెలుగు సాహితీ చరిత్రలో లభించిన ఆధారాల ప్రకారం మొదటి వాగ్గేయకారుడు. అన్నమయ్యకు పదకవితా పితామహుడు అని బిరుదు ఉంది. దక్షిణాపథంలో భజన సాంప్రదాయానికి, పదకవితాశైలికి ఆద్యుడు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని, అహోబిలములోని నరసింహ స్వామిని, ఇతర వైష్ణవ సంప్రదాయ దేవతలను కీర్తిస్తూ 32 వేలకు పైగా కీర్తనలు రచించాడు. కన్నడ వాగ్గేయకారుడు పురందరదాసు అన్నమయ్యను శ్రీనివాసుని అవతారంగా ప్రశంసించాడంటారు. త్యాగయ్య, క్షేత్రయ్య, రామదాసు వంటి సంకీర్తనాచార్యులకు అన్నమయ్య మార్గదర్శకుడు. చందమామ రావే జాబిల్లి రావే అంటే వేంకటేశుడు ముద్దలు తిన్నాడో తినలేదో కానీ, తెలుగు పిల్లలు మాత్రము గబుక్కున తింటారు. జోఅచ్యుతానంద జోజో ముకుందా అంటే ముకుందుడు నిద్ర పోతాడో లేదో కానీ తెలుగు పిల్లలు మాత్రము హాయిగా నిద్ర పోతారు. అన్నమయ్య పాటలు తెలుగు సంస్కృతికి ప్రతిరూపాలు. అవి తెలుగు సంస్కృతిలో ఒక భాగమై పోయాయి.



ఇండియాలో స్వల్పంగా తగ్గిన అవినీతి

న్యూఢిల్లీ: ప్రపంచ దేశాల్లో అవినీతి పరంగా భారత్ రెండు స్థానాలు కిందకు జారింది. 2016లో 176 దేశాల జాబితాలో 79వ స్థానంలో ఉన్న భారత్ 2017 ప్రపంచ అవినీతి సూచీలో 81వ స్థానానికి వెళ్లిపోయింది. ఈ సారి 180 దేశాలు ఈ జాబితాలో ఉన్నాయి. ఈ వివరాలను బెర్లిన్ కేంద్రంగా పనిచేసే ట్రాన్సపరెన్సీ ఇంటర్నేషనల్ సంస్థ విడుదల చేసింది. లంచాలు, మీడియా స్వేచ్ఛ విషయంలో భారత్ ఆసియా పసిఫిక్ ప్రాంతంలోనే దారుణ స్థితిలో ఉన్నట్టు ఈ సంస్థ ప్రకటించడం గమనార్హం. భారత్, పిలిప్పీన్స్, మాల్దీవుల్లో జర్నలిస్టులు, ఉద్యమకారులు, ప్రతిపక్ష నేతలు, దర్యాప్తు సంస్థల ఉద్యోగులను బెదిరించడం, కొన్ని సందర్భాల్లో చంపడం వంటి పరిస్థితులున్నట్టు పేర్కొంది. ట్రాన్సపరెన్సీ ఇంటర్నేషనల్ అవినీతికి 1 నుంచి 100 వరకు స్కోరు కేటాయించింది.

భారత్‌లో మైక్రోపోర్ట్ ఫోరయాస్ ఇంప్లాంట్స్

హైదరాబాద్: ప్రముఖ మైక్రోపోర్ట్ సైంటిఫిక్ తాజాగా భారత్ మార్కెట్‌లో ఆర్థోపెడిక్ ఇంప్లాంట్స్ ప్రవేశపెడుతున్నట్లు వెల్లడించింది. గతంలో మైక్రోపోర్ట్ కార్డియోవాస్కులర్ స్టంట్‌ను భారతీయ మార్కెట్‌లో విడుదల చేసినట్లు సంస్థ తెలిపింది. వైద్య ఉపకరణాలు తయారు చేసే మైక్రోపోర్టు చౌక ధరల్లో స్టెంట్లను అందుబాటులోకి తెచ్చిన్నట్లు ప్రకటించింది. గతంలో ఫైర్‌హాక్ పేరుతో అందిస్తున్న వీటి ధరలను రూ.30వేలుగా నిర్ణయించారు. వీటి విక్రయాల కోసం దేశ వ్యాప్తంగా 65 పెద్ద ఆసుపత్రులతో ఒప్పందాలు చేసుకున్నామని సంస్థ తెలిపింది. ప్రస్తుతం చాలా మంది వైద్యులు గుండె ఆపరేషన్‌లో బరె మెటల్ స్టెంట్ (బిఎంఎస్) లేదా డ్రగ్ ఎల్యూ టింగ్ స్టెంట్ (డిఇఎస్)లను వాడుతున్నారన్నారని, తాము ఇంతకంటే ఉత్తమ టార్గెట్ ఎల్యూటింగ్ స్టెంట్ (టిఇఎస్)ను అందుబాటులోకి తెచ్చామని సంస్థ పేర్కొంది.

బోధ్ ట్రీలో నూతన నాయకత్వం

హైదరాబాద్: ప్రముఖ ఐటీ కన్సల్టింగ్, సాఫ్ట్‌వేర్ ప్రొవైడర్ సంస్థ బోధ్ ట్రీ తాజాగా మైఖేల్ అవినాను చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా నియమించింది. ఇకపై మైఖేల్ సంస్థ నాయకత్వ బాధ్యతలు నెరవేరుస్తూ అత్యాధునిక సాంకేతికతను అందిపుచ్చుకునేలా వ్యవహరిస్తారు. అలాగే సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్ వ్యవస్థల నిర్వహణతోపాటు వినియోగదారులకు సమర్థవంతమైన సేవలు అందేలా పర్యవేక్షిస్తారు. కాగా మైఖేల్‌కు టెలీకమ్యూనికేషన్, సాఫ్ట్‌వేర్, ఏరోస్పేస్ రంగాల్లో 15 సంవత్సరాల సుదీర్ఘ అనుభవంవుంది. మైఖేల్ గతంలో యుఎస్ఎ, యూరోప్, నార్త్ అమెరికా, రష్యా, చైనాలలో డేటా అనలిస్టుగా పనిచేశారు. మైఖేల్ సేవలు బోధ్‌ట్రీకి ఎంతగానో ఉపయోగపడతాయని సంస్థ ఎండీ రామకృష్ణ పేర్కొన్నారు.

కూతురి బర్త్‌డే కానుకగా విజయ్ టాటా విరాళం



హైదరాబాద్: బెంగళూరుకు చెందిన దంపతులైన విజయ్‌టాటా, అతడి భార్య తక కుమార్తె పుట్టినరోజు సందర్భంగా దాతృత్వాన్ని చాటుకున్నారు. ఏకంగా తమకున్న 50 ఎకరాల స్థలాన్ని క్యాన్సర్ హాస్పిటల్ నిర్మాణానికి విరాళంగా ఇచ్చారు. ఈ స్థలం విలువ రూ. 100 కోట్ల రూపాయలు. కాగా నూతనంగా నిర్మించ బోయే హాస్పిటల్‌లో క్యాష్ కౌంటర్లు గాని, బిల్లింగ్ కౌంటర్లు గాని ఉండవు. పేదలకు పూర్తి ఉచితంగా వైద్య సేవలు అందించే సంకల్పంతో ఈ క్యాన్సర్ ఆసుపత్రిని నిర్మించనున్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పథకమైన 'అందరికీ నాణ్యమైన ఆరోగ్య భద్రత' కార్యక్రమానికి ఇది గొప్ప ముందడుగుగా భావిస్తున్నారు. ఇంతటి దాతృత్వాన్ని చాటిన ఈ దంపతులను పలువురు అభినందనలతో ముంచెత్తుతున్నారు.

ఎఫ్‌పీఎస్‌బీ నావిగేటర్ రెస్పాన్సిబుల్ లెండింగ్



ముంబై: ఫైనాన్షియల్ ప్లానింగ్ స్టాండర్డ్ బోర్డ్ ఇండియా(ఎఫ్‌పీఎస్‌బీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంట్(లక్నో)లు సంయుక్తంగా దేశంలోని రుణవిధానాలు సంబంధిత రంగాలపై అధ్యయనం నిర్వహించి తొలిసారిగా నావిగేటర్ రెస్పాన్సిబుల్ ఇండియాపేరిట సమగ్ర నివేదికను విడుదల చేశాయి. దీనిలో మొదటిసారిగా వ్యక్తిగత, గృహోపకరణాల రుణాలకు సంబంధించి రూ. 15 వేల రూపాయలలోపు గల రుణాలపై వస్తున్న స్పందనపై అధ్యయనం నిర్వహించింది. జూలై 2017– డిసెంబరు 2017 మధ్యకాలంలో రుణాల మంజూరు, వచ్చిన స్పందన తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని దీనిని నిర్వహిచారు. పర్సనల్ లోన్ విషయానికొస్తే ఆక్సిస్ బ్యాంక్, ఫులెట్రాన్ క్రెడిట్ ఇండియా, హోమ్ క్రెటిట్ ఇండియా, స్టాడర్డ్ ఛార్చర్డ్ బ్యాంకు మొదలైనవి ఆశాజనక స్పందనను అందుకున్నాయని నివేదికలో వెల్లడైంది. వస్తు, వాహన రుణాల విషయానికొస్తే బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీబీఎఫ్‌సీ, హోమ్ క్రెడిట్ ఇండియా మొదలైనవి ఉత్తమ స్పందనను అందుకున్నాయని తెలిసింది.


హైదరాబాద్‌లో యూట్యూబ్ ఫన్‌ఫెస్ట్

హైదరాబాద్: నగరానికి తొలిసారిగా యూ ట్యూబ్ ఫన్‌ఫెస్ట్ రానుంది. ఈ కార్యక్రమం 2018, మార్చి 3న శిల్పకళా వేదికలో జరగనుంది. కార్యక్రమంలో వివిధ రంగాల్లో ప్రతిభావంతులు లైవ్‌లో తమ కళను ప్రదర్శించనున్నారు. అమృత నాయక్, చాయ్ బిస్కెట్, వివా, మహాతల్లి, తెలుగువన్, క్రాంతి గైస్, కిరాక్ హైదరాబాద్, మై విలేజ్ షో, గర్ల్ ఫార్ములా మొదలైన సంస్థలు తమ ప్రదర్శనలు ఇవ్వనున్నాయి. ఈ సందర్భంగా యూట్యూబ్ ఇండియా హెడ్ సత్యా రాఘవన్ మాట్లాడుతూ దేశంలో ప్రతిభావంతులకు కోదవలేదు. గత ఏడాది ఈ కార్యక్రమంలో 12 మంది క్రియేటర్స్‌లో ఒక మిలియన్ సబ్‌స్క్రైబ్స్ లభ్యమయ్యాయి. ఈసారి దీనికి మరింత ఆదరణ లభించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఎగుమతులలో ఆంధ్రప్రదేశ్ ఆధిపత్యం

విజయవాడ: సరఫరా చైన్ మేనేజ్‌మెంట్ సేవలు, ఫ్రైట్ ఫార్వాడింగ్ సేవలను అందించడంలో ప్రపంచంలో అగ్రగామి సంస్థ ఏపీమొల్లర్, మేర్స్క్‌లో భాగమైన డామ్కో భారతదేశపు ఎగుమతుల రంగంలో గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ఆధిపత్యం చూపాయని తెలిపింది. 2017వ సంవత్సరంలో యూరోప్‌కు ఇక్కడ నుంచి పెద్ద మొత్తంలో రిటైల్, జీవనశైలి ఉత్పత్తులు ఎగుమతి జరిగిందని తెలిపింది. వాల్యూమ్స్ పరంగా భారతదేశపు ప్రతిష్టాత్మక వాణిజ్య భాగస్వామిగా ఉత్తర అమెరికా తరువాత యూరోప్ నిలుస్తుంది. ఈ సంవత్సర కాలంలో భారతదేశం నుంచి ఇక్కడకు 2% దిగుమతులు పెరిగాయి. 2016తో పోలిస్తే ఇది వైవిధ్యంగా ఉన్నప్పటికీ, భారతదేశం నుంచి యూరోప్‌కు ఈ ఉత్పత్తుల ఎగుమతులు 7% వృద్ధి చెందాయని వెల్లడించింది.

అమెజాన్ ప్రైమ్ వీడియోలో ది రీమిక్స్



ముంబై: బాలీవుడ్ సంచలనం రేపుతున్న ది రీమిక్స్ పాటల రీమిక్స్ షో ట్రైలర్ విడుదలైనది. ఈ షోలో 10 మంది డీజేలు, సింగర్లు పాల్గొని బాలీవుడ్ లో పావులర్ అయిన పాటలను రీమిక్స్ చేస్తారు. ఈ షోకు సుధీర్ చౌహాన్, నూక్లేయా, అమిత్ త్రివేది జడ్జిలుగా వ్యవహరిస్తున్నారు. ది రీమిక్స్ ట్రైలర్ ఇప్పుడు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. ఈ షో అమెజాన్ ప్రైమ్ లో కూడా వీక్షించవచ్చని అమెజాన్ తెలిపింది. మార్చి 9 నుంచి 10 ఎపిసోడ్లుగా ఈ కార్యక్రమం ప్రసారమవుతుందని అమెజాన్ పేర్కొంది. ఈ సందర్భంగా అమెజాన్ ప్రైమ్ వీడియో ఇండియా కంటెంట్, డైరెక్టర్ విజయ్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బాలీవుడ్ మ్యూజిక్ లవ్వర్స్ ను ఈ షో మరింతగా అలరిస్తుందని పేర్కొన్నారు.

మనీ ట్యాప్ ఇప్పుడు తెలుగులో లభ్యం



హైదరాబాద్: భారతదేశపు మొట్టమొదటి యాప్ ఆధారిత క్రెడిట్ లైన్, మనీ ట్యాప్ ఇప్పుడు హైదరాద్, సికింద్రాబాద్, విశాఖపట్నం, విజయవాడ ప్రాంతవాసుల కోసం తెలుగులో లభించనుంది. మనీట్యాప్, బ్యాంకులతో భాగస్వామ్యం చేసుకోవడంవల్ల వినియోగదారులు తమభాగస్వామ్య బ్యాంకుల నుంచి యాప్‌పై ఓ బటన్ క్లిక్ చేసిన వెంటనే తక్షణమే ఋణం పొందగలరు. ప్రారంభమైన నాటి నుంచి భారతదేశవ్యాప్తంగా ఒకమిలియన్‌కుపైగా వినియోగదారులను మనీట్యాప్ ఆకర్షించింది. ఈ కంపెనీ 300 కోట్ల రూపాయల ఋణాలను మంజూరు చేయడాన్ని లక్ష్యంగా చేసుకోవడంతోపాటు ఇతర నగరాల్లో కూడా విస్తరించడానికి ప్రణాళిక రూపొందించింది. వినియోగదారులకు కార్డు, క్యాష్ ఉపయోగించుకునే సౌకర్యాన్ని ప్రస్తుతం మార్కెట్‌లో అందిస్తున్న ఉన్న ఒకే ఒక్క ప్రొడక్ట్‌గా మనీట్యాప్ పేరొందింది.

ఆస్తులమ్మి రుణాలు తీర్చేస్తాం

● స్పష్టం చేసిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ ● నీరవ్ మోదీ ఆస్తులపై దాడులు ఉద్ధృతం ● లగ్జరీ కార్ల స్వాధీనం ● నీరవ్ కు చెందిన 9 లగ్జరీ కార్లను స్వాధీనం చేసుకున్న ఈడీ ● అందులో రోల్స్ రాయిస్, మెర్సిడెజ్ బెంజ్ వంటి ఖరీదైన కార్లు ● ఈడీ స్వాధీనంలో నీరవ్, ఆయన మామ మేహుల్ ఛోక్సీలకు చెందిన షేర్లు, మ్యూచ్ వల్ ఫండ్స్ ● నీరవ్ మోదీని చెప్పుతో కొడతా: అర్జున్ పాటిల్ భార్య


ముంబై: బిలియనీర్ జ్యూవెలర్ నీరవ్ మోదీ రూ 11,400 కోట్ల కుంభకోణంతో నిండా మునిగిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) సమస్యలను అధిగమించేందుకు వనరులను సమీకరించే పనిలో పడింది. ఇతర బ్యాంకులకు చెల్లించాల్సిన రుణాలకు సరిపడా ఆస్తులున్నాయని ప్రభుత్వరంగ పీఎన్‌బీ పేర్కొంది. తమ బకాయిలను రాబట్టుకునేందుకు చట్టపరంగా అన్ని చర్యలూ తీసుకుంటామని స్పష్టం చేసింది. కుంభకోణాన్ని బహిర్గతం చేయడం ద్వారా బకాయిల వసూలుకు ఉన్న మార్గాలను పీఎన్‌బీ మూసివేసిందన్న మోదీ వ్యాఖ్యలపై స్టాక్ ఎక్ఛ్సేంజ్‌లు బ్యాంక్‌ను వివరణ కోరాయి. ఫిబ్రవరి 14న రెగ్యులేటరీ ఫైలింగ్ ద్వారా పీఎన్‌బీ నీరవ్ కుంభకోణం గురించి సమాచారం అందించిన సంగతి తెలిసిందే. మరోవైపు ఈ స్కామ్‌పై సీబీఐకి ఫిర్యాదు చేసిన అంశాన్ని స్టాక్ ఎక్ఛ్సేంజ్‌లకు ఎందుకు సమాచారం అందించలేదనే ప్రశ్నలపై పీఎన్‌బీ వివరణ ఇచ్చింది. ఈ అంశాన్ని విచారించేందుకు దర్యాప్తు సంస్థలు రంగంలోకి దిగిన క్రమంలో స్కామ్‌స్టర్ల పేర్లు బహిర్గతమైతే రికవరీ ప్రక్రియకు విఘాతం కలుగుతుందని బ్యాంకు పేర్కొంది.

ఇదిలావుండగా, అంతకుముందు బకాయిలు పడ్డ బ్యాంకర్లకు చెల్లించేందుకు తమ వద్ద నిధులు లేవని రూ.6వేల కోట్లు మాత్రమే చెల్లిస్తామని పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ) వెల్లడించగా, ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు స్పందించారు. ఒకవేళ మీ దగ్గర నిధులు లేకపోతే.. కంపెనీకి చెందిన నాన్ కోర్ ఆస్తులను అమ్మకానికి పెట్టి నిధులు సమకూర్చాలని సూచించారు. రుణ అవసరాల కోసం మేము మీకు ఈక్విటీని అందించాం. ఇప్పుడు బకాయిలు చెల్లించేందుకు మీ దగ్గర నిధులు లేకపోతే నాన్ కోర్ ఆస్తులను అమ్మి నగదు సమకూర్చుకోండి అని సదరు అధికారి స్పష్టం చేశారు. మ్యూచువల్ ఫండ్ వ్యాపారం కోసం ఆ బ్యాంకు దక్షిణ దిల్లీలోని ప్రధాన కార్యాలయాన్ని అమ్మకానికి పెట్టాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. పీఎన్‌బీ మధ్యవర్తిగా ఉండి అతడికి రుణాలు ఇప్పించడంతో ప్రస్తుతం బ్యాంకులు పీఎన్‌బీనే ఆ బకాయిలు చెల్లించాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ఆర్థికమంత్రిత్వ శాఖ త్వరలోనే బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తోంది. కాగా, పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్బీ)లో భారీ కుంభకోణానికి పాల్పడి విదేశాలకు పారిపోయిన ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీకి చెందిన ఆస్తులపై సీబీఐ దాడులు ఉద్ధృఎతం చేసిన విషయం తెలిసిందే. మహారాష్ట్రలోని అలీ బాగ్ లో ఉన్న 1.5 ఎకరాల విస్తీర్ణంలో నీరవ్ కు చెందిన ఫామ్ హౌస్, బంగళాను నిన్న సీజ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా, నీరవ్ మోదీ, ఆయన కంపెనీకి చెందిన 9 లగ్జరీ కార్లను ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) స్వాధీనం చేసుకుంది. అందులో, రోల్స్ రాయిస్, మెర్సిడెజ్ బెంజ్, పోర్షే పెనామీరా, హోండా, టొయోటా ఫార్చ్యునర్, టొయోటా ఇన్నోవా వంటి ఖరీదైన



కార్లు ఉన్నాయని ఈడీ అధికారులు వెల్లడించారు. అంతేకాకుండా, నీరవ్, ఆయన మామ మేహుల్ ఛోక్సీలకు చెందిన రూ.94 కోట్లు విలువ చేసే షేర్లు, మ్యూచువల్ ఫండ్స్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇందులో నీరవ్ మోదీకి సంబంధించినవి 7 కోట్ల 80 లక్షలు కాగా, మేహుల్ ఛోక్సీవి 86 కోట్ల 76 లక్షల మ్యూచ్ వల్ ఫండ్స్ ఉన్నాయి.


తన భర్త నిజాయతీపరుడన్న అర్జున్ భార్య: పంజాబ్ నేషనల్ బ్యాంకు భారీ కుంభకోణం నేపథ్యంలో గీతాంజలి జెమ్స్ కు చెందిన పలువురు అధికారులతో పాటు, నీరవ్ మోదీకి చెందిన ఫైర్ స్టార్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ లను సీబీఐ అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. సీబీఐ సెషన్స్ కోర్టు ముందు వీరిని హాజరుపరచగా... మార్చి 5వ తేదీ వరకు పోలీసు కస్టడీకి ఇస్తున్నట్టు కోర్టు ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఫైర్ స్టార్ గ్రూవుకు చెందిన సీనియర్ ఎగ్జిక్యూటివ్ అర్జున్ పాటిల్ భార్య సుజాత పాటిల్ నీరవ్ మోదీపై నిప్పులు చెరిగారు. నీరవ్ మోదీ విదేశాల నుంచి తిరిగి భారత్ కు వస్తే... చెప్పుతో కొడతానని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సెషన్స్ కోర్టు వెలుపల ఆమె మాట్లాడుతూ, ఈ మేరకు నిప్పులు చెరిగారు. తన భర్త అర్జున్ నిజాయతీపరుడని, నెలకు రూ. 30 వేలు మాత్రమే సంపాదిస్తారని... ఒక్క రూపాయి కూడా అదనంగా తీసుకోరని చెప్పారు.



కైలాస మానస సరోవరానికి వెళతారా?

- కనీసం రూ. 1.6 లక్షలతో ప్రయాణం
- మార్చి 23 లోపు దరఖాస్తులు
- రెండు మార్గాలను ఎంపిక చేసిన విదేశాంగ శాఖ


న్యూఢిల్లీ : కైలాస శిఖరం... సాక్షాత్తు పరమశివుడు కొలువై ఉండే ప్రదేశమని భారతీయులు నమ్మే ప్రాంతం. ఆ శిఖరం పాదాల చెంత ఉండేదే మానస సరోవరం. బ్రహ్మ దేవుని ఆలోచనల నుంచి ఆవిర్భవించి భూమి మీదకు చేరి పరమ పవిత్రమైన సరస్సే ఇది అని హిందూ పురాణాలు ప్రస్తావించాయి. బ్రహ్మ మానసాన జన్మించినది కాబట్టి దీనికి మానస సరోవరమని పేరు. మానస సరోవరంలో స్నానం చేసినా, ఆ నీళ్లు తాగినా, మరణించిన తరువాత నేరుగా కైలాసానికి వెళ్లవచ్చని నమ్ముతారు. ప్రపంచంలోని అన్ని సరస్సుల్లో మానస సరోవరంలోని నీరే అత్యంత స్వచ్ఛమైనది. బ్రహ్మపుత్ర, కర్నలి, సింధు, సట్లెజ్ వంటి నదులకు పుట్టినిల్లు కూడా. ఇక ఈ సంవత్సరం మానస సరోవరం యాత్ర చేయాలని భావించేవారు మార్చి 23 లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని విదేశాంగ శాఖ సూచించింది. సిక్కింలోని నాథులా పాస్, ఉత్తరాఖండ్‌లోని లిపులేఖ్ పాస్ మార్గాల గుండా యాత్ర సాగుతుందని పేర్కొంది. జూన్ 8 నుంచి యాత్ర ప్రారంభమవుతుందని తెలిపింది. ఆన్ లైన్ దరఖాస్తు ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని వెల్లడించింది. లిపులేఖ్ పాస్ మార్గం గుండా వెళ్లాలని భావించే వారికి రూ. 1.60 లక్షలు, నాథులా పాస్ మార్గంలో అయితే రూ. 2 లక్షల వరకూ ఖర్చవుతాయని వెల్లడించింది. దరఖాస్తులు తమ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపింది.



తెలంగాణ మహిళా

విశ్వవిద్యాలయంగా ఇక కోఠి విమెన్స్ కాలేజీ

- సిఎం కేసిఆర్ ఆమోదంతో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభం
- విశ్వవిద్యాలయంగా మార్చడానికి కోఠి విమెన్స్ కాలేజీకి అన్ని వసతులున్నాయి
- విశ్వవిద్యాలయంగా మార్చేందుకు నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలి
- అధికారులకు ఆదేశించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : కోఠి ఉమెన్స్ కాలేజీని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంగా మార్చేందుకు అన్ని వసతులున్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లి ఆయన ఆమోదం తీసుకుని వచ్చే విద్యా సంవత్సరం నుంచి కోఠి ఉమెన్స్ కాలేజీని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంగా మార్చుతామని చెప్పారు. కోఠి ఉమెన్స్ కాలేజీలో గురువారం ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు. కాలేజీలో ఉన్న వసతులు పరిశీలించారు. బోధనా తీరుపై, విద్యావిధానంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. దాదాపు 40 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఉమెన్స్ కాలేజీ పరిసరాలను, భవనాలను తిరిగి చూశారు. హైదరాబాద్ నడిబొడ్డున 40 ఎకరాల్లో విస్తరించిన ఈ కాలేజీలో బోధనావసతులు బాగున్నాయని, కాలేజీ వాతావరణం విద్యార్థులకు అనుగుణ ంగా ఉందన్నారు. ఈ కాలేజీలో రాష్ట్రంలోని 31 జిల్లాల విద్యార్థులున్నారని, వీరితో పాటు విదేశాలకు చెందిన చాలా మంది విద్యార్థినిలు కూడా చదువుతున్నారని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఒకటి ఉండగా, విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ కు వెళ్లిందన్నారు. దీంతో తెలంగాణకు మహిళా విశ్వవిద్యాలయం లేకుండా పోయిందన్నారు. ఇదే విషయాన్ని ఇటీవల కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్ దృష్టికి తీసుకువెళ్లమన్నారు. రాష్ట్ర పున ర్విభజన చట్టం ప్రకారం తెలంగాణకు మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని, కేంద్రం దానికి తగినసాయంచేయాలని కోరినట్లు కడియం శ్రీహరి చెప్పారు. ప్రస్తుతం కోఠి ఉమెన్స్ కాలేజీని చూసిన తర్వాత తెలంగాణకు మహిళా విశ్వవిద్యాలయం చేయడానికి కావల్సిన అన్ని వసతులు ఇక్కడ ఉన్నాయని గుర్తించామన్నారు. దీనిని ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లి ఆయన అనుమతితో వచ్చే విద్యా సంవత్సరం నుంచి విశ్వవిద్యాలయంగా మార్చే ప్రయత్నం చేస్తామన్నారు. దానికోసం నెల రోజుల్లో ఇక్కడ మహిళా విశ్వవిద్యాలయం ప్రారంభించడానికి కావల్సిన మౌలిక వసతులు, సదుపాయాలపై నివేదిక ఇవ్వమని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ప్రస్తుతం కోఠి ఉమెన్స్ కాలేజీలో 42 యు.జి కోర్సులు, పీజీ కోర్సులు నడుస్తున్నాయని కడియం శ్రీహరి తెలిపారు. ఒక్క పరిశోధన మాత్రమే లేదని, విశ్వవిద్యాలయంగా మారితే పరిశోధన కూడా ప్రారంభం అవుతుందన్నారు. ఇటీవల ఉస్మానియా విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి కేసిఆర్ 200 కోట్ల రూపాయలను కేటాయించారని గుర్తు చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం అనుబంధ కాలేజీగా ఉన్న కోఠి ఉమెన్స్ కాలేజీకి 37 కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. దీంతో ఆయా భవనాల మరమ్మత్తులు కొనసాగుతున్నాయన్నారు. అధికారులు నివేదిక ఇచ్చిన తర్వాత కావల్సిన ఇతర వసతులు కూడా కల్పిస్తామన్నారు. కడియం శ్రీహరి వెంట ఆకస్మిక తనిఖీలో ఉన్నత విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్, ఉస్మానియా విశ్వవిద్యాలయం వీసి రామచంద్రం, రిజిస్ట్రార్ గోపాల్ రెడ్డి, కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీమతి ప్రశాంత్ ఆత్మ, కాలేజి అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ఘాటు తగ్గిన మిర్చి

- వ్యాపారుల రింగ్?
- ఒక్క రోజులోనే రూ.1500 ధర తగ్గింపు
- ఆందోళనలో రైతలు
- ఖమ్మం మార్కెట్‌లో రైతుల ఆందోళన



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం రైతులు రొడ్డెక్కుతూనే ఉన్నారు. పండించిన పంటలను మార్కెట్‌కు తీసుకొళ్తున్న రైతులకు వ్యాపారులు కూడబల్కుకొని రైతులను నిలువునా ముంచుతున్నారు. రైతు పండించిన పంటలు మార్కెట్‌లోకి విక్రయించేందుకు వచ్చిన వెంటనే ధరలు తగ్గించడం వ్యాపారుల పరిపాటిగా మారింది. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన ప్రభుత్వం, మార్కెట్ అధికారులు పట్టించుకోకపోవడంతో దోపిడీ యధేచ్చగా కొనసాగుతూనే ఉంది. రాష్ట్రంలో ప్రస్తుతం మిర్చిఘాటు తగ్గింది. రైతుల పంట మార్కెట్‌కురాకముందు రూ.15000 నుంచి రూ.1800లకు క్వింటాలు ఉన్న మిర్చీ ధర ఏకంగా రూ.7-8వేలకు పడిపోయింది. మిర్చీ ధర తగ్గడంతో గురువారంనాడు ఖమ్మంతో పాటు పలు మార్కెట్లలో రైతులు ఆందోళనలకు దిగారు. ఖమ్మంతో పాటు పలు వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మిర్చి వ్యాపారులు ధర తగ్గించటంతో రైతులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. గురువారంనాడు క్వింటా మిర్చి ప్రారంభ ధర రూ.9,700గా నిర్ణయించి ఆ తర్వాత అత్యధిక శాతం సరకును రూ.7వేల నుంచి రూ.8వేల మధ్యనే కొనుగోలు చేయటంతో రైతుల్లో ఆగ్రహం పెల్లుబికింది. క్వింటాకు రూ.1500లు నుంచి రూ.1700 ధర తగ్గటంతో రైతుల మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. ఖమ్మం మార్కెటుకు రైతులు సుమారు 70వేల మిర్చి బస్తాలు తీసుకువచ్చారు. తక్కువ ధర నిర్ణయించడంతో పెద్ద సంఖ్యలో రైతులు ఆందోళనకు దిగి.. మార్కెట్ కమిటీ పర్యవేక్షకుడి కార్యాలయాన్ని ముట్టడించారు. వివిధ ప్రజా సంఘాల నేతలు ఈ ఆందోళనకు మద్దతు పలికారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉన్నతాధికారులు రైతు సంఘాల నాయకులతో చర్చలు జరుపుతున్నారు.

మార్కెట్‌కు వచ్చిన వెంటనే....

రైతులు తాము పండించిన పంటలను విక్రయాలకు మార్కెట్‌కు తీసుకొచ్చిన వెంటనే వ్యాపారులు కూడబల్కుకొని రైతులను నిలువునా ముంచుతున్నారని రాష్ట్ర రైతు సంఘం ఆరోపిస్తున్నది. మార్కెట్‌కు పంట రాని సమయంలో అధిక ధరలుంటాయని, రైతులు మార్కెట్‌కు తీసుకొచ్చిన వెంటనే ధరలు తగ్గించడం ఆనవాయితీగా మారిందంటున్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న సర్కార్ రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతో విఫలమయ్యిందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరకల్పించి, వ్యాపారుల దోపిడీకి ఫుల్‌స్టాప్ పెట్టాలని రైతులు ధీనంగా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

మాకు బాణం గుర్తును కేటాయించండి : ఈసీని కోరిన కోదండరాం


- తెలంగాణ జన సమితి పేరుతో దరఖాస్తు
- మార్చి 10న వెలువడనున్న రాజకీయ పార్టీ ప్రకటన
- భారీ బహిరంగ సభకోసం స్టీరింగ్ కమిటీ ఏర్పాటు
- ఢిల్లీలో రాజకీయాల నిపుణుడు యోగేంద్రతో కోదండరాం రహస్య మంతనాలు



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: రాజకీయపార్టీ నమోదు కోసం తెలంగాణ జేఏసీ ఛైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం దరఖాస్తు చేసుకున్నారు. తెలంగాణ జన సమితి పేరుతో కేంద్ర ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేశారు. పార్టీ ఎన్నికల గుర్తుగా బాణం ఇవ్వాలని కోదండరాం కోరారు. దీనిపై ఈసీ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఎన్నికల కమిషన్ పరిశీలనలో కోదండరాం పార్టీ పేరు ఉందని, త్వరలో పార్టీ పేరుకు ఎన్నికల కమిషన్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉందని తెలిసింది. జాతీయ రాజకీయాల నిపుణుడు యోగేంద్ర యాదవ్‌తో...కోదండరాం బృందం పలుసార్లు రహస్య మంతనాలు జరిపినట్లు తెలిసింది. కోదండరాం ఇప్పుడు ఉద్యమం నుంచి రాజకీయయాత్రకు శ్రీకారం చుట్టారు. భారీ బహిరంగ సభల కోసం సన్నాహాలు చేస్తున్నారు. తనతో సన్నిహితంగా ఉన్నవారితో కోదండరాం జోరుగా మంతనాలు జరుపుతున్నారు. టీఆర్‌ఎస్‌ను స్థాపించే సమయంలో మద్దతిచ్చిన వ్యక్తులు, సంస్థల అండతో కోదండరాం వ్యూహాన్ని రూపొందిస్తున్నారు. కేసీఆర్‌ను విభేదించే తెలంగాణవాదులు టీజేఏసీతో వస్తారని ఆయన విశ్వాసం. కాగా..టీజేఏసీ కొత్తగా ఏర్పాటు చేయబోయే రాజకీయ పార్టీకి కేంద్ర బిందువుగా ఉన్న ప్రొఫెసర్ కోదండరాంతో టీఆర్‌ఎస్ నేతలు పలువురు రహస్య మైత్రి కొనసాగిస్తున్నారా? టీజేఏసీకి, టీజేఏసీ పెట్టబోయే పార్టీకి సహాయ సహకారాలు అందిస్తున్నారా? ఇందుకు టీజేఏసీతోపాటు టీఆర్‌ఎస్‌లోని విశ్వసనీయ వర్గాల నుంచి అవుననే సమాధానాలు వస్తున్నాయి. తెలంగాణ ఉద్యమంలో కీలక ఘట్టమైన మిలియన్ మార్చ్‌ను నిర్వహించిన మార్చి 10వ తేదీన టీజేఏసీ నుంచి రాజకీయ పార్టీ ప్రకటన రావచ్చనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే టీజేఏసీ స్టీరింగ్ కమిటీ నిర్ణయం ప్రకారం నూతన పార్టీ ఆవిర్భావ ఏర్పాట్లు చక్కబెట్టడానికి 200 మందితో కమిటీ ఏర్పాటైంది. ఈ పరిణామాలపై అధికార టీఆర్‌ఎస్ నేతలు చాలా మంది ఆసక్తిగా ఆరా తీస్తున్నారు. కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటును స్వాగతిస్తూనే.. ఆ పార్టీ ఏ మేరకు ప్రభావం చపుతుంది? ఇప్పటివరకు కోదండరాం మినహా ప్రజలందరికీ తెలిసిన నేతలు ఎవరూ లేకుండా ఏర్పాటయ్యే కొత్త పార్టీకి ఆదరణ ఉంటుందా? అనే వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

వాస్తవానికి టీఆర్‌ఎస్, టీజేఏసీ మధ్య గత కొంతకాలంగా ఉప్పు, నిప్పు వాతావరణం కొనసాగుతోంది. కోదండరాం పనిగట్టుకొని తమ ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తున్నారనే ఆగ్రహం టీఆర్‌ఎస్ ముఖ్య నేతల్లో ఉంది.

ఆటోమొబైల్ హబ్‌గా ఏపీ



అనంతపురం, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌కే తనమానికమైన కియా కార్ల తయారీ పరిశ్రమ అనంతపురం జిల్లాలో కొలువుదీరింది. పెనుకొండలో కియా కార్ల పరిశ్రమ ఇన్‌స్టలేషన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. కియా కంపెనీకి భూములు ఇచ్చిన రైతులకు ఈ సందర్భంగా చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. పనులు శరవేగంగా జరిగేందుకు సహకరించిన రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులకు అభినందనలు తెలిపారు. కియా మోటార్స్ కోసం త్వరితగతిన హంద్రీనీవా ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచంలోనే వాహన తయారీ రంగంలో కొరియా రెండో అతిపెద్ద దేశమని చంద్రబాబు అన్నారు. ప్రపంచంలోని అన్ని ప్లాంట్ల కంటే అనంతపురం ప్లాంటే అధికంగా ఉత్పత్తులు చేస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు. అనంతపురం కియా ప్లాంట్‌కు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, చెన్నై-కృష్ణపట్నం కారిడార్ అందుబాటులో ఉందని వివరించారు. ఏడాదికి 10 లక్షల కార్లు ఉత్పత్తి చేస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు. ఆటోమొబైల్ హబ్‌గా ఏపీని తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. కియా మోటార్స్ రాకతో అనంతపురం రూపురేఖలు మారిపోనున్నాయన్నారు.

కియాతో రూ.13వేల కోట్ల పెట్టుబడులు...

కియా మోటార్స్ వల్ల రాష్ట్రానికి 13వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మాట్లాడుతూ ఏడాదికి 35 లక్షల కార్లు ఉత్పత్తి చేసే పెద్ద సంస్థ కియా అని కొనియాడారు. ఈ పరిశ్రమతో 4 వేల మందికి పర్మినెంట్ ఉద్యోగాలు వస్తాయని అన్నారు. పరోక్షంగా 7వేల మందికి ఉపాధి లభిస్తుందని చంద్రబాబు చెప్పారు. కాంగ్రెస్ హయాంలో దెయ్యాలకు ఫింఛన్లు ఇచ్చారని చంద్రబాబు ఎద్దేవా చేశారు. టెక్నాలజీ ద్వారా అలాంటి అక్రమాలను కట్టడి చేశామన్నారు. రేషన్ షాపుల్లో నెలకు కేజీ చొప్పున పప్పు ధాన్యాలు ఇస్తామని, 50 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నామని సీఎం అన్నారు. ఎలాంటి అక్రమాలు జరిగినా 1100కి ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని చంద్రబాబు పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి


అక్కడ అరకొర - ఇక్కడ అసలే లేదు



ఇప్పటికి రెండు క్వార్టర్ల నిధులు విడుదల కావాలన్నమాట! కానీ, రాష్ట్రంలోని ఏ ఒక్క వృత్తివిద్యా కాలేజీకీ నయాపైసా విడుదల చేయలేదు. ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ కాలేజీల ఖాతాలకు జమ చేస్తే, స్కాలర్‌షిపలను విద్యార్థుల ఖాతాల్లో వేయాలి. కానీ ఈ రెండూ జరక్క.. అటు కాలేజీలు, ఇటు విద్యార్థులు తీవ్ర కలవరానికి గురవుతున్నారు. ఇక కోటి ఆశయాలతో సాధిం చుకున్న ప్రత్యేక రాష్ట్రంలో ఫీజులు కట్ట లేని స్థితిలో పేద విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే? బంగారు తెలంగాణ ఎలా? సాధ్యమో సీఎం కేసీఆర్ కే తెలియాలి. ముఖ్యంగా ప్రైవేటు కళాశాలల్లో చదువుతోన్న వారికి హాల్ టికెట్లు ఇవ్వడానికి ఆయా కళాశాలల యాజమాన్యం ససేమిరా అంటున్నాయి. ఫీజులు పూర్తిగా చెల్లిస్తేనే, పరీక్షలకు అనుమతి ఇస్తామంటూ తిరకాసు పెడుతున్నాయి. ప్రభుత్వం ఫీజులను విడుదల చేసే వరకు చెక్కులు, లేదా బకాయిలను చెల్లించాలని కొన్ని కళశాలలు విద్యార్థుల తల్లిదండ్రులకు షరతులు సైతం విధిస్తున్నాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కాగా..ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంతో ఉన్నత చదువులను అభ్యసించాలని ఆశించిన వారి ఆశలపై టీఆర్‌ఎస్ ప్రభుత్వం నీళ్లుజల్లుతోందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆరోపిస్తున్నారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయంబర్స్‌మెంట్ పథకాన్ని తుంగలో తొక్కేందుకు టీ సర్కార్ పావులు కదుపుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యేక రాష్ట్రంలో తమ బతుకులు బాగుపడతాయని ఆశించిన బడుగు, బలహీన వర్గాల విద్యార్థులపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. రూ.1800ల కోట్ల బకాయిలకు గాను కేవలం రూ.200 కోట్లు విడుదల చేసి, తెలంగాణ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. అలాగే ఈ సంవత్సరం రూ.2200 కోట్లు విడుదల చేయాల్సి ఉంది. స్కాలర్‌షిప్స్, రాష్ట్ర విభజన అనంతరం తెలుగు ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో బకాయిలు చెల్లించకుండా పేద విద్యార్థులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. గత 6 నెలలుగా దాదాపు 14 లక్షల మంది బీసీ, ఇబీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అందాల్సిన స్కాలర్‌షిప్‌లు ప్రభుత్వం ఇప్పటివరకు విడుదల చేయడంలేదు. దీంతో లక్షలాదిమంది పేద విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆయన ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం ఫీజు చెల్లిస్తుందన్న నమ్మకంతో అనేక మంది పేద విద్యార్థులు బి.టెక్, బిఫార్మసీ, ఎంటెక్, ఎంబిఎ, ఎంసిఎ కోర్సులు పూర్తి చేయాలని భావించిన వారి ఆశల మీద ప్రభుత్వం నీళ్లు జల్లుతోంది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ఉన్నత విద్యను అభ్యసించి ఎదగాలని భావించిన పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించకుండా తాత్సారం చేస్తూ..వారిని మానసికంగా కృంగదీస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

బడుగు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తెలుగు రాష్ట్రాలలో మరో పోరాటాన్ని చేపడతామని ఆయన హెచ్చరించారు.

మా ఢిల్లీ ఎన్నికల రికార్డును బద్దలు కొట్టే శక్తి అతనికి మాత్రమే ఉంది: కేజ్రీవాల్



మదురై : విలక్షణ నటుడు కమల హాసన్‌కు తాను రాజకీయ అండగా నిలుస్తానని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. బుధవారం కమల్ ప్రారంభించిన 'మక్కళ్ నీది మయ్యమ్' (ఎంఎన్ఎం) పార్టీ ఆవిర్భావ సభకు ముఖ్య అతిథిగా వచ్చిన కేజ్రీవాల్ మూడు సంవత్సరాల క్రితం ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికల్లో 67 చోట్ల ఆప్ సాధించిన విజయాన్ని గుర్తు చేశారు. తమ పార్టీ సాధించిన ఎన్నికల రికార్డును బద్దలు కొట్టే శక్తి కమలహాసన్‌కు మాత్రమే ఉందని కేజ్రీవాల్ సూచిస్తూ, అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తమిళ ప్రజలను ఆయన కోరారు. కమలహాసన్ ఓ నిజమైన హీరో అని, తమిళనాడు ప్రజలకు ఆయనే ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా కనిపిస్తున్నారని అన్నారు. ఢిల్లీలోనూ ఒకప్పుడు ప్రస్తుతం తమిళనాడులో నెలకొన్న రాజకీయ సంక్షోభమే కనిపించిందని, అప్పట్లో దేశ రాజధాని ప్రజలు ప్రత్యామ్నాయాన్ని ఎన్నుకున్నట్టే, ఇప్పుడు తమిళ ప్రజలూ అదే పని చేస్తారని తాను నమ్ముతున్నానని అన్నారు. కమల్ నీతిమంతుడని, ఆయనకు గొప్ప దృష్టి ఉందని, ఆయన ధైర్యాన్ని తాను మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నానని అన్నారు. తాను కమల్ అభిమానినని కేజ్రీవాల్ చెప్పారు.

కర్ర పట్టుకుని దూసుకువచ్చి భర్త ప్రాణాలు కాపాడుకున్న భార్య : వీడియో వైరల్



చండీగఢ్ : ఇటీవలే ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నోలో ఓ మహిళ తన భర్తపై దాడి చేస్తున్న వారిపై తుపాకీతో కాల్పులు జరిపి వారిని పరుగులు తీయించిన విషయం తెలిసిందే. తాజాగా హర్యానాలోని యుమునా నగర్‌లోనూ ఓ మహిళ అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించింది. తన భర్తను చంపేస్తున్న వారిని తరిమి కొట్టింది. కొంత మంది దుండగులు తన భర్తను కొడుతున్నారని తెలుసుకున్న ఆ మహిళ కర్రలను పట్టుకుని దూసుకువచ్చి దుండగులపై తిరగబడింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియో ద్వారా ఆమె భర్త అపస్మారక స్థితిలో పడిపోయి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వీడియోను ఒకరు స్మార్ట్ ఫోన్‌లో చిత్రీకరించినట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

మొదటి పేజీ తరువాయి

కొత్త కార్పొరేషన్ ఆర్ఎస్ఎస్



మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీ చైర్ పర్సన్లు హాజరు కావాలని సిఎం చెప్పారు. **2630 రైతు వేదికలు :** రైతులు పరస్పరం తమ అభిప్రాయాలు పంచుకోవడం కోసం, నిరంతర అవగాహన సదస్సులు నిర్వహించడం కోసం ప్రతీ ఐదు వేల ఎకరాలకు ఒకటి చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 2,630 రైతు వేదికలు నిర్మించనున్నట్లు సిఎం కేసీఆర్ తెలిపారు. ఈ రైతు వేదికలను వీలైనంత త్వరగా నిర్మించాలని అధికారులను ఆదేశించారు. రైతు వేదికల నిర్వహణ బాధ్యతలను మండల రైతు సమన్వయ సమితులు తీసుకోవాలని కోరారు. రైతు వేదికల నిర్మాణం కోసం అవసరమైన స్థలాలను ఎంపిక చేయాలని కలెక్టర్లను సిఎం ఆదేశించారు. ప్రభుత్వ భూముల నుంచి గానీ, దాతల నుంచి గానీ, కొనుగోలు ద్వారా గానీ రైతు వేదికల కోసం స్థలం సేకరించాలని చెప్పారు.

కేసీఆర్ పాలన ఘోరం




పోరాటంలోను సేవాదల్ సేవలు అందించిందన్నారు. సేవాదళ్‌ను బలీయమైన శక్తిగా తీర్చిదిద్దడానికి కాంగ్రెస్ పార్టీ అన్ని రకాల సహాయ, సహకారాలను అందిస్తుందన్నారు. ఈనెల 26 నుంచి చేపట్టనున్న కాంగ్రెస్ ప్రజా చైతన్య బస్సు యాత్ర ను సేవాదల్ కార్యకర్తలు విజయవంతం చేయాలని ఉత్తమ్ కోరారు. నాలు గేళ్లలో టీఆరెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపడనికే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా చైతన్య బస్సు యాత్ర చేపడుతోందని చెప్పారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీఅంబర్స్ మెంట్ పెడితే దాన్ని కేసీఆర్ సర్కార్ నిర్వీర్యం చేస్తోందన్నారు. ఈ సారి టీఆరెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న బడ్జెట్ చివరి బడ్జెట్ అన్న ఆయన, ఈ బడ్జెట్లో దళితులకు మూడు ఎకరాలను కేటాయించాలని లేనిపక్షంలో ,అర్హులైన ప్రతి కుటుంబానికి ఎకరాకు 5లక్షల చొప్పున,15 లక్షలు ఈ బడ్జెట్లో కేటాయించాలని డిమాండ్ చేశారు. రైతుల వడ్డీ మాఫీపై ప్రభుత్వం వెంటనే స్పందించాలన్న ఉత్తమ్, ఫీజు రీయంబర్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జ

జగన్ కేసులో మోడీకి నోటీసులు



నోటీసుల పంపిన మాట వాస్తవమే తెలంగాణ ప్రభుత్వం మారిషస్ ప్రభుత్వం నోటీసులు పంపిన విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం ధ్రువీకరించింది. సీబీఐ కేసులు, ఈడీ కేసులు పెండింగ్‌లో ఉన్నం దున తమ పెట్టుబడుల ఒప్పందానికి రక్షణ లేకుండా పోయిందని ఆ నోటీసుల్లో పేర్కొన్నట్టు ప్రభుత్వ అధికారుల సమాచారం. కాగా, ఇందూ టెక్ జోన్ ఐటీ సెజ్ కేసులో జగన్, శ్యామ్ ప్రసాద్ రెడ్డి సహా పలువురిపై సీబీఐ చార్జిషీట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఇందూ సెజ్‌లో శ్యామ్ ప్రసాద్ రెడ్డి, మారిషస్ పెట్టుబడులు ఉన్నాయి. ఈ సెజ్‌లో మారిషస్‌కు 49 శాతం వాటా ఉంది. ఇందూ టెక్‌లో మారిషస్‌కు చెందిన కరీసా ఇన్వెస్ట్‌మెంట్స్ మొత్తం రూ. 115 కోట్లు పెట్టుబడులు పెట్టింది. సీబీఐ కేసు కారణంగా ఈ ప్రాజెక్టు ముందుకు సాగలేదు.

జనంతో జగన్



జిల్లాలలో పాదయాత్ర పూర్తిచేసిన ఆయన నెల్లూరుజిల్లాలోనూ పాదయాత్ర పూర్తిచేశారు. ప్రస్తుతం ఆయన పాదయాత్ర ప్రకాశంజిల్లాలో కొనసాగుతోంది. మిగితా జిల్లాలలోనూ ఆయన పాదయాత్ర షెడ్యూల్ ఖరారుచేస్తున్నారు. వై.ఎస్.జగన్ పాదయాత్ర తమ తమ జిల్లాలకు వచ్చే లోపు వైసీపీ శ్రేణులు జనంలోకి విస్తృతంగా వెళ్లేలా పలు కార్యక్రమాలను ఆ పార్టీ నాయకత్వం రూపొందించింది. టీడీపీ ప్రభుత్వ వైఫల్యాలు, ఎన్నికల మ్యానిఫెస్టో అమలు కాని అంశాలు, మంత్రులు, ఎంపీల అవినీతి, వైసీపీ ప్రకటించిన నవరత్నాల పథకాలు వంటి వాటిపై విస్తృతంగా జనంలోకి వైసీపీ శ్రేణులు తీసుకెళ్లనున్నారు. ఈ కార్యక్రమాలన్నీ జగన్ తమ జిల్లాలకు పాదయాత్ర ద్వారా రాకముందే పూర్తిచేయాలని తమ నేతలకు వైసీపీ నాయకత్వం ఆదేశాలు జారీచేసింది. ఇలా వై.ఎస్.జగన్ పాదయాత్రకు ప్రజల బ్రహ్మరథం పట్టేలా పార్టీ శ్రేణులకు కార్యక్రమాలను అప్పగించింది.



నల్గొండ క్రాస్ రోడ్ టు ఒవైసీ జంక్షన్

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : హైదరాబాద్ మహానగర పాలక సంస్థ మరో భారీ ఫ్లై ఓవర్ నిర్మాణానికి నిర్ణయించింది. నల్గొండ చౌరస్తా నుంచి సైదాబాద్ మీదుగా ఒవైసీ జంక్షన్‌వరకు నాలుగు కిలోమీటర్ల పొడవునా రూ. 523.37కోట్ల అంచనా వ్యయంతో నాలుగు లైన్ల ఫ్లై ఓవర్‌ను నిర్మించేందుకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. ఇందుకుగాను టెండర్ల ఆహ్వానానికి సైతం స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. గురువారంనాడు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ బొంతు రామ్మోహన్ అధ్యక్షతన స్థాయి సంఘం సమావేశం జరిగింది. జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్లు భారతిహోలికేరి, అద్వైతకుమార్, స్నిగ్ధాపట్నాయక్‌తో పాటు ఉన్నతాధికారులు హాజరైన ఈ స్థాయి సంఘం సమావేశానికి 15మంది హాజరైన సభ్యుల్లో ఇ.ఎస్.రాజ్, జితేందర్నాథ్, పరమేశ్వరిసింగ్, గద్వాల్ విజయలక్ష్మీ, సామ స్వప్న, కొప్పుల విఠల్‌రెడ్డి, ఎం.నర్సింహ్మాయాదవ్, ఎం.రాజేంద ర్‌యాదవ్, ఫరాబిన్ అబ్దుల్ సమ్మద్ బిన్ అబ్దత్, బంగారు ప్రకాష్, జగదీశ్వర్, మహ్మద్ ముజాఫర్ హుస్సేన్, మిర్జా రియాజ్ ఉల్ హసన్ ఇఫెంది, మహ్మద్ మాజిద్ హుస్సేన్, వి.శ్రీనివాస్‌రెడ్డి, జగదీశ్వర్ హాజరయ్యారు. ఈ సమావేశంలో మొత్తం 21 అంశాలను ఆమోదిస్తూ తీర్మానించారు. వీటితో పాటు నగరంలో నిత్యం రద్దీగా ఉండే రహదారులను విస్తరించేందుకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. అలాగే పలువురు ఉద్యోగుల పదవీకాలాన్ని సైతం పొడిగించేశారు.

2018-19 బల్దియా బడ్జెట్‌ను ఆమోదించేందుకు ఈనెల 26న ప్రత్యేకంగా కౌన్సిల్ సమావేశం నిర్వహించనున్నారు. ఇందుకుగాను కార్పొరేటర్లకు సమాచారం అందజేశారు.

ఊగిసలాటలో తెలుగుదేశం

• ఉనికి కోసం తంటాలు • లాభనష్టాలపై బేరీజు
• పొత్తుల కోసం ఎత్తులు • టిఆర్ఎస్‌తో లాభం లేదనే అభిప్రాయం
• అవసరమైతే కాంగ్రెస్‌తోనైనా సై • పెద్ద నాయకులు పార్టీ మారతారనే ప్రచారం • దేశం క్యాడర్ చేజారకుండా ఎత్తులు



ఖమ్మం సూర్యబ్యూరో : తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం టిఆర్‌యస్‌తో కలిసి ఎన్నికల్లో పోటిచేయటమా? లేక కాంగ్రెస్‌తో పొత్తుపెట్టుకోవటమా? అనే ఊగిసలాటలో కొట్టుమిట్టాడుతుంది. అధినేత చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి రాకపోతే తెలంగాణలో ఎప్పుడో తెలుగుదేశం దుకాణం బంద్ అయ్యేదనే అభిప్రాయాలు ఉన్నాయి. తెలంగాణలో పార్టీని ఏలా కాపాడుకోవాలనే ఆలోచనలో చంద్రబాబు ఉన్నారు. అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ సమస్యల సుడిగుండంలో ఉండటం బిజెపి దోస్తిపై పొగలు కమ్మడం,రాష్ట్ర ప్రజల నుంచి ప్రత్యేకహోదాపై పెద్దఎత్తున డిమాండ్ రావటం ప్రతిపక్ష వైకాపా దూకుడు పెంచటంతో చంద్రబాబు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. దీంతో తెలంగాణపై దృష్టిపెట్టలేకపోతున్నారని తెలుగు తమ్ముళ్ళే అంటున్నారు. తెలంగాణలో పరిస్థితులను బట్టి వ్యూహాత్మకంగా వ్యవహరిం చాలనే అభిప్రాయంతో ఉన్నట్లు తెలుస్తుంది. తమకు ఎవరితో లాభం ఉంటుం ది. అసలు తమ పార్టీతో ఎవరు పొత్తుకు సిద్ధమౌతారు. కాకపోతే ఏమి చేయాలి. ఎవరుతో పొత్తులేకపోతే ఎందరు పార్టీలో ఉంటారు? ఎందరు బయ టకు పోతారనే లెక్కలు వేసుకుంటునాన్నారు. ఇప్పటికే కొందరిపై కార్యకర్తల నుంచి వత్తిడిలు పెరుగుతున్నట్లు ఒక నాయకుడు చెప్పారు. తాము తమ అధినేత ఏలాంటి వైఖరి తీసుకుంటాడో ఎదరు చూస్తున్నామని చెబుతూనే టిఆర్‌యస్‌కు ఓట్లు వేసేందుకు తమ క్యాడర్ సిద్దంగా లేరనేది వారి మాటలను బట్టి అర్ధం అవుతుందని చెప్పటం గమనార్హం.

తెలంగాణలో బలమైన ప్రజాపునాది కలిగి, బడుగు బలహీన వర్గాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బలహీన పడింది. దీంతో ఎవరితో వెళ్ళితే తమకు ఉపయోగం ఉంటుందనే మీమాంసలో దేశం నేతలు కొట్టుమిట్టాడుతున్నారు. తెలుగు దేశంలో కరుడు గట్టిన నాయకులుగా ఉన్న అనేక మంది పార్టీని వీడటంతో కింకర్తవ్యం అనే ఆలోచనలో పడ్డారు. ఇప్పటికే తెలుగుదేశాన్ని టిఆర్‌యస్‌లో విలీనం చేయ్యాలని సీనియర్ నేత మోత్కుపల్లి నర్సింహులు వాఖ్యానించిన నేపధ్యంలో రేగిన దుమారం ఇంకా చల్లారలేదు. దీంతో పార్టీలో అలజడి నుంచి తెరుకోలేదు. రానున్న ఎన్నికల్లో ఒంటరిగా పోటిచేసే సహసం చేయలేక పొత్తుపై నిర్ణయం తీసుకోలేక వెనక ముందు ఆడుతుంది. దీనిపై 28న తెలంగాణ తెలుగుదేశం నేతలతో అధినేత చంద్రబాబు చర్చించనున్నట్లు సమాచారం. 2014 ఎన్నికల్లో తెలంగాణలో గెలిచిన 15 మంది టిడిపి ఎమ్మెల్యేల్లో 13 మంది పార్టీ మారారు. ఉనికి కోసం మిగిలిన నేతలు నానా తంటాలు పడు తున్నారు. గెలిచిన వారిలో 12 మందిని లాక్కొని తెలుగుదేశం లేకుండా చేయాలనే తలంపు తో ఉన్న టిఆర్‌యస్‌తో పొత్తుకోసం ఆ పార్టీలోని కొందరు నేతలు ఆరాటపడుతున్నారనే విమర్శలున్నాయి. ఈ విషయంలో తమ్ముళ్ళ మధ్య పెద్ద యుద్దమే నడిస్తుంది. దేశం రెండుగా వర్గాలుగా చీలిపోయింది. రానున్న ఎన్నికల్లో టిడిపికి తెలంగాణలో టిఆర్‌యస్‌తో పొత్తు ఉంటుందని పార్టీ సీని యర్ నేత మోత్కుపల్లి నర్సింహులు ప్రకటించటంపై పెద్దదుమారం లేచింది. తాము టిఆర్‌యస్‌తో పోరాడుతుంటే దానితో పొత్తు ఉంటుందని ప్రకటించ టంతో పార్టీ నుంచి రేవంతరెడ్డితో సహ అనేక మంది ముఖ్యనేతలు పార్టీకి గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే. ప్రస్తుతం తెలుగుదేశం నాయకులు టిఆర్ యస్‌తో తమకు ఏలాంటి పొత్తులేదని చెబుతున్నప్పటికి అందుకోసం తెరవెనక ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తుంది. పదవులే పరమావధిగా ఉన్న కొంత మంది పెద్దలు ఏలాగైనా టిఆర్‌యస్‌తో పొత్తు పెట్టుకోవాలని ఎత్తులు వేస్తున్నారు. అధినేత చంద్రబాబు నాయుడుని ఒప్పించటం ద్వారా తెలం గాణలో తమ స్థానం పదిలం చేసుకోవాలని చూస్తున్నారు. అయితే అధినేత అందుకు సమ్మతి తెలపకపోయినా నో అని చెప్పలేదని తెలుస్తుంది. ఓటుకు నోటు కేసులో ఇప్పటికే అబాసుపాలు చేసిన టిఆర్‌యస్‌తో పొత్తుపెట్టు కోవటం ఎంతవరకు లాభిస్తుందనే సంశయాలు కూడా ఉన్నాయి. అయితే వెంటనే నో అని చెప్పటంకన్నా ఎన్నికల నాటికి పరిస్థితులను బట్టి వ్యూహలు రూపొందిం చుకోవాలని అభిప్రాయంతో అధినేత ఉన్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం తెలం గాణలో తెలుగుదేశంకు సండ్ర వెంకటవీరయ్య, ఆర్. కృష్ణయ్యలు మాత్రమే ఉన్నారు. ఆర్.కృష్ణయ్య మొదటి నుంచి పార్టీకి అంటిముట్టనట్టుగా వ్యవహరి స్తున్నారు. మిగిలింది వెంకట వీరయ్య మాత్రమే శాసనసభలో ఒంటరి పోరు చేస్తున్నారు. తెలంగాణలో ఒంటరిగా పోటిచేసే గెలిచే ఆవకాశాలు ఏలాగు లేవు కాబట్టి కాంగ్రెస్ లేదా టిఆర్‌యస్ పొత్తుతో 15 నుంచి 20 అసెంబ్లీ, ఒక పార్ల మెంట్, సీట్లకు పోటిచేయాలనే యోచనలో తెలంగాణ టిడిపి నాయకత్వం ఉంది. ఇది సాధ్య మౌతుందా? లేదా? అనే సందేహలు కూడా ఉన్నాయి. ఇప్పటికే నియోజక వర్గాల పెంపు లేకపోవటంతో తమ పార్టీలో చేరిన వారికి తమ పార్టీలో ఉన్న వారికి టిక్కెట్ల కేటాయింపు తలనొప్పిగా మారటంతో టిఆర్‌యస్ ఆచితూచి అడుగులు వేస్తుంది. అయితే టిఆర్‌యస్‌తో పొత్తుకు తెలుగుదేశం క్యాడర్ ససేమీరా అంటున్నట్ల సమాచారం. కాంగ్రెస్‌తో పొత్తుకు క్యాడర్ అభ్యంతరం చెప్పటం లేదని తెలుస్తుంది. బిజెపితో పొత్తుకు దేశం అడుగులు వేసినా ప్రయోజనం శూన్యం అనే అభిప్రాయాలు ఉన్నాయి. ఇప్ప టికే ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి తెలుగుదేశం పొత్తు ఉన్నప్పటికి అది అంతంత మాత్రం గా ఉన్న విషయం తెలిసిందే. దీంతో తెలంగాణలోని ముఖ్యనేతలంతా తమ దారి తాము చూసుకునే పనిలో ఉన్నారు. ఇప్పటికే ఉమామాధవరెడ్డి తన కుమారుడితో సహా వెళ్లి ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో టిఆర్‌యస్ తీర్థం పుచ్చు కున్నారు. మిగిలిన వారినైనా పార్టీ విడిచి పోకుండా కాపాడుకోవాలనే యోచనలో పార్టీ ఉంది. ఇప్పటికే పలుమార్లు తెలంగాణలో పార్టీ పరిస్థితిపై అధినేత చంద్రబాబు అమరావతిలో సమీక్షలు నిర్వహించారు. పార్టీనేతలకు నేనున్నాననే అభయం ఇచ్చారు. తెలంగాణలో పార్టీని కాపాడుకునేందుకు తానే రంగంలోకి దిగుతున్నట్లు ప్రకటించారు. అందుకు నేతలు సంబరపడ్డారు. కాని ఒకరొకరుగా పార్టీని విడిచి వెళ్ళుతుండటంతో అధినేత దగ్గర తలలు ఊపి వచ్చి కీం కర్తవ్యం అనే ఆలోచనలు చేస్తున్నారు. తెలంగాణలో దేశం అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదు. అలాంటప్పుడు పార్టీలో ఉండి ఏమి ప్రయోజనమనే నిర్ధారణకు కార్యకర్తలు వస్తున్నారు. ఒకప్పుడు బిసిల్లో బలమైన ఓటు బ్యాంకు కలిగిన టిటిడిపి క్యాడర్ నిరాశపడుతున్నారు. దీన్ని సొమ్ముచేసుకునేందుకు ఇటు టిఆర్‌యస్ అటు కాంగ్రెస్ ఎత్తులు వేస్తున్నాయి. తెలంగాణలో తెలుగు దేశం ఒంటరిగా వెళ్లుతుందా? లేక కాంగ్రెస్‌తోనా? టిఆర్‌యస్‌తోనా? అనే ఆశక్తికర చర్చ జరుగుతుంది. పొత్తుల ఎత్తుల్లో జరుగుతున్న రాజకీయక్రీడా రంగంలో ఎవరు, ఎవరితో ఉంటారో, ఎవరితో వెళ్ళుతారో చెప్పలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే. ఇప్పటికే తెలంగాణ సమావేశం అధినేత సమక్షంలో జరగాల్సి ఉండగా ముద్దుకృష్ణమనాయడు మరణంతో వాయిదా పడింది. తిరిగి ఈనెల 28న అమరావతిలో తెలంగాణ దేశం నేతల సమావేశం ఉంటుందని అంటున్నారు. అందులో ఒక అంచనాకు వచ్చే ఆవకాశం ఉంది. అయితే అనేక జిల్లాల్లో దేశంకు టిఆర్‌యస్‌కు పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు ఉండగా పొత్తుల వ్యవహారం ఎంతవరకు ఉంటుందనేది చూడాల్సిందే.

కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్న వంటేరు?



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ టీడీపీ నుంచి మరో కీలక నేత బయటకు రాబో తున్నారు. టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్ రెడ్డి వచ్చే నెలలో కాంగ్రెస్ లో చేరబోతున్నట్లు తెలిసింది. గత ఎన్నికల్లో ఆయన గజ్వేల్ నియోజకవర్గం నుంచి కేసీఆర్ పై పోటీ చేసి, గట్టి పోటీ ఇచ్చారు. అక్కడ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన నర్సారెడ్డి టీఆర్ఎస్ లో చేరిపోయారు. అనంతరం ఆయనకు రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ పదవిని కేసీఆర్ కట్టబెట్టారు. ఈ నేపథ్యంలో గజ్వేల్ లో గట్టి నాయకుడి కోసం అన్వేషిస్తున్న కాంగ్రెస్ పార్టీ వంటేరుపై దృష్టి సారించింది. టీఆర్ఎస్ పై గట్టిగా పోరాటం చేసిన వంటేరు... గత కొన్ని రోజుల నుంచి టీడీపీ నాయకత్వంపై అసంతృప్తిగా ఉన్నారు. ఎన్టీఆర్ భవన్ కు కూడా దూరంగా ఉంటున్నారు. మరోవైపు, చంద్రబాబుతో కూడా చర్చించిన తర్వాతే ఆయన తుది నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిపారు.

నన్నపనేనిని అలా అంటే ఊరుకుంటారా


ఐద్వా రౌండ్ టేబుల్‌లో మహిళా సంఘాల ఆగ్రహం



విజయవాడ, మేజర్‌న్యూస్ : రాం గోపాల్ వర్మను తక్షణమే అరెస్టు చేయాలంటూ గురువారం విజయవాడలో మహిళా సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఐద్వా ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి పెద్ద సంఖ్యలో మహిళ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. వర్మను అరెస్టు చేసే వరకు తమ పోరాటం ఆగదని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మహిళలు విలేకరులతో మాట్లాడుతూ రాంగోపాల్ వర్మపై కేసులు నమోదు చేసి, అరెస్టు చేయాలని మహిళా సంఘాలు ఉద్యమిస్తుంటే ప్రభుత్వానికి చీమ కుట్టి నట్టయినా లేదని మహిళ సంఘం నేతలు అన్నారు. వర్మ సారీ చెప్పారు కదా ఇంకెందుకు నిరసనలు అన్నట్లుగా నన్నపనేని రాజకుమారి అన్నారని, మహిళా సంఘాల నేతలు దేవి, మణిని అన్నట్టుగా వర్మ ఆమెను కూడా అంటే ఊరు కుంటారా?అని ప్రశ్నించారు. నన్నపనేని ఛైర్‌పర్సన్‌గా ఉండి కూడా స్పందించక పోవడం సరికాదని అన్నారు. వర్మ చేసిన వ్యాఖ్యలు మహిళలందరినీ కించపరిచినట్లుగా భావిస్తున్నామని వారన్నారు. వర్మపై కేసు పెట్టి నిర్భయ చట్టం కింద అరెస్టు చేయాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు

'చంద్రబాబు ఒక నియంత.. టీడీపీ నేతలు దద్దమ్మలు'

వైసీపీ నేత అనంత వెంకట్రామిరెడ్డి



అనంతపురం, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియంతలా వ్యవహరిస్తున్నారని వైసీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ అనంత వెంకట రామిరెడ్డి మండిపడ్డారు. విభజనతో నష్టపోయిన రాయలసీమకు న్యాయం కోసం పోరాడుతున్న న్యాయవాదులను, వారి ఉద్య మాలను అణచడానికి ప్రయత్నిస్తోందని మండి పడ్డారు. రాయలసీమకు చెందిన తెలుగుదేశం ప్రజాపతినిధులు దద్దమ్మలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాయలసీమకు అన్యాయం జరుగుతున్నా తెలుగుదేశం నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని న్యాయవాద సంఘం నేతలు మండిపడ్డారు. చంద్రబాబు రాయలసీమకు ద్రోహం చేస్తున్నా, పట్టించుకోవట్లేదని విమర్శించారు. దీనికి త్వరలోనే తగిన ఫలితం అనుభవిస్తారని న్యాయవాద సంఘం నేతలు హరినాథరరెడ్డి, రామ్‌కుమార్, రాజారెడ్డి అన్నారు

పార్లమెంట్‌కు మంత్రి తుమ్మల పేరు ప్రతిపాదన?

• ఉమ్మడి జిల్లాలో అన్ని సీట్లపై ప్రభావం ఉంటుందనే భావన
• జిల్లాలో 4 సీట్లలో అభ్యర్థులను మార్చేందుకు కసరత్తు
• అసెంబ్లీ బరిలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి
• ఇంటలిజెన్స్ నివేదికల ఆధారంగా మార్పులకు సిద్ధపడుతున్నట్లు సమాచారం




(ఖమ్మం-సూర్యబ్యూరో): 2019లో జరగనున్న ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా బావిస్తున్న టిఆర్‌యస్ భారీ మార్పులకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. అందులో భాగంగా పార్టీలోని సీనియర్లను పార్లమెంట్‌కు పంపాలనే యోచనలో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. రాష్ట్రంలో నాలుగైదు పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి సీనియర్లను పోటిపెట్టడంద్వారా వారి సేవలను ఢిలీ స్థాయిలో ఉపయోగించేకోవాలనే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తుంది. ప్రధానంగా ఖమ్మంజిల్లాకు చెందిన సీనియర్‌మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను ఈ సారి పార్లమెంట్‌కు పంపాలనే ప్రతిపాదన ఒకటున్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే దీనిపై ఆయన ఆయన అయిష్టంగా ఉన్నారని సమాచారం. ఖమ్మం పార్లమెంట్‌కు ప్రస్తుతం వైకాపా నుంచి గెలిచి టిఆర్‌యస్ తీర్ధం పుచ్చుకున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వ హిస్తున్నారు. ఈ సారి సీట్లు మార్పు ఉంటే తప్ప లాభంలేదనే రిపోర్టు ముఖ్యమంత్రి వద్దకు చేరటంతో ఈ విషయాలను వెంటనే చెప్పటం కన్నా కొంత సమయం తీసుకుని మరింతగా అధ్యయనం చేసి ఒక నిర్ధారణకు రావాలనే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఖమ్మం జిల్లాలో తిరుగులేని నేతగా ఉన్న తుమ్మల అయితే గెలుపు కచ్చితంగా ఉండటంతో పాటు ఉమ్మడి జిల్లాల్లో తుమ్మల ప్రభావం ఉంటుందనే వాదన కూడా తెరపైకి వస్తుంది. ఇప్పటికే మంత్రిగా సుదర్ఘీఅనుభవం ఉన్న తుమ్మలకు ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడుతో కూడా మంచి సంబంధాలు ఉండటంతో ఢిల్లీలో ఆయన సేవలను ఉపయోగించుకోవాలని కేసీఆర్ ఉన్నరని టిఆర్‌యస్ వర్గాలు అంటున్నాయి. తెలుగుదేశంలోనూ, రాష్ట్రం విడిపోయిన తరువాత కేసీఆర్ మంత్రి వర్గంలో పవర్‌ఫుల్ మంత్రిగా తుమ్మల ఉన్నారు. కేసీఆర్‌కు దగ్గరగా ఉండే మంత్రుల్లో ఆయన ఒకరుగా పేరుంది. గత మూడు సంవత్సరాలుగా జిల్లాను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించేందుకు ఆయన విశేషమైన కృషిచేశారు. ప్రస్తుతం పాలేరు నుంచి ప్రతినిధ్యం వహిస్తున్న తుమ్మల పాలేరు నియోజకవర్గంలో నిధుల వరద పారించారు. భక్తరామదాసు ప్రాజెక్టు ద్వారా కరువు మండలమైన తిర్మలాయపాలెంకు నీరందించి ఆ మండల ప్రజల మనస్సుల్లో చెరగని ముద్రవేసుకున్నారు. పార్లమంట్ పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాలతోనే కాక ఉమ్మడి జిల్లాలోని మొత్తం పది నియోజకవర్గాల్లో తుమ్మలకు మంచి అనుచరగణం ఉంది. ఇలా అన్ని నియోజకవర్గాల్లో అనుచరగణం ఉన్న నాయకుడు మరొకరు లేరు. పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఉన్నా తుమ్మల సామాజికవర్గం ఎక్కువగా ఉంది. దీంతో తుమ్మల వైపే కేసీఆర్ మొగ్గుచూపే అవకాశాలు తొసిపుచ్చలేమని పేరు చెప్ప టానికి ఇష్టపడని టిఆర్ యస్ ప్రముఖ నాయకుడు ఒకరు అన్నారు.

తుమ్మల ఖమ్మం పార్లమెంట్‌కు పోటి చేయటం అనివార్యమైతే జిల్లాలోని ప్రస్తుతం ఉన్న శాసనసభ్యుల్లో కొందరిని మార్చే ఆవకాశం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఎంపి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యేగా పోటిచే సే ఆవకాశం ఉంది. అయితే ఆయన కేసీఆర్ పార్టీలో చేరే టప్పుడు తనకు తిరిగి ఎంపిగానే ఆవకాశం ఇస్తానన్నారని చెబుతున్నారు. రిజర్వుడ్ సీట్లలో మూడు, జనరల్ సీట్లలో ఒక దానిలో అభ్యర్ధుల మార్పు ఉంటుందనే బలమైన అభిప్రాయాలు ఉన్నాయి. తుమ్మలపార్లమెంట్‌కు పోటిచేస్తే తనయుడు యుగందర్ పాలేరు నుంచి పోటిచేస్తారనే ప్రచారం కూడా జరుగుతుంది.దీనికి తుమ్మల అంగీకరించటంలేదని తెలుస్తుంది. జిల్లా టిఆర్‌యస్‌లో నెలకొన్న గ్రూపుతగాదాలు ఎన్నికల నాటికి ఏమలుపు తిరుగుతాయోననే ఆశక్తికరచర్చ జరుగుతుంది. తుమ్మల తన మంత్రి పదవిలో తిరుగులేకుండా ఉంటున్నప్పటికి జిల్లా టిఆర్‌యస్‌లో నెలకొన్న వివాదాలు ఆయనకు ఇబ్బంది, చిరాకును తెప్పిస్తు న్నట్లు తెలుస్తుంది. తెలుగుదేశంలో ఉన్నప్పుడు గ్రూపు రాజకీయాలున్నా ఈలాంటి గ్రూపు రాజకీయాలను తుమ్మల చూసి ఉండరనే అభిప్రాయాలున్నాయి. జిల్లాలో 10 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ నియోజకవర్గాల్లో గెలుపు గుర్రాలకే ఆవకాశం ఉంటుందని అవసరమైతే కొన్ని మార్పులకు కూడా సిద్దపడాలని ఇప్పటికే ఎమ్మెల్యేలకు తెలియజేసినట్లు సమాచారం. కేసీఆర్ రాజకీయ వ్యూహలలో ఎంతటి వారినైనా చెప్పినట్టు వినకపోతే సహించే వ్యక్తి కాదని అందువల్ల నియోజకవర్గాల్లో ఏలాంటి నివేధికలు వెళ్లాయి. తమకు సీటు వస్తుందా? రాదా? అనే విషయాలను ఎమ్మెల్యేలు ఆరా తీస్తున్నారు. ఇందుకు ఇంటిలిజెన్సు నివేధికలను కూడా తెప్పించుకుని ప్రవేట్ ఏజన్సీల ద్వారా నిర్వహించిన సర్వేలతో బేరిజు వేసుకుని చివరగా ఒక నిర్ధారణకు వచ్చే ఆవకాశం ఉంది. చూడాలి జిల్లాలో ఏవరి టిక్కెట్లువస్తాయో ఏవరికి రావో మరి?

అధికారుల మనోధైర్యం దెబ్బతీసేలా మాట్లాడొద్దు

బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు




మరావతి, సూర్యబ్యూరో : సివిల్ సర్వీస్ అధికారుల మనోధైర్యం దెబ్బ తీసేలా మాట్లాడడం తగదని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఐఏ ఎస్ అధికారులు సతీష్‌చంద్ర, ఏబీ వెంకటేశ్వర రావుపై వైసీపీ ఎంపీ విజయ సాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఖండించారు. నిర్వహణలో భాగంగా అధికారులు తమ విధులను నిర్వహిస్తారని, ప్రభుత్వాలు మారుతాయి కానీ అధికారులు మారరని, వారి పని వారు చేస్తుంటారని అన్నారు. అధికారులకు రాజకీయాలు అంటగట్టడం సరికాదని విష్ణుకుమార్‌రాజు వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సతీశ్‌చంద్రపై విజయసాయిరెడ్డి చేసిన విమర్శలను రాష్ట్ర ఐఏఎస్ అధికారుల సంఘం ఖండించింది. తాము అధికారంలోకి వస్తే సతీశ్‌చంద్ర సంగతి చూస్తామని హెచ్చరించడం బాధ్యతా రాహిత్యమని సంఘం రాష్ట్ర కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ ఒక ప్రకటనలో విమర్శించారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రానికి సతీశ్‌చంద్ర నిస్వార్థంగా సేవలందిస్తున్నారని అమరావతి నుంచి పాలన నడిచేలా తగిన ఏర్పాట్లు ఒక క్రమపద్ధతిలో చేసుకుంటూ వస్తున్నారని వివరించారు. అనేక సవాళ్లతో లక్ష్యాలను సాధించేందుకు శ్రమిస్తున్న సివిల్ సర్వీసు అధికారుల మనోధైర్యం దెబ్బతీసేలా మాట్లాడడం తగదని పేర్కొన్నారు. అలాగే ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిపై జరిగిన దాడిని కూడా తమ సంఘం ఖండిస్తోందని తెలిపారు.

మార్చి 16 - 24 వరకు శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

తిరుపతి, సూర్య ప్రతినిధి : తిరుమల తిరుపతి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని శ్రీకోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 16 నుండి 24వ తేదీ వరకు వైభవంగా జరగనున్నాయి. మార్చి 15న సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. 16న శుక్రవారం ధ్వజారోహణం, పెద్దశేష వాహనం, 17న శనివారం చిన్నశేష వాహనం, హంస వాహనం, 18న ఆదివారం, సింహ వాహనం , ఉగాది ఆస్థానం, ముత్యపు పందిరి వాహనం సేవలు ఉంటాయి. 19న సోమవారం కల్పవృక్ష వాహనం, సర్వభూపాల వాహనం, 20న మంగళవారం పల్లకీ ఉత్సవం, గరుడ వాహనం, 21న బుధవారం హనుమంత వాహనం, వసంతోత్సవం/గజ వాహనం, 22న గురువారం సూర్యప్రభ వాహనం చంద్రప్రభ వాహనం ఉంటుంది. 23న శుక్రవారం రథోత్సవం, అశ్వవాహనం, 24న శనివారం పల్లకీ ఉత్సవం/చక్రస్నానం, ధ్వజావరోహణం కార్యక్రమాలు ఉంటాయి. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయంలోని అన్ని ఆర్జిత సేవలను రద్దు చేశారు. ఈ సందర్భంగా టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, కోలాటాలు నిర్వహించనున్నారు. ఘనంగా శ్రీ భక్త ఆంజనేయస్వామివారి ఆలయ సంప్రోక్షణ...

నాగలాపురంలోని శ్రీ వేదనారాయణస్వామివారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీభక్త ఆంజనేయస్వామివారి ఆలయం అష్టబంధన ప్రతిష్ట, మహాసంప్రోక్షణలో భాగంగా పంచకవ్యాదివాసము, క్షీరాద్ధి వాసము గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 25వ తేదీ వరకు జరగనుంది. ఇందులో భాగంగా ఫిబ్రవరి 23న జలాధివాసము, ఫిబ్రవరి 24న మహాశాంతి తిరుమంజనము, శాయానాధివాసము, ఫిబ్రవరి 25న అష్టబంధన ప్రతిష్ట, మహాసంప్రోక్షణ నిర్వహించనున్నారు.

ఎపి భట్టరాజ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్‌కు పాలకవర్గాన్ని నియమించాలి



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ భట్టరాజ కోపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్‌కు పాలకవర్గాన్ని నియమించాలని గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ వినతిపత్రాన్ని అందిచేసినట్లు ఓ ప్రకటన విడుదల చేశారు. మన రాష్ట్రంలో భట్టరాజ కులస్తులు 10 లక్షలకు పైగా ఉన్నారు. అందులో 75 శాతం వారు దారిద్ర్యరేఖకు దిగువన కడు దయనీయ స్థితిలో జీవనం సాగిస్తున్నారని తెలిపారు. భట్టరాజీయులు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందడంలో వెనుకంజలో ఉన్నారన్నారు. వీరి సామాజికాభివృద్ధికిగాను ఆంధ్రప్రదేశ్ ఉమ్మడిగా ఉన్న సందర్భంలో జి.ఓ.యం.యస్.నెం:21 ద్వారా భట్టరాజ కులస్తులకు వేరుగా 'ఆంధ్రప్రదేశ్ భట్టరాజ కోపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్డ'ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాని భట్టరాజ కోపరేటివ్ ఫెడరేషన్‌కు పాలకవర్గాన్ని ఇప్పటి వరకు నియమించలేదన్నారు. ఫెడరేషన్‌కు పాలకవర్గాన్ని నియమించి తమను ఆదుకోవాలని కోరుతూ భట్టరాజీయులు ఆందోళనలు కూడా చేపట్టారన్నారు. కావున తక్షణమే ఎపి భట్టరాజ కోపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్‌కు పాలకవర్గాన్ని నియమించి, భట్టరాజీయుల అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నామన్నారు.

సామాజికాభివృద్ధిలో సివిల్స్ అధికారులదే కీలక భూమిక

నగర సంయుక్త పోలీస్ కమిషనర్ రమణకుమార్



విజయవాడ, సూర్య బ్యూరో : సమాజంలో చోటుచేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా సివిల్ సర్వీస్ అధికారులు కీలక నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుందని విజయవాడ నగర సంయుక్త పోలీస్ కమిషనర్ రమణ కుమార్ అన్నారు. అభివద్ధిలో వారి నిర్ణయాలు అత్యంత కీలకమైనవన్నారు. ఈ పరిస్థితిలో రాజకీయ సామాజిక అంశాలపై అవగాహన కలిగిన వారు మాత్రమే సివిల్స్‌కు ఎంపికయ్యే అవకాశం ఉందన్నారు. పోటీ పరీక్షలలో విజయం సాధించడం సాధారణ విషయమేమీ కాదని, పుస్తక పరమైన పరిజ్ఞానంతో పాటు, జనరల్ నాలెడ్జ ముఖ్యమైన అంశంగా చెప్పవచ్చన్నారు. విజయవాడ సమీపంలోని కానూరు తక్షశిల ఐఏఎస్ అకాడమీలో సివిల్స్ శిక్షణ పొందుతున్న విద్యార్థులకు రమణకుమార్ గెస్ట్ లెక్చర్‌ను అందించారు. తక్షశిల ఐఏఎస్ అకాడమీ అధినేత దుర్గాప్రసాద్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఇతర పోటీ పరీక్షలలో విజయం సాధిస్తున్న తీరుగానే సివిల్స్‌లో కూడా ఆంధ్రప్రదేశ్ విధ్యార్థులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటాలని ఈ సందర్భంగా రమణ కుమార్ అభిప్రాయపడ్డారు.

ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ విధ్యార్థులు ఐఐటి, ఐఐఎం వంటి సంస్థలలో గణనీయంగా సీట్లు దక్కించుకో గలుగు తున్నారని, అదే తీరుగా యుపిపిఎస్‌సి పరీక్షలలో కూడా సత్తా చాటాలన్నారు. లక్ష్య సాధనలో అవాంతరాలను అధికమించటమే కీలకమని, ఆ పరిణితి సాధించే క్రమంలో డిగ్రీ స్థాయి నుండే శిక్షణ తీసుకోవటం అవసర మన్నారు. అమరావతి కేంద్రంగా సివిల్స్ పరీక్షల శిక్షణ కొనసాగవలసి ఉందని, డిల్లీ వంటి దూర ప్రాంతాలలో శిక్షణ తీసుకోవటం వ్యయ ప్రయాసలతో కూడుకున్న వ్యవహారం కాగా, తక్షశిల ఐఎఎస్ అకాడమీ ఆలోటును భర్తీ చేయటం ముదావహమన్నారు. ఈ సందర్భంగా తక్షశిల ఐఎస్ అకాడమీ అధినేత దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ స్థాపించిన మూడు సంవత్సరాలలోనే ఐదు ర్యాంకులు సాధించగలిగామని, నివుణులైన ఫ్యాకల్టీతో బోధన అందించగలగటం వల్లనే ఇది సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా విజయవాడ నగర సంయుక్త పోలీస్ కమిషనర్ రమణ కుమార్ విద్యార్థులతో ఇష్టాగోష్టిగా ముచ్చటించారు.

సినీ గేయ రచయిత భువనచంద్రకు సన్మానం



విజయవాడ, సూర్య బ్యూరో : సినీ గేయ రచయితగా నేడు రాణిస్తున్న భువన చంద్ర, నాడు వాయు సేన ఉద్యోగిగా దేశానికి సేవలందించారని మాజీ సైనికుల సంఘం కొనియాడింది. ప్రముఖ సినీ గేయ రచయిత భువన చంద్రను ఆంధ్రప్రదేశ్ మాజీ సైనికోద్యోగులు గురువారం విజయవాడలో సన్మానించారు. మాజీ సైనికులనుద్దేశించి భువన చంద్ర రాసిన ఉద్యమ గీతం కదిలిరండి...కదలి రండి...మాజీ సైనికులారా ఇవుడు సైనిక కుటుంబాలనే కాదు అందరినీ అలరిస్తోంది. మాజీ సైనికుల పాటను సొంత ఖర్చులతో రికార్డు చేయించి, అందరికీ సీడీలను అందించిన మాజీ వాయుసేన సంఘ అధ్యక్షుడు సి.బి.జి.బాబు భువన చంద్ర గురించి ఆసక్తి కరమైన విషయాలను వెల్లడించారు. భువన చంద్ర వాయిసేనలో పనిచేశారని చాలా మందికి తెలియదని, ఆయన 1971లో ఇండో-పాక్ యుద్ధంలో కూడా పాల్గొన్నారని వివరించారు. పంజాబ్ సరిహద్దులో, చెన్నయ్‌లో ఎయిర్ కమడోగా పనిచేసిన భువన చంద్ర ఇవుడు గీత రచనలో కూడా రాణిస్తున్నారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ మాజీ వాయు సేన సంఘం ప్రతినిధులు కాటూరు రవీంద్ర, సెక్రటరీ జనరల్ మైనేని సంపత్ కుమార్, అధ్యక్షులు ఎ.పి.నాయుడు, గౌరవాధ్యక్షులు నెప్పల్లి నాగేశ్వరావు తదితరులు భువన చంద్ర గీతాల్లో మాధుర్యాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఫెరడరేషన్ కమిటీ సభ్యులు అన్నె రామకష్ణ, కంచర్ల రవీంద్ర, పల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.

దుర్గా ఫ్లై ఓవర్ పనుల జాప్యంపై మంత్రి దేవినేని ఆగ్రహం

విజయవాడ, సూర్య బ్యూరో : కనకదుర్గ ఫ్లైఓవర్ నిర్మాణంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారని సాధ్యమైనంత త్వరగా ఫ్లైఓవర్ నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి కనకదుర్గ ఫ్లైఓవర్ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం కాంట్రాక్టర్ అలసత్వం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మార్చి 30వ తేదీ నాటికి కనకదుర్గమ్మ ఫ్లైఓవర్ పనులు ఒక రూపుకు తీసుకువచ్చి ఫ్లైఓవర్ నిర్మాణ మార్గంలో వాహనాల రాకపోకలను మార్చి 30 వ తేదీ కల్లా అనుమతించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మొత్తం ఫ్లైఓవర్ నిర్మాణాన్ని ఆగస్టు నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని తెలిపారు. విజయవాడ రాజధాని నగరం కావడంతో నిత్యం వేలాది వాహనాలు సుదూర ప్రాంతాల నుంచి విజయవాడ నగరానికి వస్తున్నాయని, దీంతో పాటు భవానీపురం, విద్యాధరపురం, గొల్లపూడి తదితర ప్రాంతాలకు చెందిన వేలాది మంది ప్రజలు ఈ ప్రాంతం నుంచి నగరంలోకి వస్తారని, ఫ్లైఓవర్ ఆలస్యం కావడంతో అనునిత్యం ఈ మార్గం గుండా నగరానికి చేరుకోవడానికి చుట్టూ తిరిగి నగరం లోకి రావాల్సి వస్తూ తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారని, ఈ ప్రాంత ప్రజలు ఫ్లైఓవర్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నారన్నారు. రెండు వారాలకు ఒకసారి పనుల పరిశీలనకు క్షేత్ర స్థాయికి వచ్చి పరిశీలిస్తానని మంత్రి అధికారులకు తెలిపారు. ఫ్లైఓవర్ పనుల పురోగతిపై మంత్రితో పాటు ప్రభుత్వ విప్ బుద్ధావెంకన్న, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఎస్.ఈ జాన్ మోషే, ఈ.ఈ బసివిరెడ్డి, డిప్యూటి ఈ.ఈ హరికృష్ణ, సోమా కంపెనీ ప్రాజెక్టు డైరెక్టర్ రఘు తదితరులున్నారు.



గురుకులాల్లో ప్రవేశాలకు ఉమ్మడి పరీక్ష

- 2018-19 విద్యా సంవత్సరం నుంచి అమలు
- 5వ తరగతిలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల
- మార్చి 20 వరకూ దరఖాస్తుల స్వీకరణ
- ఏప్రిల్ 8న పరీక్ష, మార్కుల ఆధారంగా సీట్ల భర్తీ
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు






వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతుల సంక్షేమ విద్యాలయాలు, ఏపీ గురుకుల విద్యాలయాల్లో అయిదో తరగతిలో ప్రవేశానికి ఇకపై ఉమ్మడిగా ఒకే ప్రవేశ పరీక్ష నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. 2018-19 విద్యాసంవత్సరానికి గానూ ఏప్రిల్ 8న ఉమ్మడి పరీక్ష నిర్వహించి, ఆయా విద్యాలయాల్లో సీట్లు భర్తీ చేయనున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు వెల్లడించారు. సచివాలయంలోని నాలుగో బ్లాక్ పబ్లిసిటీ సెల్‌లో ఉమ్మడి పరీక్షకు సంబంధించిన నోటిఫికేషన్ మంత్రి నక్కా ఆనందబాబు గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. ఇంతవరకూ సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతుల సంక్షేమ, ఏపీ గురుకుల విద్యాలయాల్లో అయిదో తరగతి ఇంగ్లీష్ మాధ్యమంలో ప్రవేశాలకు వేర్వేరుగా ప్రవేశ పరీక్షలు నిర్వహించేవారని మంత్రి తెలిపారు. ఆయా విద్యా సంస్థల్లో చేరదలిచే విద్యార్థులు నాలుగు ప్రవేశ పరీక్ష లకు హాజరయ్యేవారన్నారు. దీనివల్ల వారు ఎన్నో ఇబ్బందులు పాలయ్యేవారన్నారు. విద్యార్థుల అవస్థలను గుర్తించిన సీఎం చంద్రబాబు నాయుడు సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతుల సంక్షేమ, ఏపీ గురుకుల విద్యాలయాల్లో అయిదో తరగతి ప్రవేశాలకు ఒకే పరీక్ష నిర్వహించాలని ఆదేశించారన్నారు. సీఎం ఆదేశాల మేరకు 2018 – 19 నుంచి ఒకే ప్రవేశ పరీక్ష నిర్వ హించనున్నామని మంత్రి నక్కా ఆనందబాబు తెలిపారు. ఈ మేరకు ఏప్రిల్ 8న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకూ ఉమ్మడి ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నామన్నారు. జిల్లాను యూనిట్‌గా తీసుకుని, ఆ పరీక్ష లో వచ్చిన మార్కుల ఆధారంగా ఆయా విద్యా సంస్థల్లో సీట్లు భర్తీ చేస్తామని మంత్రి వెల్లడించారు. 4వ తరగతిలోని ఇంగ్లీష్, తెలుగు, గణితం, సైన్స్, సోషల్ పాఠ్యాంశాల నుంచి 10 ప్రశ్నల చొప్పున మల్టిపుల్ ఛాయిస్‌లో ఉమ్మడి ప్రవేశ పరీక్ష జరపనున్నామన్నారు. విద్యార్థులు 01.09.2018 నాటికి 10 నుంచి 13 ఏళ్ల మధ్య ఉండాలని మంత్రి తెలిపారు. ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ భాషల్లో ఈ ఉమ్మడి పరీక్ష జరగనుందన్నారు. గతేడాది ఎస్సీ, ఎస్టీ సంక్షేమ విద్యాలయాల్లో 17 వేల సీట్లకు గాను 54వేల దరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రస్తుతం సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో 14,760 సీట్లు, గిరిజన సంక్షేమ పాఠశాలల్లో 2,760, వెనుకబడిన తరగతులు సంక్షేమ పాఠశాలల్లో 3,400, ఏపీ గురుకుల విద్యాలయాల్లో 3,960 సీట్లు, మొత్తం 24,820 సీట్లకు గానూ లక్ష వరకూ దరఖాస్తులు రావొచ్చునని మంత్రి నక్కా ఆనందబాబు తెలిపారు.

అర్హులైన అభ్యర్థులు వచ్చే నెల 20వ తేదీలోగా ఆన్‌లైన్ లో దరఖాస్తులు అందజేయాలని మంత్రి తెలిపారు. ఇందుకోసం రూపొందించిన వెబ్ సైట్‌ను మంత్రి నక్కా ఆనందబాబు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి కన్నల్ వి.రాములు, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి దేవర వాసు తదితరులు పాల్గొన్నారు.

ఏపీపై ఇంత వివక్ష తగదు

ఏపీ మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి



అమరావతి, సూర్య ప్రతినిధి : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు యూపీలోని బుందేల్‌ఖండ్‌కు ఏడాదిలోపే రూ. 20 వేల కోట్లు కేంద్రం ఇచ్చిందని, మరి నాలుగేళ్లు గడుస్తున్నా ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీలను ఎందుకు పట్టించుకోవడం లేదని ఏపీమంత్రి ఆదినారాయణ రెడ్డి కేంద్రాన్ని ప్రశ్నించారు. ప్రత్యేక ప్యాకేజీ ద్వారా రాష్ట్రానికి మేలు జరుగుతుందని మాత్రమే ఆరోజున అందుకు అంగీకరించామన్నారు. త్వరలో ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్‌కు వస్తారనే సమాచారం ఉందని, ఆయన వచ్చి ఏం ప్రకటిస్తారో వేచి చూద్దామని అన్నారు. ఇప్పటికే కేంద్రం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరుతున్నట్టు చెప్పారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే తమ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు రాజకీయపరమైన నిర్ణయం తీసుకుంటారని మంత్రి స్పష్టం చేశారు.

భాగస్వామ్య సదస్సులో


రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు

ఏపీ మానవ వనరుల మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, సూర్యప్రతినిధి : నగరంలో జరగనున్న మూడు రోజుల భాగస్వామ్య సదస్సు ద్వారా రాష్ట్రానికి సుమారు రూ. 3లక్షల కోట్ల పెట్టుబడులు రావచ్చునని ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి మీడియాతో మాట్లాడుతూ ప్రతి ప్రాజెక్టును మానిటరింగ్ చేసిన తర్వాతే ఎంవోయూ కుదుర్చుకుంటామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మూడు రోజులు పాటు విశాఖలోనే బస చేస్తారని ఆయన అన్నారు. విశాఖలో లూలూ గ్రూప్ నిర్మించే అతిపెద్ద కన్వెన్షన్ సెంటర్‌కు సీఎం భూమి పూజ చేస్తారని గంటా తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు కలెక్టర్ ప్రవీణ్, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ తదితరులు పాల్గొన్నారు.

110 మునిసిపాలిటీలలో మౌలికవసతుల కల్పనకు కృషి



విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్రంలో ఉన్న 110 మున్సిపాలిటీలలో రాబోయే 3 సంవత్సరాలలో 11 వేల కోట్ల రూపాయలతో మౌలికవసతులు కల్పించనున్నట్లు పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. గురువారం స్థానిక లయోలా కాలేజీ అవరణలో గల ఎగ్జిక్యూటివ్ క్లబ్‌లో రాష్ట్రంలో ఉన్న 110 మున్సిపాలిటీల మున్సిపల్ కమీషనర్లు, ఇంజనీర్లతో మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పి.నారాయణ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 110 మున్సిపాలిటీలలో కోటి 43 లక్షల మంది జనాభా నివసిస్తున్నారని వీరికి మంచి శానిటేషన్, మంచినీరు తదితరమైన వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మున్సిపల్ కమీషనర్లు మున్సిపాలిటీలలో విద్య, ఆరోగ్యం, శ్మశానాలు, పార్కుల్లో వసతులతోపాటు, కుక్కలు, పందులతో వచ్చే సమస్యలను పరిష్కరించాల్సి ఉందన్నారు. ఎల్.ఈ.డి లైట్లను సంవత్సరంలోపు పూర్తి చేయాలనే ప్రోసెస్‌ని ప్రారంభించినందుకు ప్రధానమంత్రి నుంచి ప్రశంసలు అందాయన్నారు. రాష్ట్రంలో ఉన్న 110 మున్సిపాలిటీలలో గ్రీనరీ, ప్లవరింగ్, పూర్తి చేయాలని కమీషర్లను ఆదేశించామన్నారు. అమరావతి రాజధానిలో గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి ఇబ్రహీంపట్నం వరకు 35 కిలోమీటర్ల గ్రీనరీ, ప్లవరింగ్ చాలా బాగా చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఉన్న హిందు శ్మశానాలు ఒక పార్కు వాతావరణంలో ఉండే విధంగా అభివృద్ధి చేయాలని తెలిపారు. మున్సిపల్ స్కూల్స్‌లో అన్ని మౌలిక వసతులు అధునాతన స్థాయిలో కల్పించి పిల్లలు చదుకుంటానికి వీలైన వాతావరణాన్ని కల్పించాలన్నారు.

మున్సిపాలిటీలలో ఉన్న 240 ముఖ్యమంత్రి కేంద్రాలలో అధునాతన వైద్య సౌకర్యాలు అందుబాటుల్లోకి తీసుకువచ్చామన్నారు. అన్ని మున్సిపాలిటీలలో హ్యాపి సండేతో ప్రజల ఆరోగ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమీక్షలో మున్సిపల్ వ్యవహారాల శాఖ సంచాలకులు కృష్ణ బాబు, స్వచ్ఛాంధ్రప్రదేశ్ ఎండీ మురళీధర్ రెడ్డి, మున్సిపల్ వ్యవహారాల శాఖ ఈఎన్‌సీ చంద్రయ్య, మెప్మా ఎండీ చిన తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నారా లోకేష్‌కు ఘన సత్కారం



విజయవాడ, సూర్య బ్యూరో : పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరులో బుడమేరు కాల్వపై వంతెన నిర్మాణ శంఖు స్థాపన కార్యక్రమానికి బయలుదేరి వెళుతూ విజయవాడ రూరల్ రామవరప్పాడు రింగ్ దగ్గర రైవస్ కాల్వపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ ప్రాంతంలో స్థానిక నాయకులు ఏర్పాటుచేసిన సత్కార కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రికి స్వాగతం పలికిన వారిలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు కొనకళ్ల నారాయణ, గన్నవరం శాసనసభ్యులు వల్లభనేని వంశీమోహన్, స్థానిక నాయకులు దేవినేని అవినాష్, దేవినేని చందూ తదితరులున్నారు. ఈ సందర్భంగా మంత్రి స్థానిక నాయకులను వంతెన నిర్మాణ కార్యక్రమం గురించి వాకబు చేసి అనుకున్న సమయానికి వంతెన నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

హైదరాబాద్‌లో ఉండి మాట్లాడే ఎపి ఎంపీలు ఆంధ్ర ద్రోహులు

విజయవాడ, సూర్య బ్యూరో : హైదరాబాద్‌లో ఉండి మాట్లాడే ఆంధ్రప్రదేశ్ ఎంపీలు ఆంధ్ర ద్రోహులని, వారికి సిగ్గుంటే ఆంధ్రప్రదేశ్‌లో నివాసం ఉంటూ రాజకీయాల గురించి మాట్లాడాలని బిజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి డిమాండ్ల చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశం బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఉంటూ రాష్ట్ర విభజన గురించి, రాష్ట్రాభివృద్ధి గురించి, కేంద్ర ప్రభుత్వ నిబద్ధతను ప్రశ్నించే ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు అప్రకటిత, స్వయం ప్రకటిత మేధావులు ఆంధ్రద్రోహులని పేర్కొన్నారు. ఎంపీలు గల్లా జయదేవ్, జె.సి.దివాకరరెడ్డి, మాగంటి మురళీమోహన్ హైదరాబాద్‌లో ఉంటూ రాష్ట్ర సమస్యలపై మాట్లాడటం సిగ్గుచేటన్నారు. వారికి సిగ్గుంటే హైదరాబాద్‌ను వదలి ఆంధ్రప్రదేశ్‌లో నివాసం ఉంటూ ఇక్కడి సమస్యలపై పోరాడాలన్నారు. తాతల కాలం నుంచి కాంగ్రెస్‌లో ఉండి ఇప్పుడు పార్టీ మారి ఎంపీ అయిన గల్లా జయదేవ్ వంటి వారు తెలుగుదేశం భాజపాల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌కు వారి కుటుంబం రాష్ట్రానికి ద్రోహం చేయడం నిజం కాదా అన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి పదేళ్లుగా అన్యాయం చేసినా పట్టిం చుకోని, ఇప్పుడు ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీలో ఉన్న మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్, సమైక్యాంధ్రనే కోరిన కమ్యూనిస్టులు ఏ అర్హతతో రాష్ట్ర విభజన గురించి మాట్లాడతారని ప్రశ్నించారు. ఒక ఛానల్‌లో చర్చిస్తుండగా భాజపా కార్యకర్తలు తనపై దాడిచేసారని ఆరోపిస్తూ పధాని మోదీని, భాజపా నాయకులు, కార్యకర్తలను చెప్పులతో కొట్టాలని ప్రకటించిన సినీనటుడు శివాజీ వ్యాఖ్యలను బిజేవైఎం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. శివాజీపై ఎవరూ దాడిచేయలేదని, ప్రధానిని విమర్శిస్తుంటే స్థానికులే అభ్యంతరం వ్యక్తం చేశారని చెప్పారు. ప్రచారం కోసం శివాజీ ఇలాంటి తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారని అతన్ని క్షమించి వదిలేయాలని భాజపా కార్యకర్తలను కోరారు.



స్వయం ప్రకటిత మేధావి చలసాని శ్రీనివాస్‌వంటి కొందరు ప్రాంతీయ తత్వాన్ని రగిల్చి దేశాన్ని ముక్కలు చేయాలని చూస్తున్నారని వారివి రెండురోజుల ప్రదర్శనలే అన్నారు. రాష్ట్ర అభివృద్ధిపై తాము ఎవ్వరైనా, ఎక్కడైనా చర్చకు సిద్ధంగా ఉన్నామని పార్టీలకు సవాల్ విసిరారు. ఈ సమావేశంలో భాజపా రాష్ట్ర మీడియా ఇంఛార్జీ పి.దిలీప్, పీయూష్ దేశాయ్, బిజేవైఎం జిల్లా ఇన్‌ఛార్జి వెంకట కృష్ణారెడ్డి, నగర అధ్యక్షులు రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

23న 'ఆంధ్రుల ఆత్మగౌరవ దీక్ష' : రఘువీరా



విజయవాడ, సూర్య బ్యూరో : ఏపికి ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని, మన హక్కుల సాధన కోసం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 23వ తేదీన ఉదయం 10.30 గంటలకు నెల్లూరులో జరిగే "ఆంధ్రుల ఆత్మగౌరవ దీక్ష"లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ ఎన్. రఘువీరారెడ్డి పాల్గొంటారని ఏపిసిసి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. అదే విధంగా మధ్యాహ్నం ప్రకాశం జిల్లా మార్కపురంలో 23వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటలకు జరిగే "ఆంధ్రుల ఆత్మ గౌరవ దీక్ష"లో ఎన్.రఘువీరారెడ్డి పాల్గొంటారని తెలిపారు. రాజకీయాలకు, పార్టీలకు, వర్గాలకు అతీతంగా అందరం కలిసి మన హక్కులను సాధించుకుందామని, ఆత్మగౌరవాన్ని కాపాడుకుందామని అన్నారు. ప్రకాశం జిల్లా మార్కపురం, నెల్లూరులలో జరిగే "ఆంధ్రుల ఆత్మగౌరవ దీక్ష"లో ఏపిసిసి సీనియర్ నాయకులు, మాజీ కేంద్ర, రాష్ట్ర మంత్రులు పాల్గొంటారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు ఈ దీక్షను విజయవంతం చేయాలని రఘువీరారెడ్డి పిలువు నిచ్చారు.

'6న చలో ఢిల్లీ' ఎపి ప్రజా నాట్యమండలి



విజయవాడ, సూర్య బ్యూరో : ప్రత్యేక హోదా 5 కోట్ల మంది ఆంధ్రుల గుండె చప్పుడని, హోదా సాధనే లక్ష్యంగా తాడో పేడో తేల్చుకునేందుకు మార్చి 6న చేపట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, ఉద్యోగ, కార్మి కులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ నగర కార్యదర్శి దోనెపూడి శంకర్ పిలువునిచ్చారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలను అమలు చేయాలని కోరుతూ గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి, విజయవాడ నగర శాఖ ఆధ్వర్యంలో ప్రజా కళాకారుల వినూత్న నిరసన జరిగింది. ప్రజానాట్య మండలి నగర అధ్యక్షకార్యదర్శులు ఎస్‌కె.నజీర్, కె.వి. భాస్కరరావు ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు వేషదారణలతో ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అంటూ వేసిన స్కిట్ చూపరులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా దోనేపూడి శంకర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో కదలిక తెచ్చే శక్తి కొన్ని వందల ఉపన్యాసాల కన్నా ఒక్క దృశ్యరూపానికే ఉంటుందన్నారు. గడిచిన మూడు న్నరేళ్ళుగా బిజెపి ప్రభుత్వం మోసగిస్తున్న తీరుపట్ల రాష్ట్ర ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, ఇప్పటికైనా నరేంద్ర మోడీ హోదా ఇవ్వకుంటే ఆంధ్ర ప్రజల ఆగ్రహా వేశాలను చవిచూడక తప్పదన్నారు. సీఎం చంద్రబాబు మెతక వైఖరిని వీడి ఎంపిలు, కేంద్రమంత్రులతో రాజీనామాలు చేయించి, అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్ళాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చంద్రానాయక్, నాయకులు గొల్లపల్లి జానీ, కుర్రా శివకుమార్, తూనం వీరయ్య, కె. ఆనందరావు, బొక్కా ప్రభాకర్, ఎ.వి. రమణ జి, డి. సూరిబాబు, కెఆర్.ఆంజనేయులు, వెంకట్రావు, ఎన్.లక్ష్మీ నారాయణ, సీహెచ్. గురవయ్య, టి.పెదవెంకటేశ్వర్లు, ఎస్‌కె.ఆరీఫ్, షేక్ సుభాని, అజాద్‌లు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద నిరంతర నిఘా

రక్షణగా పోలీసు శాఖ సహకారం




విజయవాడ, సూర్య బ్యూరో : అవుట్ సోర్సింగ్ సిబ్బంది సమ్మె కారణంగా రాష్ట్రంలో అత్యవసర సేవలకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలుగకుండా ముందస్తు చర్యలన్నింటినీ తీసుకోవాలని ఎపీ ట్రాన్స్‌కో సీఎండీ కె. విజయానంద్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం విద్యుత్ సౌధలో ఎపి ట్రాన్స్‌కో జెఎండీలు, దినేష్ పరుచూరి, పి.ఉమాపతిలతో కలిసి రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై ఎస్ఈలు, సీఈలతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కారణంగా అత్యవసర సేవలకు విఘాతం కలుగకుండా ముందస్తుగా అన్ని చర్యలు తీసుకున్నారు. విద్యుత్ శాఖలో పనిచేసే సిబ్బంది 24 గంటలపాటు విధి నిర్వహణలో వుండేలా చూడటమే కాకుండా విద్యుత్ సరఫరాను సంబంధిత ఎస్ఈలు స్వయంగా పర్యవేక్షించాలని, ఎక్కడైనా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే సంబంధిత ఎస్ఈలే బాధ్యత వహించాల్సి వుంటుందని విజయానంద్ హెచ్చరించారు. సమ్మె నేపథ్యంలో రాష్ట్రంలోని విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలతోపాటు సబ్‌స్టేషన్ల వద్ద పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేసేందుకు కంట్రోల్‌రూంను ఏర్పాటుచేశామని, ఈ కంట్రోల్ రూ. 24 గంటలపాటు పనిచేస్తుందని సీఎండీ తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలతోపాటు సబ్‌స్టేషన్ల వద్ద పోలీసు శాఖ సహకారంతో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అత్యవసర సేవల విభాగంలో సమ్మెలు నిషేధమనే విషయం అందరికీ తెలిసినా, అవుట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించినప్పటికీ అవుట్ సోర్సింగ్ సిబ్బంది సమ్మెకు వెళ్లడం సరైంది కాదన్నారు. ప్రజలకు, విద్యుత్ వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తకుండా వుండేందుకుగాను పాత వారి స్థానంలో అర్హులైన కొత్త సిబ్బందిని అవుట్ సోర్సింగ్ ఏజన్సీల ద్వారా తక్షణం నియమించుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖతోపాటు ప్రైవేటు సెక్యూరిటీని కూడా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో ఎపీ ట్రాన్స్‌కో ప్రాజెక్ట్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం, అడిషనల్ సెక్రటరీ సత్యవాణి, సీఈ ట్రాన్స్‌మిషన్ సుధారాణి, సీఈ ఎస్ఎల్‌డీసి కాంచన్‌బాబు, ఎస్ఈ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ న్యాయవాదుల అరెస్టులను ఖండించిన సిపిఐ రామకృష్ణ



విజయవాడ, సూర్యబ్యూరో : అనంతపురం జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా తమ సమస్యలను విన్నవించేందుకు సిద్ధమైన రాయలసీమ న్యాయవాదులను అరెస్టులు చేసి, నిర్భంధించడం దుర్మార్గమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ నేడొక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలని, విభజన హామీలను అమలు చేయాలని కోరుతూ గత నెల రోజులుగా న్యాయవాదులు ఆందోళన చేస్తున్నారన్నారు. పెనుగొండలో సీఎం పర్యటించనున్న సందర్భంగా న్యాయవాదుల జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు తమ డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకువెళ్ళేందుకు ప్రయత్నించగా పోలీసులు అక్రమంగా ముందస్తు అరెస్టులు చేసి నిర్భంధించారన్నారు. ఇది అమానుషమైన చర్య. న్యాయవాదుల జెఎసి నేతలు రాజారెడ్డి, రామ్‌కుమార్, హరనాథరెడ్డి, ప్రసాద్, బాలకృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు భరత్‌భూషణ్‌రెడ్డి, నారాయణరెడ్డి, వెంకట్రాముడులను అరెస్టుచేసి పలు పోలీస్ స్టేషన్లకు తిప్పి నిరంకుశంగా వ్యవహరించడం తీవ్ర గర్హనీయమన్నారు. తక్షణమే అరెస్టు చేసిన న్యాయవాదులను విడుదల చేయాలని, న్యాయవాదుల కోర్కెలను చర్చలద్వారా పరిష్కరించేందుకు చర్యలు చేపట్ట వలసినదిగా డిమాండ్ చేస్తున్నామన్నారు.

చంద్రబాబును కలిసిన వీఆర్‌ఏ సంఘ ప్రతినిధులు




వెలగపూడి, సూర్య ప్రతినిధి : తమ వేతనం రూ. 300 పెంచిన సందర్భంగా గురువారం ఉండవల్లి లోని నివాసంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును వీఆర్ ఏ సంఘాల ప్రతినిధులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

మార్చి 27 నుంచి కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు



తిరుపతి, సూర్య ప్రతినిధి : టిటిడి అనుబంధ ఆలయమైన చంద్రగిరిలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 27 నుండి ఏప్రిల్ 4 వరకు వైభవంగా జరగనున్నాయి. అందులో భాగంగా మార్చి 26న సాయంత్రం 6 గంటలకు అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. మార్చి 27వ తేదీ ఉదయం 5నుండి 6గంటల వరకు మూలవర్లకు అభిషేకం, ఉదయం 6.30 నుండి 7.30 వరకు ఉత్సవర్లకు అభిషేకం, ఉదయం 8 నుండి 9గంటల వరకు ధ్వజారోహణం నిర్వహిస్తారు. కాగా సాయంత్రం 6నుండి 7గంటల వరకు ఊంజల్‌సేవ వైభవంగా జరుగనుంది. మార్చి 30న ఉదయం 5గంటల నుండి 6 గంటల వరకు మూలవర్లకు అభిషేకం, రాత్రి 7నుండి 8 గంటల వరకు శ్రీ కోదండరామస్వామివారు హనుమంత వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఏప్రిల్ 1న సాయంత్రం 5 నుండి 7గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణోత్సవం, రాత్రి 8 నుండి 9గంటల వరకు గరుడ వాహనంపై స్వామివారు ఊరేగుతూ భక్తులను కటాక్షించనున్నారు. ఏప్రిల్ 3వ తేదీ ఉదయం 6.30 నుండి 7.30 గంటల వరకు ఉత్సవర్లకు అభిషేకం, సాయంత్రం 6నుండి 7గంటల వరకు ఊంజల్‌జేవ నిర్వహిస్తారు. ఏప్రిల్ 4న ఉదయం 9 నుండి 10 గంటల వరకు వసంతోత్సవం, ఉదయం 10.30 నుండి 11.45 గంటల వరకు చక్రస్నానం వైభవంగా నిర్వహించనున్నారు. రాత్రి 8గంటలకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఏప్రిల్ 5వ తేదీ సాయంత్రం 5 నుండి 7 గంటల వరకు శ్రీ రామపట్టాభిషేకం వైభవంగా నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో మార్చి 28, 29, 31, ఏప్రిల్ 2వ తేదీలలో సాయంత్రం 6 నుండి 7గంటల వరకు స్వామి, అమ్మవార్లకు ఊంజలసేవ వైభవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో హరికథలు, భజనలు, సంగీత కచేరీలు నిర్వహించనున్నారు.

ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ. కోటి విరాళం



తిరుమల, సూర్య ప్రతినిధి : టిటిడి శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు గురువారం ఉదయం రూ. కోటి విరాళంగా అందింది. మలేషియాకు చెందిన ప్రవాస భారతీయుడు కెవిన్ సుగుమారన్ విరాళం చెక్కును తిరుపతిలోని టిటిడి తిరుమల జెఈవో కె.ఎస్. శ్రీనివాస రాజు నివాసగృహంలో ఆయనకు అందజేశారు.

గవర్నర్ నరసింహన్‌ను కలిసిన మంత్రి కళా



హైదరాబాద్, సూర్య ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ టీడీపీ అధ్యక్షుడు, విద్యుత్ శాఖ మంత్రి కళా వెంకట్రావు గురువారం హైదరాబాద్ రాజ్‌భవన్‌లో ఉమ్మడి రాష్ట్ర గవర్నర్ కళా వెంకట్రావును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ఈ సందర్భంగా గవర్నర్‌తో ఆయన చర్చించారు.

సూర్య

కలర్స్
LIFE IS A RAINBOW
features@
హైదరాబాద్
శుక్రవారం
23 ఫిబ్రవరి 2018

65 వసంతాల శ్రీకాకుళం



ఆంధ్రావని ఆభరణం, కళింగ సీమ కంఠాభరణం శ్రీకాకుళం జిల్లా అరవై ఐదేళ్ల జిల్లా ప్రాభవ వైభవం తెలిపేలా ప్రతిష్ఠాత్మక సిక్కోలు సంబరాలు నేడు అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. జిల్లా సంస్కృతి సంప్రదాయాలను కళాకారులు, కళారూపాలతో శోభాయాత్ర, శాస్త్రీయ, జానపద నృత్యం, వివిధ జానపద కళారూపాలలో ఈ సంబరాల సందర్భంగా ప్రదర్శించనున్నారు. శ్రీకాకుళం జిల్లా ఏర్పడి 65 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా జిల్లా విశిష్టత భావితరాలకు తెలియజేయడానికి ఈ సంబరాలు దోహదపడతాయనటంలో సందేహం లేదు. నిజానికి ఉత్తరాంధ్ర అంటేనే ప్రశాంతతకు మారుపేరు. ఇక్కడి ప్రజలు పల్లకీల్లో ఊరేగాలని ఉవ్విళ్లూరారు. వాళ్ల ఆలోచన ఒక్కటే.. పంటలు బాగా పండాలి.. పిల్లలు బాగా చదువుకోవాలి. ఊరంతా పచ్చగా ఉండాలి. అందుకోసం ఎంతైనా కష్టపడతారు. వెనుకబడిన జిల్లాగా పేరున్నా ఎక్కడా రాజీ పడని మనస్థత్వంతో ముందుకు సాగిపోవటంలో ముందుండే కవులు, కళాకారులు, సినీ నటులు రాజకీయ ప్రముఖులు ఈ జిల్లాకు సొంతం. అన్నింటా ఆత్మస్థైర్యంతో ఎదుగుతున్న శ్రీకాకుళం జిల్లాపై ప్రత్యేక కథనం.



సుదీర్ఘ సముద్రతీరం.. అపారమైన ప్రకృతి వనరులు... కోట్ల రూపాయల విలువైన గ్రానైట్ సంపద.. క్రీస్తు పూర్వంనాటి ఘనమైన చరిత్ర.. అతి ప్రాచీన... అత్యంత అరుదైన దేవాలయాలు... బౌద్ధారామ క్షేత్రాలు.. ఇదీ శ్రీకాకుళం జిల్లా స్వరూపం. ఇదో అందమైన పూటీ... పేదల పూటీ..వేసవిలోనూ చల్ల దనం చూపించే జిల్లా ఇది. వంశధార, నాగా వళి, మహేంద్రతనయ, బహుదా నదుల సాగర సంగమ ప్రదేశాలు మనసును పరవ శింప చేస్తాయి. మరో కోనసీమను తలపించే ఉద్దానం. నిజంగా స్వర్గ ధామమే. శాలిహుండం, కళిం గపట్నం, దంతవరపు కోట ఆ నాటి కళింగ ప్రజల శాంతికాముకత్వానికి ప్రతీకలు. ఇక్కడి సూర్యదేవాలయం, శ్రీకూర్మం లోని శ్రీకూర్మనాథుడి ఆలయం, దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీముఖలింగేశ్వర, మధుకేశ్వర దేవాలయాలు, ఒకనాడు పాండవులు నివసించిన తూర్పు కనుమల్లోనే ఎత్తైన శిఖరాలుగా పేరు గాంచిన మహేంద్రగిరులు... విదేశీ విహంగాలకు ఆటపట్టయిన తేలినీలాపురం, తేలుకుంచి, ప్రాచీన కాలంలో ఓడరేవులుగా విలసిల్లిన కళిం గపట్నం, బారువలు శ్రీకాకుళం జిల్లాలోని విభిన్న కోణాలను స్పృశిస్తాయి.

1950లో జిల్లాలు ఏర్పడనంత వరకు ఈ ప్రాంతాన్ని కళింగ ప్రాంతంగా వ్యవహరించేవారు. దండి రాసిన దశకుమార చరిత్రలో కళింగ దేశం, కళింగనగరంగా పేర్కొన్నారు. మార్కండేయ పురాణం, వాయు పురా ణం, కాళిదాసు రఘువంశంలో కూడా కళింగం ఉనికిని ప్రస్తావన ఉంది. కళింగ ప్రాంతాన్ని గురించి శ్రీ ముఖలింగంలో లభించిన శాసనాలు, శక్తివర్మ రాగోలు శాసనాల పరంగా పరికిస్తే జిల్లా అతిప్రాచీనమైన దని అర్థమవుతుంది. ఈ ప్రాంతంలో క్రీ.పూ. నాల్గవ శతాబ్దం నాటికే కళింగ రాజ్యం కటక్ నుంచి పిఠాపురం వరకు వ్యాపించి ఉంది. అప్పటి నుంచి 15వ శతాబ్దం వరకు అనేక మంది రాజులు, దండయాత్రలు జరిపి తమ తమ రాజ్యాలను స్థాపించారు. క్రీ.పూ. 467 నుంచి 336 వరకు మౌర్యులు ఈ ప్రాంతాన్ని పరిపాలించారు. కళింగ దేశంపై దాడి చేసిన అశోకుడు క్రీ.పూ. 225లో పశ్చాత్తాపం పొంది బౌద్ధమతాన్ని ఈ ప్రాంతంలోనే స్వీకరించాడు. గంగరాజుల పాలనలో బౌద్ధ, జైన మతాల ప్రాబల్యం ఎక్కువగా ఉండేది. జిల్లాలో ఈ మతాలకు చెందిన చారిత్రక ప్రదేశాలు శాలిహుండం, కళింగపట్నం, మహేంద్రగిరి, దంతవరపు కోట, సంగమయ్యకొండ ప్రదేశాలున్నాయి.

మౌర్య సామ్రాజ్యం పతనం తర్వాత క్రీ.శ. 183లో భార వేలుడు ముఖలింగం రాజధానిగా కళింగ రాజ్యాన్ని స్థాపించా డు. 7వ శతాబ్దం వచ్చినంత వరకు కళింగ రాజధాని ముఖలింగంగానే పరిగణింప బడింది. భారవేలుని తరువాత ఆంధ్ర చక్రవర్తులైన శాతవాహనులు, కళింగదేశాన్ని జయించారు. శాతవాహనుల తరువాత కళింగ రాజ్యం విచ్ఛిన్న మై చిన్న చిన్న రాజ్యాలుగా మారాయి. క్రీ.శ. 343లో సముద్ర గుప్తుడు దండెత్తిన నాటికి కళింగదేశాన్ని నలుగురు రాజులు పరిపాలిస్తున్నారు. శాలంకాయనుల ధాటికి తాళ లేక సింగుపురానికి ఆ తర్వాత టెక్కలి వద్ద ఉన్న వర్ధమానపురానికి అక్కడ నుంచి పొందూరు వద్ద నున్న సిరిపురానికి రాజధానులను మార్చుకున్నారు. క్రీ.శ.485లో విష్ణుకుండినులు దక్షిణ కళింగాన్ని జయించారు. క్రీ.శ. 497లో గంగ వంశం వారు దంతపురాన్ని రాజధానిగా చేసుకుని పరిపాలించారు. క్రీ.శ. 1434లో ప్రతాపరుద్ర గజపతి పరిపాలనకు వచ్చినంత వరకు గంగరాజులే పరిపాలించారు. ముఖ లింగం రాజధానిని కటకానికి రాజధానిని మార్చడంతో శ్రీముఖలింగం, నగరికటకం అద్భుత నగరాలుగా విరాజిల్లేవి. శ్రీముఖలింగ ఆలయాలు వీరు నిర్మించినవే. ఆనాటి సామాజిక జీవన స్థితిగతులు ఇక్కడి శిల్పాల్లో కనిపిస్తాయి. గంగ వంశానికి చెందిన 50 మంది రాజులు పరిపాలించినట్టు చరిత్రకారులు గుర్తించారు. ఈ వంశంలో చివరివాడు భానుదేవుడు. గంగ వంశ పతనంతో ఆంధ్రదేశం మూడు భాగాలుగా విడిపోయింది. ఉత్తర కళింగాన్ని, క్రీ.శ.1344లో పాలించిన కపిలేశ్వర గజపతికి కటకం రాజధానిగా మారింది. ప్రతాపరుద్రుని కాలంలో శ్రీకృష్ణ దేవరాయులు కళింగ సామ్రా జ్యం హస్తగతం చేసుకున్నాడు. నేటి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు ఆ నందపురంలోనే ఉండేవి. పర్లాకిమిడి రాజులు ఈ కాలంలో శ్రీకాకుళం జిల్లాలోని టెక్కలి, మందస, నరసన్నపేట ప్రాంతాలను ఆక్రమించగా. జలంతరకోట, ఇచ్ఛాపురం, సోంపేట ప్రాంతాలు పాత్రునుల ఆధీనంలో ఉండిపోగా శ్రీకాకుళం, బొంతలకోడూరు ప్రాంతం మహ్మదీయ ప్రాబల్యంలోకి వెళ్లిపోయాయి. పాలకొండ, వీరఘట్టాం కొత్త రాజ్యాలుగా అవతరించగా స్థానిక రాజుల మధ్య విభేదాలను ఆసరాగా చేసుకొని విజయనగరరాజు విజయరామరాజు విక్రమ దేవునికి అండ గా నిలిచి సాలూరు, కురుపాం, తదితర రాజ్యాలు పొందినట్లుగా చరిత్ర ద్వారా తెలుస్తోంది. నిజాం మరణా నంతరం వారసత్వం అంతఃకలహాల్లో సలాబత్సింగ్ ఫ్రెంచ్ సేనాని బుస్సీ సహాయం కోరగా శ్రీకాకుళం సర్కార్ నుంచి కొండపల్లి సర్కార్ వరకు నాలుగుసర్కారులను ఫ్రెంచి వారు తమ సైనిక ఖర్చుల కింద రాయించుకున్నారు. క్రీ.శ.1754లో చికాకోల్ సుబా ఫ్రెంచివారి ఆధీనంలో ఉండగా ఆనందగజపతి వారితో చేతులు కలిపాడు. క్రీ.శ.1760లో ఆనంద గజపతి చనిపోగా 1766లో ఈస్టిండియా పాలన ప్రారంభమైంది. అప్పటికి పాలకొండ, టెక్కలి మొదలైన జమిందారీలు ఉన్నాయి. క్రీ.శ.1801 నుంచి కలెక్టర్ల నియా మకంతో పూర్తి స్థాయిలో పాలన అందుకున్నారు. గిరిజన తెగలకు చెందిన పాలకొండ, మేరంగి, కురుపాం, మొండెంఖల్లలో జమీందార్ల దోపిడీ ఎక్కువైంది. జమిందార్ల వ్యతిరేక పోరా టానికి 1940లో పలాసలో జరిగిన అఖిల భారత రైతు మహాసభ స్ఫూర్తినిచ్చింది. మందసలో జరిగిన రైతాంగ పోరాటంలో శానుమాను గున్నమ్మ వీరమరణం పొందింది. క్రీ.శ.1948లో జమిందారీలను రద్దు సంస్థానాలన్నీ కలిపి విశాఖపట్నం అతి పెద్ద జిల్లాగా ఏర్పడగా పరిపాలనా పరమైన చిక్కులు తొల గించు కునేందుకు 1950 లో శ్రీకాకుళం ఏర్పడింది. శ్రీకా కుళం షేక్అహ్మద్ కలెక్టర్‌గా నియమితులయ్యారు.

విరసిల్లిన బౌద్ధం

గౌతమి బుద్ధుడు క్రీ.పూ. 483లో మరణించిన తర్వాత అంత్యక్రియలు జరిపించి ఆయన శరీర అవశేషాలను వివిధ ప్రాం తాలకు తీసుకుపోయారు. బుద్ధుని నోటిలోని ఒక దంతాన్ని ఖేమరుసి అనే వ్యక్తి తీసుకు వచ్చి కళింగరాజు బ్రహ్మదత్తుని కాలంలో నరేంద్రపురం కోటలో పదిలపర్చాడు. క్రమంగా ఇక్క డ ఒక స్థూపం కూడా నిర్మితమై ఎన్నో పూజలందుకుంది. ఇదే కాల క్రమంలో దంతకోట, దంతపురంగామారిందని చెబుతారు.

గాంధీ పర్యటన

రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యంపై అహింసే ఆయుధంగా ఎదురొడ్డి పోరాడిన స్వాతంత్ర్య ప్రదాత మహాత్మా గాంధీ మూడు రోజు ల పాటు శ్రీకాకుళం జిల్లాలో పర్యటించారు. స్వాతంత్ర్య పోరాటం కీలక దశకు చేరుకున్న కాలంలోనే పోరాటం తీరు తెన్నులు తెలుసుకొనేందుకు గాంధీ శ్రీకాకుళంలో పర్యటించారు. క్రీ.శ.1927 డిసెంబరు 2 నుంచి మూడు రోజుల పాటు ఇక్కడ గడిపారు. పర్యటన తొలి రోజు పాలకొండ రోడ్డులోని ఎంబా డ హనుమంతరావు ఇంటిలో బస చేశారు. ప్రస్తుతం ఈ ఇంటిని గాంధీజీ బస చిహ్నంగానే ఉంచేశారు. ఇక్కడ గాంధీ ఉద్యమ సహచరులతో చర్చించడం, పోరాటంలో పాల్గొంటున్న నాయకులు, యువకుల గురించి ఆరా తీయటం చేశారు. శ్రీకాకుళం జిల్లాలో ఖాదీ పరిశ్రమ అభివృద్ధి తీరు తెన్నులు కూడా అడిగి తెలుసుకొన్నారు. ఇక్కడ నేసిన ఖద్దరు పరిశీలించి నేత కార్మికులను ప్రశంసించారు. అదే రోజు స్థానిక పురపా లక మైదానంలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిం చారు. దేశ సార్వభౌమాధికారం కోసం జరుగుతున్న పోరాటాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లడానికి వీలుగా భూరి విరాళాలు ఇవ్వాలని గాంధీజీ ఇచ్చిన పిలుపునకు అన్ని వర్గాల వారు పెద్ద ఎత్తున స్పందించారు. ప్రజా స్పందన గమనించిన గాంధీ వారిని అభినందిం చారు.



పొందూరు ఖాదీ

కొన్ని వందల ఏళ్లపాటు పొందూరు ఖాదీ అసంఘటిత రంగంలో ఉండేది. క్రీ.శ. 1949 లో సంఘటిత రంగంలోకి అడుగిడింది. అదే ఏడాది ఏప్రిల్ 1న ఆంధ్ర సన్నఖాదీ కార్మికాభివృద్ధి సంఘంగా అవతరించింది. క్రీ.శ. 1955 అక్టోబరు 13న ఈ సంఘం భవనానికి సర్వోదయ నాయకుడు ఆచార్య వినోబాభావే శంకుస్థాపన చేశారు. దేశంలో అత్యున్నత ప్రమాణాలు గల సన్నఖాదీ (100వ కౌంటు) కేవలం శ్రీకాకుళం జిల్లాలో మాత్రమే తయారు కావడం విశేషం.



కలం వీరుల కన్నభూమి


శ్రీకాకుళం జిల్లా ఎంద రో విరామమెరుగని కలం వీరులకు జన్మనిచ్చి పునీతమైంది. ఉత్తర విశాఖ జిల్లా ఆవిర్భావానికి ముందు, తరువాత ఎందరెందరో పాత్రికేయులు జాతీయస్థాయిలో శ్రీకాకుళం జిల్లా కీర్తిపతా కాన్ని ఎగురవేశారు. ఈ జిల్లాలో నాగావళి ప్రాంతంలో జన్మించిన ఆచంట వెంకట సౌఖ్యాయన శర్మ తెలుగు పత్రికా రంగానికి శ్రీకారం చుట్టారు. ఆయనక్రీ.శ. క్రీ.శ.1881లో సుజాత ప్రమోదిని అనే పత్రికను క్రీ.శ.1903లో కల్పలత అనే పత్రికను నెలకొల్పారు. సి.వె.చింతామణిగా భారత పత్రికా రంగంలో సుప్రసిద్ధుడెన చిర్రావూరి యజ్ఞేశ్వర చింతామణి 1900లో విజయనగరం నుంచి వెలువడే తెలుగు హార్ప్ అనే పత్రికను నిర్వహించారు. క్రీ.శ.1904లో రాజమండ్రి నుంచి వెలువడిన ఆంధ్రకేసరి పత్రికా సంపాదకులు డాక్టర్ చిలకూరి నారాయణరావు శ్రీకాకుళం జిల్లా వారే. వ్యవహార భాషోద్యమ పిడుగు గిడుగు వెంక ట రామమూర్తి తెలుగు పత్రికను ఏడాది పాటే నడిపినా దానిని వ్యవహారిక భాషోద్యమ దీపికగా మలిచారు. శ్రీముఖలింగం ఆలయ శాసనాలను వెలుగులోకి తెచ్చిన శాసన పరిశోధకునిగా రామ్మూర్తి పంతులు చరితా ర్థుడు. ఆయన కుమారుడు గిడు గు సీతాపతి క్రీ.శ.1940లో భారతి పత్రిక ను సంపాదకునిగా పనిచేశారు. ఆధునిక జర్నలిజానికి బాటలు వేసిన తాపీ ధర్మారావు స్వస్థలం బరంపురం. ఈయన బరంపురం నుంచే కాగడా, ప్రజామిత్ర పత్రికకు సంపాదక బాధ్యతలు నిర్వహించారు.



తెలుగు పత్రికా రంగంలోనే సుప్రసిద్ధుడే కాక తెలుగు సంస్కృతీ వికాసా నికి ప్రమా ణిక గ్రంథాలు రాసిన వ్యక్తిగా చిరస్మరణీయుడు. ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు వుల్లెపు శ్యామసుందర రావు, ప్రజావాణి పత్రికను నడిపారు. న్యాపతి నారాయణమూర్తి ఆంధ్రవాణి కళింగ పత్రి కలకు సంపాదకత్వం వహించారు. భారతి పత్రికలలోనూ క్రీ.శ. 1936లో మద్రావు వచ్చి వాహిని పత్రికలో బాధ్యతలు నిర్వహించారు. ఆంధ్ర ప్రభ పత్రికకు ఆయన తొలి సంపాదకుడు. చివరి రోజుల్లో విజయప్రభ పత్రికను, జై భారత్ పత్రికను నిర్వహించారు. మాకొద్దీ తెల్ల దొరతనం అన్న స్వతంత్ర్య సమరయోధుడు, సాహితీ ఉద్యమకర్త గరిమెళ్ళ సత్యనారాయణ కూడా ఈజిల్లావాసే. 162 పదాలతో మాకొద్దీ తెల్లదొర తనం అనే పాటను రాశారు. ఈయన క్రీ.శ. 1993లో గృహలక్ష్మి పత్రిక సంపాదకునిగా ఆచార్య రంగా ఆధ్వర్యంలోని వాహిని పత్రికకు సహాయ సంపాదకునిగా, ఆంధ్రవాణి పత్రికకు కొన్నేళ్ళు సంపాదకునిగా బాధ్యతలు వహించారు.

ధీరుడు కోడి..

స్పెయిన్, రోమ్, చెనా దేశాల్లో సన్మానాలు.. కలకత్తా, కటక్, మైసూర్, బొంబాయి పట్టణాల్లో సత్కారాలు.. కలియుగ భీముడు, జగదేకమల్లుడు, ఇండియన్ హెర్క్యులస్, మల్ల మహామార్తాండ... ఇలా ఎన్నో బిరుదులు, ఎన్నెన్నో బంగారు పతకాలు, భారతదేశ పౌరుషానికి, సాహసానికి మూడుదశాబ్దాలపాటు ఏకైక ప్రతినిధి కోడి రామ్మూర్తినాయుడు ఈ జిల్లాలోని వీరఘట్టం వాసి కావటం గమనార్హం. వెయిట్ లిఫ్టింగ్ లో విజేతలుగా నిలచిన కరణం మల్లీశ్వరి, పూజారి శైలజ తదితరులు శ్రీకాకుళం జిల్లా వాసులే.



సూర్య సినిమా

తెలుగు తెరపై ఇంతవరకు రాని సరికొత్త కథాంశంతో



బెల్లంకొండ శ్రీనివాస్ కథానాయకుడిగా శ్రీనివాస్ దర్శకత్వంలో రొమాంటిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కనున్న చిత్రం ప్రారంభోత్సవం రామానాయుడు స్టూడియోలో జరిగింది. వంశధార క్రియేషన్స్ పతాకంపై రూపొందుతున్న ఈ చిత్రాన్ని నవీన్ శొంటినేని (నాని) నిర్మిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సి.కళ్యాణ్, కె.ఎస్.రామారావు, ఎం.ఎస్.రాజు, అభిషేక్, శ్రీవాస్, బి.గోపాల్, ఎస్.గోపాల్ రెడ్డి, జీవన్ రెడ్డి (ఎం.ఎల్.ఏ), మహేందర్ రెడ్డి, జెమిని కిరణ్, బెల్లంకొండ సురేష్, రాజ్ కందుకూరి, మధుర శ్రీధర్, డాలీ తదితరులు పాల్గొన్నారు. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ దర్శకులు వి.వి.వినాయక్ క్లాప్ కొట్టగా.. తెలంగాణా ఎఫ్.డి.సి ఛైర్మన్ రామ్మోహన్రావు గౌరవ దర్శకత్వం వహించారు. గురజాల ఎమ్మెల్యే యరపతనేని శ్రీనివాసరావు–దర్శకులు శ్రీవాస్ కలిసి కెమెరా స్విచ్చాన్ చేశారు. జీవన్ రెడ్డి (ఎమ్మెల్యే)–మహేందర్ రెడ్డి కలిసి స్క్రిప్ట్ చిత్ర బృందానికి అందించారు. నిర్మాత నవీన్ శొంటినేని మాట్లాడుతూ.. 'ఈ సినిమా చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. ప్రారంభోత్సవ వేడుకకు విచ్చేసి మమ్మల్ని ఆశీర్వదించివారందరికీ కృతజ్ఞతలు" అన్నారు. బెల్లంకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ.. 'ఇంతవరకూ నా కెరీర్‌లో మాత్రమే కాదు.. అసలు తెలుగు చిత్రసీమలో ఎవ్వరూ చూడని సరికొత్త పాయింట్‌తో ఈ సినిమా తెరకెక్కనుంది' అన్నారు. దర్శకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ.. 'రెగ్యులర్ షూటింగ్ మార్చి 2వ తారీఖు నుంచి మొదలవ్వనుంది. ఈ చిత్రంలో బెల్లంకొండ శ్రీనివాస్ సరసన ఇద్దరు స్టార్ హీరోయిన్స్ నటించనున్నారు. వాళ్లెవరన్నది త్వరలోనే తెలియజేస్తాం' అన్నారు. ఈ చిత్రానికి ప్రొడక్షన్ కంట్రోలర్: గణేశుని వెంకటేశ్వర్రావు, కో–డైరెక్టర్: కె.వుల్లారావు, ఫైట్స్: స్టన్ శివ–వెంకట్, మాటలు: కేశవ్ పప్పల, ఎడిటర్: ఛోటా కె.ప్రసాద్, ఆర్ట్: చిన్నా, సంగీతం: తమన్.ఎస్, ఛాయాగ్రహణం: ఛోటా కె.నాయుడు!





ఒప్పందం కుదిరింది

ఏప్రిల్ 20న భరత్ అనే నేను - మే 4న నా పేరు సూర్య

ఏప్రిల్ 26నే 'భరత్ అనే నేను', 'నా పేరు సూర్య' విడుదలవుతున్నట్లు మీడియాలో వార్తలు వచ్చిన నేపథ్యంలో తెలుగు సినీ రంగానికి చెందిన కొందరు ప్రముఖులు దిల్‌రాజు, కె.ఎల్. నారాయణ, నాగబాబు సమక్షంలో ఈ రెండు చిత్రాల నిర్మాతలు ప్రత్యక్షంగా సమావేశం అయ్యారు. రెండు భారీ చిత్రాలు ఒక రోజు విడుదలవడం ఇండస్ట్రీకి శ్రేయస్కరం కాదని భావించిన వీరు ఒక అండర్‌స్టాండింగ్‌కి వచ్చారు. నిర్మాతలు డి.వి.వి.దానయ్య, లగడపాటి శ్రీదర్, బన్నీ వాసు మాట్లాడుతూ – 'ఈ రెండు భారీ చిత్రాల మధ్య కనీసం రెండు వారాలు గ్యాప్ ఉండాలన్న ఉద్దేశంతో ఏప్రిల్ 20న 'భరత్ అనే నేను', మే 4న 'నా పేరు సూర్య.. నా ఇల్లు ఇండియా' చిత్రాల్ని విడుదల చెయ్యడానికి నిర్ణయించాం. ఇండస్ట్రీలో ఆరోగ్యకరమైన వాతావరణం ఉండాలన్న అభిప్రాయంతో తీసుకున్న ఈ నిర్ణయాన్ని సపోర్ట్ చేసిన మా హీరోలకు, దర్శకులకు, నిర్మాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం" అన్నారు. ఏప్రిల్ 20న 'భరత్ అనే నేను', మే 4న 'నా పేరు సూర్య' విడుదల తేదీలు కన్‌ఫర్మ్ అయిన నేపథ్యంలో దిల్‌రాజు. డా.కె.ఎల్.నారాయణ, నాగబాబు మాట్లాడుతూ– 'రెండు భారీ చిత్రాల విడుదల మధ్య కనీసం రెండు వారాలు గ్యాప్ ఇవ్వడం పరిశ్రమకు చాలా మంచిది. సంక్రాంతి సీజన్‌ని మినహాయిస్తే మిగిలిన సందర్భాల్లో రెండు భారీ చిత్రాల మధ్య ఇలా రెండు వారాలు గ్యాప్ ఇచ్చి రిలీజ్ డేట్స్ ప్లాన్ చెయ్యడం వలన పరిశ్రమకు ఎంతో మేలు జరుగుతుంది. 'భరత్ అనే నేను', 'నా పేరు సూర్య' నిర్మాతల మధ్య మంచి అండర్ స్టాండింగ్ కుదరడం ఓ శుభపరిణామంగా భావిస్తున్నాం" అన్నారు.



మా సినిమా దర్శకుడు ఎవరన్నది సస్పెన్స్

సీనియర్ హీరో శ్రీకాంత్ నటించిన 'రా..రా..' నేడు విడుదల కానుంది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలు మీకోసం.. 'ఇది నా 125వ సినిమా. మొదటిసారి నా కెరీర్లో హర్రర్ సినిమా చేశాను. సినిమా కూడ బాగా వచ్చింది. ఇందులో దెయ్యాలు మనుషులకి భయపడతాయ్. అలాగే వాటికి మనుషుల కి మధ్యన సెంటిమెంట్ కూడ ఉంటుంది. ఇందులో నేను మూవీ డైరెక్టర్‌ని. హిట్ కోసం హర్రర్ సినిమా చేయాలనుకుని చివరికి దెయ్యాలతోనే సినిమా చేస్తాను. దెయ్యంతో ప్రేమలో కూడ పడతాను. ఈ సినిమాకి దర్శకుడు లేడు. సినిమా మధ్యలో నిర్మాతకు, దర్శకుడికి పడలేదు. చిన్న చిన్న గొడవలు మొదలయ్యాయి. కాంప్రమైజ్ చేయడానికి ట్రై చేశా. కానీ కుదర్లేదు. దాంతో అతను తప్పుకున్నాడు. కథ అతనిది కాకపోవడంతో వేరే పెద్ద దర్శకుడు డైరెక్ట్ చేశారు. అతని పేరు బయటపెట్టదలుచుకోలేదు!!

వాడేనా గీతావిష్కరణ



నిర్మాణి ఫిలిమ్స్ బ్యానర్ పై ఓం సాయి రామ్ సమర్పణలో శివ తాండేల్, నేహా దేశ్ పాండే జంటగా నటిస్తున్న చిత్రం 'వాడేనా'. సాయి సునీల్ నిమ్మల దర్శకత్వంలో తెరక్కుతున్న ఈ చిత్రాన్ని మణిలాల్ మచ్చి అండ్ సన్స్ నిర్మిస్తునారు. మ్యాంగో మ్యూజిక్ ద్వారా మార్కెట్‌లో లభ్యం కానున్న ఈ చిత్రం గీతావిష్కరణ ప్రసాద్ ల్యాబ్‌లో జరిగింది. దర్శకనిర్మాత ఎన్.శంకర్ బిగ్ సిడిని విడుదల చేయగా రాజ్ కందుకూరి థియేట్రికల్ ట్రైలర్‌ను ఆవిష్కరించారు. మ్యూజిక్ డైరెక్టర్ కిరణ్ వెన్న మాట్లాడుతూ.. 'వంద శాతం న్యాయం చేశాననే భావిస్తున్నా. పాటలన్నీ అందరికీ నచ్చాయని ఆశిస్తున్నా' అన్నారు. నిర్మాతల్లో ఒకరైన ధృవ్ మాట్లాడుతూ.. "మంచి క్వాలిటీ ఇచ్చాడు డైరెక్టర్. ప్రేక్షకులకు నచ్చే సినిమా అవుతుందని భావిస్తున్నాం" అన్నారు. హీరోయిన్ నేహా దేశపాండే మాట్లాడుతూ.. "అడ్వెంచర్, ట్రెక్కింగ్ లాంటివి ఈ సినిమాలో చేసాము. సినిమా చాలా బాగా వచ్చింది. ఈ సినిమాలో నేను ఒక భాగం అయినందుకు గర్వ పడుతున్నాను' అన్నారు.
దర్శకుడు సాయి సునీల్ నిమ్మల మాట్లాడుతూ.. "ఎన్ శంకర్‌గారిని చూసి ఇన్స్పైర్ అయ్యా, రాజ్ కందుకూరి "పెళ్లిచూపులు" సినిమాను 22 సార్లు చూసి ఎంతో నేర్చుకున్నా. అందుకే వీరిద్దరినీ ఈ ఆడియో వేడుకకు పిలవడం జరిగింది. సినిమా సెకెండ్ హాఫ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ సినిమాకు నేను దర్శకత్వంమే కాక 4 సాంగ్స్ రాసాను, కొరియోగ్రఫీ కూడా చేసాను. నేను ఎవరి దగ్గరా పని చేయలేదు చాలా సినిమాలు చూసి, చాలా మందిని ఇన్స్పైరింగ్‌గా చేసుకొని అనుభవాన్ని పొంది ఈ సినిమా చేయడం జరిగింది' అన్నారు!!

నమస్తే హైదరాబాద్ అంటున్న మనోహర్ చిమ్మని



పి.సి. క్రియేషన్స్ పతాకంపై మనోహర్ చిమ్మని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'నమస్తే హైదరాబాద్'. ఈ చిత్రంలోని పాటలన్నింటినీ కొత్తవాళ్లతో పాడించాలనే ఉద్దేశ్యంతో సంగీత దర్శకుడు ప్రదీప్ చంద్ర సారధ్యంలో ఆడిషన్స్ నిర్వహిస్తున్నారు.
ఈ కార్యక్రమానికి తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార స్వామి చిలగాని, మహిళాధ్యక్షురాలు, కోశాధికారి నిర్మల హాజరై యూనిట్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. మనోహర్ చిమ్మని మాట్లాడుతూ.. 'తెలంగాణ యువతరం మనోభావాలను అద్దం పడుతూ రూపొందుతున్న ఈ చిత్రం ద్వారా గాయనీ గాయకుల్ని మాత్రమే కాదు, పలువురు నటీనటుల్ని కూడా పరిచయం చేయనున్నాం. త్వరలోనే సెట్స్‌కి వెళ్లనున్నాం' అన్నారు!!

అమ్మ కాకుండానే పెద్దమ్మ అయిపోయింది

మన సొసైటీలో సాధారణంగా పెద్దమ్మాయికి పెళ్లి కాకుండా చిన్నమ్మాయికి పెళ్లి చేయరు. కాబట్టి.. మరీ ఆలస్యంగా పిల్లలు పుట్టడం జరిగితే తప్ప.. ఏ అమ్మాయీ అమ్మ కాకుండా పెద్దమ్మ అవ్వదు.
అయితే సినిమా హీరోయిన్స్ విషయంలో ఇటువంటి విడ్డూరాలు ఎప్పుడూ జరుగుతూనే ఉంటాయి. కెరీర్ పీక్‌లో ఉండగా పెళ్లి చేసుకోవడం ఇష్టం లేక తమ్ముళ్లు, చెల్లెళ్లకు పెళ్లిళ్లు జరిపించేసి పెద్దమ్మలు, మేనత్తలు అయిపోతుంటారు. క్రేజీ కాజల్ విషయంలో ఇలాగే జరిగింది. కాజల్ సోదరి నిషా అగర్వాల్ తల్లి కావడంతో కాజల్ కాస్తా పెద్దమ్మ అయిపోయింది. కరణ్ వచేలా అనే వ్యాపారవేత్తను పెళ్లి చేసుకున్న నిషా పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని కాజల్ స్వయంగా ప్రకటించుకోవడం విశేషం!



సీటీమార్ అంటున్న హరీష్



గబ్బర్ సింగ్‌తో ఇండస్ట్రీ హిట్ కొట్టిన డైరెక్టర్ హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన సూపర్‌హిట్ చిత్రం 'దువ్వాడ జగన్నాథమ్'లోని 'సీటీ మార్ సీటీ మార్..' అనే సాంగ్ ఎంత పాపులర్ అయ్యిందో మనకు తెలిసిందే. స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్ మూవీగా నిలిచిన ఈ సినిమాలో హిట్ సాంగ్‌లోని 'సిటీమార్' అనే టైటిల్‌తో త్వరలోనే ఓ సినిమా తెరకెక్కనుండటం విశేషం. హరీష్ శంకర్.. ప్రస్తుతం దిల్‌రాజు బ్యానర్‌లో 'దాగుడుమూతలు' అనే సినిమాను రూపొందించే పనిలో భాగంగా స్క్రిప్ట్ వర్క్‌తో బిజీగా ఉన్నారు. ఈ సినిమా పూర్తికాగానే 'జవాన్' చిత్రాన్ని నిర్మించిన అరుణాచల్ క్రియేషన్స్ పతాకంపై కొమ్మలపాటి కృష్ణ నిర్మాణంలో హరీష్ శంకర్ 'సీటీమార్' సినిమాను డైరెక్ట్ చేస్తారు. ఈ సినిమాలో వరుస హిట్స్ సాధిస్తున్న యువ కథానాయకుడు హీరోగా నటించనున్నారు. త్వరలోనే పూర్తి వివరాలను తెలియనున్నాయి!!

మెస్మరైజ్ చేస్తున్న మహేష్‌బాబు

కొరటాల శివ దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేష్ బాబు నటిస్తున్న 'భరత్ అనే నేను'లో కైరా అద్వానీ నటిస్తున్న సంగతి తెలిసిందే. షూటింగ్ మొదలైన దగ్గర్నుండి మహేష్ బాబుని దగ్గరగా గమనిస్తున్న ఈ భామ ఆయన ప్రవర్తన పట్ల బాగా ఇంప్రెస్ అయింది. ఎప్పుడు మహేష్ ప్రస్తావన వచ్చినా పాజిటివ్ ఫీడ్ బ్యాక్ ఇస్తున్న ఈమె తాజాగా కూడా పలు ఆసక్తికరమైన విషయాల్ని వెల్లడించింది. మహేష్ బాబు సెట్స్‌లో ఒక సూపర్‌స్టార్‌లా కాకుండా చాలా సింపుల్ గా ఉంటారని, తను తెలుగు డైలాగ్స్ నేర్చుకునేవరకు చాలా ఓపిగ్గా ఎదురుచూస్తారని, ఎప్పుడు కలిసినా సినిమా విషయాలు తప్ప ఇంకేమీ మాట్లాడరని, ఆయనకెప్పుడూ సినిమాల ధ్యాసేనని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం హైదరాబాద్లో చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ సినిమాను ఏప్రిల్ 20న రిలీజ్ చేయనున్నారు. దానయ్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు!!





రాహుల్‌ను ఫాలో అవుతున్న అమితాబ్

ముంబయి : బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ ఒక్కసారిగా అందరు సెలబ్రిటీలను ఫాలో అవుతూ సర్‌ప్రైజ్ చేస్తున్నారు. టాలీవుడ్ నటీనటుల నుంచి వ్యాపారవేత్తల వరకు ఆయన చాలా మందిని ఫాలో అవుతున్నారు. దాంతో బచ్చన్ తమను ఫాలో అవుతున్నారంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇప్పుడు అమితాబ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీని కూడా ఫాలో అవుతున్నారు. రాహుల్‌తో పాటు పి. చిదంబరం, కపిల్ సిబల్, అజయ్ మాకెన్, సచిన్ పైలట్ వంటి పలువురు కాంగ్రెస్ సీనియర్ నేతలను కూడా ట్విటర్‌లో అనుసరిస్తున్నారు. దాంతో ఈ విషయం కాస్తా చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే ఒకప్పుడు అమితాబ్‌కి కాంగ్రెస్‌తో మంచి సత్సంబంధాలు ఉన్నాయి. ఆ తరువాత కొన్ని కారణాలతో ఆయన పార్టీ నుంచి విడిపోయారు. ఇప్పుడు మళ్లీ ఆ పార్టీ నేతలను ఫాలో అవడం గమనార్హం. కాంగ్రెస్‌తో పాటు పలువురు ఆప్ నేతలను కూడా బచ్చన్ ఫాలో అవుతున్నారు. ప్రస్తుతం అమితాబ్‌కు ట్విటర్‌లో 33.1 మిలియన్ల మంది ఫాలోయర్లు ఉన్నారు. ఇటీవల ట్విటర్ తన ఫాలోయర్ల సంఖ్యను తగ్గించేసిందని ఇక ఈ మాధ్యమానికి స్వస్తి పలకాల్సిన సమయం వచ్చిందని బచ్చన్ ట్వీట్ చేశారు. ఆ తరువాత ఉన్నట్టుండి సెలబ్రిటీలందరినీ ఫాలో అవుతూ సర్‌ప్రైజ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన 'థగ్స్ ఆఫ్ హిందుస్తాన్', 'బ్రహ్మాస్త్ర', 'సైరా నరసింహారెడ్డి' చిత్రాలతో బిజీగా ఉన్నారు.

ముంబయిలో జస్టిన్ ట్రూడోను కలసిన ఖలిస్థాన్ ఉగ్రవాది

- ఇండియాలో కొనసాగుతున్న ట్రూడో పర్యటన • కెనడా ప్రధాని విందుకు ఖలిస్థాన్ ఉగ్రవాది • ట్రూడో భార్యతో ఫొటోలు • కొత్త వివాదానికి తెర లేపిన విందు • పాపం కెనడా ప్రధాని, ఒంటరిగానే పర్యటన • పట్టించుకోని మోడీ • పర్యటనలో కనిపించని మోడీ • ముఖం చాటేసిన కేంద్ర మంత్రులు • సర్వత్ర చర్చనీయం



ముంబయి : ఇండియాలో వారం రోజుల పర్యటన నిమిత్తం వచ్చిన కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ముంబయిలో ఉన్న వేళ, ఓ పెద్ద వివాదం చెలరేగింది. ఖలిస్థాన్ ఉగ్రవాదిగా ముద్రపడ్డ జస్పాల్ అత్వాల్ ముంబయిలో జరిగిన ట్రూడో డిన్నర్ ఈవెంట్‌కు హాజరయ్యాడు. అంతే కాదు. కెనడా ప్రధాని సతీమణి సోఫీ ట్రూడోతో కలసి ఫోటోలు దిగాడు. కెనడా మౌలిక వనరుల శాఖ మంత్రి అమర్ జీత్ సోహీతో కలసి చర్చించారు. ట్రూడో, అతని కుటుంబంతో కలసి డిన్నర్ చేయాలని ఆయనకు ఆహ్వానం వెళ్లిందని, ఇది భారత్ లో కెనడా దౌత్యాధికారి నాదిర్ పటేల్ పేరిట వెళ్లిందని తెలుస్తుండగా, ఆ తరువాత ఆహ్వానాన్ని రద్దు చేసుకున్నప్పటికీ జస్పాల్ ఈ కార్యక్రమానికి వచ్చేశారని అధికారులు అంటున్నారు. కాగా, ఇంటర్నేషనల్ సిక్ యూత్ ఫెడరేషన్‌లో సభ్యుడైన జస్పాల్ అత్వాల్ 1986లో వాంకోవర్‌లో మాజీ ఇండియన్ మినిస్టర్ మల్కియత్ సింగ్ సిద్ధూ ప్రయాణిస్తున్న కారుపై కాల్పులు జరిపిన వ్యక్తి. ఆ తరువాత సిక్ యూత్ ఫెడరేషన్‌ను నిషేధించడంతో పాటు అత్వాల్‌పై ఉగ్రవాది ముద్ర కూడా పడింది. ఇప్పుడాయన ట్రూడోతో కలవడం సంచలనం కలిగిస్తోంది. ఇప్పటికే ఆగ్రాలోని తాజ్ మహల్, గుజరాత్‌లోని సబర్మతీ ఆశ్రమం, అమృతసర్‌లోని స్వర్ణ దేవాలయం తదితర ప్రాంతాలను సందర్శించిన ట్రూడో మరి రెండు రోజుల్లో తన పర్యటనను ముగించుకోనున్నారు.

భారత పర్యటనకు వచ్చే విదేశీ నేతలకు హగ్ (ఆలింగనం) ఇచ్చి ఆహ్వానం పలికే భారత ప్రధాని నరేంద్ర మోడీ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోకు మాత్రం ముఖం చాటేయడం చర్చనీయంగా మారింది. కెనడాతో పోలిస్తే చాలా చిన్న దేశం అయిన ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఇటీవల భారత్ వచ్చినప్పుడు విమానాశ్రయంలో ఆయనను ఆలిం గనం చేసుకుని స్వాగతం పలికారు. అయితే, భారత్‌తో వందేళ్లకు పైగా సంబంధాలు ఉన్న కెనడా ప్రధానికి మాత్రం ఆ ఆలింగనాలు లేవు. ఆయన ఊసూ లేదు. ఇక ట్రూడో వెంట కేంద్ర మంత్రులు కూడా కనిపించకపోవడం గమనార్హం. తాజ్‌మహల్, స్వర్ణ దేవాలయం, సబర్మతీ ఆశ్రమాన్ని జస్టిన్ ట్రూడో భార్య, ముగ్గురు పిల్లలతోనే సందర్శించారు. వారం రోజుల అధికారిక పర్యటనకు వచ్చిన ఆయన విషయంలో ప్రభుత్వం అంటీముట్టనట్టు వ్యవహ రిస్తుండడం ఇప్పుడు తీవ్రంగా చర్చనీయమైంది. దీనికి కారణాలు వెతికి చూడగా, తీవ్రవాద మద్దతుదారులైన సిక్కు గ్రూపులతో ట్రూడో సర్కారు చనువుగా ఉండడమే కారణమని తెలు స్తోంది. సిక్కుల్లోని తీవ్ర వాద శక్తులతో ట్రూడో సర్కారు అంట కాగుతోందని, వారికి పరోక్షంగా మద్దతు ఇస్తోందని ప్రధాని మోడీతో పాటు పంజాబ్ సర్కార్ కూడా భావిస్తోంది. ఈ కారణంగానే మోడీ ఆయనకు దూరంగా ఉన్నారని విశ్లే షకులు చెబుతున్నారు. పంజాబ్ ఖలిస్తాన్ ఉద్యమానికి కెనడా సిక్కుల్లో కొంద రు మద్దతు ఇవ్వడాన్ని భారత్ జీర్ణించుకోలేకపోతోంది. ఇందిరా గాంధీ మరణా నంతరం చెలరేగిన అల్లర్లలో దేశంలో మూడు వేల మంది సిక్కులను చంపడా న్ని కెనడా పార్లమెంటు మారణకాండగా అభివర్ణించింది. ఈ పరిణామాలన్నీ భారత్‌కు నచ్చడం లేదు. ఈ కారణంగానే ట్రూడో పర్యటనలో అటు ప్రధాని మోడీ, ఇటు మంత్రులు అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు.

కాల్పుల ఘటనలకు చెక్ పెట్టేందుకు ట్రంప్ ఇచ్చిన సలహాలివి



- కొన్ని తుపాకుల కొనుగోలుకు వయో పెంపు యోచన
- కొనుగోలుదారుల నేపథ్య తనిఖీలు మరింత కట్టుదిట్టం
- చిన్నారుల నుంచీ సలహాలు తీసుకున్న అధ్యక్షుడు
- మానసిక ఆరోగ్యశాలల మూసివేతపై ధ్వజం

వాషింగ్టన్ : అమెరికాలో పెరిగిపోతున్న తుపాకీ సంస్కృతిపై ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎట్టకేలకు స్పందించారు. ఇటీవల ఫ్లోరిడాలోని ఓ హైస్కూల్‌లో 17 ఏళ్ల నికోలస్ క్రూజ్ అనే మైనర్ విచక్షణారహితంగా కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. గన్ కల్చర్‌కు వ్యతిరేకంగా వాషింగ్టన్, షికాగో, పిట్స్‌బర్గ్ నగరాల్లో బుధవారం వందలాది మంది భారీ స్థాయిలో నిరసనను వ్యక్తం చేశారు. అదే సమయంలో ట్రంప్ శ్వేత సౌథంలో విద్యార్థులతో సమావేశమయ్యారు. ఆయన సుమారు గంట పాటు ఉద్వేగభరితంగా మాట్లాడారు. ఇలాంటి కాల్పుల ఘటనకు చెక్ పెట్టేందుకు ఆయనో సలహా ఇచ్చారు. స్కూల్ టీచర్ల వద్ద తుపాకులు ఉంటే ఇలాంటి కాల్పుల ఘటనలను అడ్డుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. నేషనల్ రైఫిల్ అసోసియేషన్ (ఎన్ఆర్ఏ) సూచించిన ఈ ఐడియాకు ట్రంప్ జిందాబాద్ కొట్టారు. ఇకపై తుపాకుల కొనుగోలుదారుల నేపథ్య తనిఖీలను మరింత కట్టుదిట్టం చేస్తామని, కొన్ని రకాల తుపాకుల కొనుగోలుకు వయసు పెంపును కూడా పరిశీలిస్తామని ట్రంప్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సాయుధ టీచర్లు, సెక్యూరిటీ గార్డులు కలిసి కాల్పులకు పాల్పడాలని భావించే స్కూల్ షూటర్లను భయపెట్టి, విద్యార్థుల మరణాలను అడ్డుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. తుపాకులను వాడడంలో అనుభవం ఉన్న టీచర్ ఉంటే కాల్పులకు పాల్పడే వారిని అడ్డుకోవచ్చు అని ట్రంప్ అభిప్రాయపడ్డారు. ఈ ఐడియాకు కొందరు మద్దతు తెలపగా మరి కొంత మంది దీనిని వ్యతిరేకించారు. ఆరో తరగతి విద్యార్థులు సహా దాదాపు 40 మంది ఇచ్చిన సలహాలను ట్రంప్ సావధానంగా ఆలకించారు. మరో వైపు హింసాత్మక ప్రవృత్తి కలిగిన వారిని అంచనా వేయడానికి సాయం చేసే పలు మానసిక చికిత్స ఆలయాలను మూసివేస్తుండడాన్ని ఆయన తప్పుబట్టారు. పార్క్‌ల్యాండ్‌లోని మార్జోరీ స్టోన్‌మ్యాన్ డౌగ్లాస్ హైస్కూల్‌పై క్రూజ్ జరిపిన కాల్పుల్లో 17 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.

దెయ్యాల వల్ల ఇల్లు ఖాళీ చేయాల్సి వచ్చింది

- లాలూ చిన్న కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ వ్యంగ్యం
- బీహార్‌లో ప్రభుత్వ భవనాన్ని ఖాళీ చేసిన తేజ్
- నితీశ్, సుశీల్ అనే పేర్లున్న దెయ్యాలున్నాయి
- వాస్తు లోపం కూడా ఉందన్న తేజ్
- ఆయన ఆరోపణలను ఖండించిన జేడీ (యు)



పాట్నా : బీహార్ రాజధాని పాట్నాలో తనకు కేటాయించిన బంగ్లాను కొన్ని దెయ్యాలు, భూతాలు పట్టుకుని ఉన్నాయని లాలూ ప్రసాద్ యాదవ్ చిన్న కుమారుడు, ఆరోగ్య శాఖ మాజీ మంత్రి తేజ్ ప్రతాప్ యాదవ్ వ్యాఖ్యానించారు. ఆయన ఈ మాటలు అనడానికి వెనుక ఓ పెద్ద కథే ఉంది. బీహార్‌లో నితీశ్ కుమార్, లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని మహా కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత దేశ్ రత్న మార్గంలోని మూడో రహదారిలో ఉన్న బంగ్లాను ఆయనకు కేటాయించారు. ఆపై గత సంవత్సరం నితీశ్, లాలూ మధ్య బంధం తెగిపోగా, బీజేపీ సహకారంతో నితీశ్ ప్రభుత్వాన్ని కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. ఆపై అందరికీ పంపినట్టుగానే తేజ్‌కు సైతం భవనాన్ని ఖాళీ చేయాలని నోటీసులు పంపగా, ఆయన హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. ఆపై మార్కెట్ రేటు ప్రకారం భవనానికి అద్దె చెల్లించాలని ప్రభుత్వం నోటీసులు పంపగా, హైకోర్టు ఆ నిర్ణయాన్ని మాత్రం సమర్థించింది. దీంతో భవనాన్ని ఖాళీ చేసిన తేజ్ ప్రతాప్ వెళుతూ వెళుతూ నితీశ్ కుమార్, సుశీల్ మోడీ అనే పేర్లు ఉన్న దెయ్యాలు భవనాన్ని పట్టుకున్నాయని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఈ భవనంలో వాస్తు సరిగ్గా లేదని, తాను ముందు గేటు నుంచి కాకుండా వెనుక వైపు నుంచి తిరిగే వాడినని కూడా ఆయన అన్నారు. ఇక్కడ తేజ్ ప్రతాప్ కేవలం కార్యకర్తలతో సమావేశాలకు పరిమితమయ్యేవారు. మిగతా సమయమంతా పక్కనే మాజీ ముఖ్యమంత్రి హోదా ఉన్న తన తల్లి రబ్రీ దేవికి ఇచ్చిన బంగ్లాలో ఉండేవారు. కాగా, యాదవ్ చేసిన ఆరోపణలను నితీశ్ వర్గం కొట్టిపారేసింది. ఆయన గిమ్మిక్కులు చేస్తున్నారని, ప్రచారం కోసమే ఈ తరహా వ్యాఖ్యలు చేశారని జెడి (యు) ఆరోపించింది.

ఎవర్ని పెళ్లి చేసుకోవాలో మేం నిర్ణయించలేం



న్యూఢిల్లీ : భాగస్వామి ఎంపికలో తప్పొప్పులను తాము చెప్పలేమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఫలానా వ్యక్తిని వివాహం చేసుకోవాలని, ఫలానా వ్యక్తిని వద్దని కోర్టు నిర్ణయించలేదని సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. కేరళ లవ్ జిహాద్ కేసుపై విచారించిన కోర్టు ఓ వ్యక్తి తన భాగస్వామి ఎంపిక విషయంలో కోర్టు న్యాయం చెప్పలేదని స్పష్టం చేసింది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు తీర్పు చెప్పింది. మేజర్ అయిన వ్యక్తి తన నిర్ణయం ప్రకారం వివాహం చేసుకోవచ్చని తెలిపింది. పెళ్లి విషయంలో మంచి, చెడులను కూడా తాము చెప్పలేమని, వారు ఎంపిక చేసుకున్న వ్యక్తి వారికి సరిపోవడం.. సరిపోకపోవడం, వారి ఎంపిక సరై నదా? కాదా.. ఇలాంటి విషయాలను కోర్టు తీర్మానించజాలదని స్పష్టం చేశారు. సరైన వ్యక్తిని ఎంపిక చేసుకోలేదనే కారణంతో వారి వివాహాన్ని రద్దు చేయలేమని పేర్కొంది. ఇద్దరు మేజర్ల పెళ్లి విషయంలో తాము జోక్యం చేసుకోలేమని మరోసారి తెలిపింది. కేరళకు చెందిన 25 ఏళ్ల హదియా అనే అమ్మాయి ఇస్లాంలోకి మారి ముస్లిం యువకుడిని వివాహం చేసుకోవడంపై తీవ్ర దుమారం చెలరేగిన సంగతి తెలిసిందే. అయితే, ఈ వివాహం చెల్లదని గత ఏడాది కేరళ హైకోర్టు తీర్పు ఇవ్వగా హదియా సుప్రీం కోర్టును ఆశ్రయించింది. హదియా తన ఇష్టప్రకారమే మతం మార్చుకుని పెళ్లి చేసుకున్నట్లు తెలిపింది. ఆమె ఈ విధంగా చెప్పినప్పుడు ఇక ఎలా వివాహాన్ని చెల్లదని చెప్పగలమని కోర్టు పేర్కొంది. హదియా కేసులో వాదనలు ముగియకపోవడంతో కోర్టు విచారణను మార్చి 8కి వాయిదా వేసింది. పెళ్లి, విచారణ అనే రెండు వేర్వేరు విషయాలని, ఇంకా దేనిపైనైనా విచారణ చేయొచ్చు కానీ, పెళ్లిపై విచారణ జరప లేమని కోర్టు పేర్కొంది.

పక్కా ప్లాన్‌తో చైనా, పాక్ ఈ పని చేస్తున్నాయి

- ఈశాన్య రాష్ట్రాల్లోకి బంగ్లాదేశీయుల వలసలు పెరిగిపోతున్నాయి • చైనా అండతో పాక్ ఈ వలసలను ప్రోత్సహిస్తోంది • అసోంలో బీజేపీ కన్నా అక్కడి ముస్లిం పార్టీ వేగంగా ఎదుగుతోంది



న్యూఢిల్లీ : ఈశాన్య రాష్ట్రాల్లోకి బంగ్లాదేశీయుల అక్రమ వలస పెరుగుతోంది. దీనికి సంబంధించి భారత్ ఆర్మీ చీఫ్ బిపిన్ రావత్ వాస్తవాలను వెల్లడించారు. పక్కా ప్రణాళిక ప్రకారమే చైనా సాయంతో పాకిస్తాన్ ఈ వలసలను ప్రోత్సహిస్తోందని ఆయన అన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో అస్థిరత నెలకొనేలా చేయడమే వారి లక్ష్యమని చెప్పారు. పెరిగిపోతున్న బంగ్లాదేశీయుల వలసల గురించి ఢిల్లీలో ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ రావత్ ఈ వ్యాఖ్యలు చేశారు. అసోంలో ముస్లింల జనాభా అమాంతం పెరిగిపోతుండడంపై కూడా ఆయన స్పందించారు. అసోంలో బీజేపీ కన్నా ఏఐయూడీఎఫ్ అనే ముస్లిం పార్టీ వేగంగా ఎదుగుతోందని చెప్పారు. ఈశాన్య రాష్ట్రాలను అభివృద్ధి చేయడం ద్వారానే ఈ సమస్యను పరిష్కరించగలమని తెలిపారు.

'మిగ్-21' నడిపిన తొలి భారత మహిళ అవనీ

- యుద్ధవిమాన పైలట్‌గా మధ్య ప్రదేశ్ మహిళ ఘనత
- జామ్‌నగర్ ఎయిర్ బేస్‌లో అర గంట సేపు విహారం
- దేశం గుర్తించుకోదగ్గ రోజని ఎయిర్ చీఫ్ మార్షల్ ప్రశంస



జామ్‌నగర్ : 'మిగ్-21' యుద్ధ విమానాన్ని ఒంటరిగా నడిపిన తొలి భారత మహిళగా మధ్య ప్రదేశ్‌కు చెందిన అవనీ చతుర్వేది రికార్డు నెలకొల్పారు. సోమవారం మధ్యాహ్నం జామ్‌నగర్ ఎయిర్ బేస్‌లో ఆమె సుమారు అర గంట సేపు ఈ సాహసం చేశారు. భారత వైమానిక దళం (ఐఏఎఫ్) శిక్షణ పొందుతున్న మొట్టమొదటి ముగ్గురు యుద్ధ విమానాల పైలట్లలో ఆమె కూడా ఒకరు కావడం గమనార్హం. 'మిగ్-21 బైసన్ యుద్ధ విమానంలో ఒంటరిగా తొలి సాహసాన్ని విజయవంతంగా పూర్తి చేసిన ఫ్లయింగ్ ఆఫీసర్ అవనీకి నా హృదయపూర్వక అభినందనలు. ఐఏఎఫ్ ఎల్లప్పుడూ మహిళా అధికారులకు కూడా సమ ప్రాధాన్యం ఇవ్వడంలో ముందుంటుంది. దేశానికి ఈ రోజు గుర్తించుకోదగ్గ రోజు' అని ఎయిర్ చీఫ్ మార్షల్ బీఎస్ ధానోవా మీడియాతో అన్నారు. అవనీ జైపూర్‌లో కంప్యూటర్ సైన్స్ విభాగంలో బీటెక్ పూర్తి చేశారు. కాగా, తన పై అధికారులు తన సేవలను వినియోగించుకునే రీతిలో ఓ మంచి యుద్ధ పైలట్ కావాలన్నదే తన కల అని, అత్యుత్తమ యుద్ధ విమానాన్ని నడపాలని తాను కోరుకుంటున్నానని ఆమె ఇదివరకే తన మనసులోని మాటను ఆవిష్కరించిన సంగతి తెలిసిందే.

పక్కా ముహూర్తం ప్రకారమే రంగంలోకి కమల్

- శుభ ముహూర్తం చూసుకుని పార్టీని ప్రకటించిన కమల్ • నాస్తికుడిగా చెప్పుకునే కమల్ ముహూర్తాలు చూడడంపై సర్వత్ర చర్చ • నక్షత్రం, తిథి, వారం చూసుకునే పార్టీ ప్రకటన • కమల్ పార్టీ గుర్తుకు అర్థం ఆరు చేతులు ఆరు రాష్ట్రాలు



చెన్నై: పార్టీ ప్రకటించి రాజకీయ బరిలోకి దిగిన ప్రముఖ నటుడు కమల హాసన్ పక్కా ముహూర్తం ప్రకారమే రంగంలోకి దూకారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ద్రవిడ సిద్ధాంతాలను తు.చ. తప్పకుండా పాటిస్తానని ప్రకటించిన కమల్ నిజానికి నాస్తికుడు. దేవుళ్లు, ముహూర్తాలపై ఏమాత్రం నమ్మకం లేని ఆయన పార్టీని మాత్రం శుభ ముహూర్తం ప్రకారమే ప్రకటించినట్టు చెబుతున్నారు. కమల్ బుధవారం పార్టీని ప్రకటించినప్పుడు భరణి నక్షత్రం ఉంది. ఆ నక్షత్రంలో పుట్టినవారు ధరణిని ఏలుతారన్నది తమిళుల విశ్వాసం. కమల్ కూడా దీనిని విశ్వసించే ఆ నక్షత్రంలో ప్లాన్ చేసినట్టు చెబుతున్నారు. దీనికి తోడు బుధవారం తిథి షష్ఠి కూడా ఆయనకు కలసి వచ్చిందంటున్నారు. ఈ రెండూ సరిగ్గా కుదరడం వల్లే కమల్ తన పార్టీ ప్రకటనకు బుధవారాన్ని ఎంచుకున్నారని అంటున్నారు. విలక్షణ నటుడు కమల్ హాసన్ బుధవారం తన రాజకీయ పార్టీ పేరును ప్రకటించేశారు. 'మక్కళ్ నీది మయ్యమ్' (జస్టిస్ ఫర్ పీపుల్) పేరుతో రాజకీయ పార్టీని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. తెలుపు రంగు జెండాలో ఎరుపు, నలుపు రంగు మిళితమైన ఆరు చేతులతో పార్టీ జెండాను కమల్ ఆవిష్కరించారు. అయితే, తన పార్టీ గుర్తులో చేయి చేయి కలిపి ఉన్న గుర్తుకు అర్థమేమిటో కమల్ మీడియా ద్వారా వెల్లడించారు. 'అందరూ మయ్యమ్ అంటే ఏమిటి? నేను లెఫ్ట్ పార్టీకి మద్దతు ఇస్తానా? లేక రైట్ పార్టీకి మద్దతు ఇస్తానా అని అడుగుతున్నారు. ఆ రెండింటిలో ఏదీ కాదు. అందుకే మయ్యమ్ అని పెట్టాను. మయ్యమ్ అంటే సెంటర్ అని అర్థం. ఇక పార్టీ గుర్తులో ఉన్న ఆరు చేతులు ఆరు రాష్ట్రాలు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, కేరళ, తమిళనాడు, కేంద్రపాలిత ప్రాంతమైన అండామాన్ అండ్ నికోబార్ దీవులు. మధ్యలో ఉన్న నక్షత్రం గుర్తు ప్రజలు' అని వెల్లడించారు కమల్. పార్టీ ఏర్పాటు తన ఎన్నో ఏళ్ల లక్ష్యమని అన్నారు కమల్. 'ఇది మీ పార్టీ. ప్రజల పార్టీ. నేను ఇందులో ఓ భాగం మాత్రమే. ఇక్కడకు వచ్చిన చాలా మంది నాయకుల ముఖాలను నేను చూశాను. ఇక్కడికి వచ్చింది నేను మీరు చెప్పేది వినడానికి. మీకు నేనేదో చెప్పడానికి కాదు. ప్రజలకు సలహాలు చెప్పే నాయకుడిని కాదు. ప్రజల నుంచి సలహాలు తీసుకునే వ్యక్తిని. ఈ ఒక్క రోజుతోనే కార్యక్రమం ఆగిపోదు. నేను నాయకుడిని కాదు. ప్రజల చేతిలో ఉపకరణాన్ని. మీకు సేవ చేసేలా నన్ను మార్గదర్శనం చేయండి. నేడు రాష్ట్రం అవినీతితో రగిలిపోతోంది. నేను ఉపన్యాసాలు ఇవ్వడానికి ఇక్కడికి రాలేదు. మీ సలహాలు తీసుకునేందుకు వచ్చాను. అవినీతి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే నా అభిమతం' అని కమల్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

తాజ్ మహల్ శివాలయం కాదు



ఆగ్రా: ప్రపంచ సుందర నిర్మాణాల్లో ఒక్కటైన తాజ్ మహల్ విషయంలో వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. చరిత్ర ప్రకారం మొఘల్ చక్రవర్తి షాజహాన్ తన భార్య ముంతాజ్ స్మృతి చిహ్నంగా తాజ్‌ను నిర్మించారనేది మనకు తెలిసిన విషయమే. అయితే, వాస్తవానికి ఇది ఒక శివాలయమని, ఆలయంపైనే దీన్ని నిర్మించారంటూ కొందరు వాదిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో తాజ్ మహల్ కేవలం సమాధి అని, శివాలయం కాదని పురావస్తు శాఖ తరఫు స్పష్టం చేసింది. ఈ మేరకు ఆగ్రా కోర్టులో ఓ అఫిడవిట్ దాఖలు చేసింది. తన భార్య స్మృతి చిహ్నంగా షాజహాన్ నిర్మించిన ప్రేమమందిరం ఈ నిర్మాణమని పురావస్తు శాఖ తరఫు న్యాయవాది అంజని శర్మ అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తాజ్ అనేది సమాధి కాదని, తేజోమహాలయ్ పేరుతో ఉన్న శివాలయమని కొందరు చేస్తున్న వాదనలు ఊహాతీతమని చెప్పారు. ఒక ఘన చరిత్రకు తాజ్ మహల్ సాక్షి అని, దాని పేరును మార్చడమనేది సాంస్కృతిక చరిత్రను కాలరాయడమవుతుందని పేర్కొన్నారు.

'సోనియా ప్రధాని కావాలనుకోవడంతో కాంగ్రెస్‌ను వీడా'



పుణె : వాజ్‌పేయి ప్రభుత్వం పడిపోవడంతో సోనియా గాంధీ ప్రధాని కావాలనుకోవడం వల్లే తాను 1999లో కాంగ్రెస్‌ను వీడానని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శరద్ పవార్ వెల్లడించారు. ఆ సమయంలో తాను లేక మన్మోహన్ సింగ్ మాత్రమే ఆ పదవికి అర్హులమని ఆయన తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. పుణెలో మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధ్యక్షుడు రాజ్ థాకరే అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ఆయన తన అభిప్రాయాలను ఈ విధంగా బయటపెట్టారు. 1999లో జరిగిన సంఘటనలను ఆయన థాకరేతో పంచుకున్నారు. 'అప్పట్లో మీడియాలో వెల్లడైన నివేదికల ప్రకారం, వాజ్‌పేయి ప్రభుత్వం పడిపోవడంతో సోనియా గాంధీ ప్రధాని కావాలనుకున్నారు. అందుకే నేను కాంగ్రెస్‌ను వీడాను' అని చెప్పారు. అయితే, బిజెపికి కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రత్యామ్నాయం అని ఆయన అన్నారు. 'కొంత కాలంగా రాహుల్‌లో చాలా మార్పు వచ్చింది. దేశం మొత్తం పర్యటిస్తూ ప్రజలతో మమేకం కావడం, నేర్చుకోవాలనే తపన రాహుల్‌లో కనిపిస్తున్నాయి' అని పవార్ వ్యాఖ్యానించారు. లోక్‌సభలో జవహర్‌లాల్ నెహ్రూ, కాంగ్రెస్‌ను మోడీ విమర్శించిన విషయాన్ని గుర్తు చేస్తూ ప్రధాని హోదాలో ఉన్న వ్యక్తి అలాంటి వ్యక్తిగత ఆరోపణలు చేయడం తగదని అన్నారు. ముంబయి నుంచి అహ్మదాబాద్ మధ్య ప్రతిపాదించిన బుల్లెట్ ట్రైన్ గురించి కూడా వీరి మధ్యకు చర్చకు వచ్చింది. దీనికి సంబంధించి డోక్లా (వంటకం పేరు)తినడానికి ప్రజలు ముంబయి నుంచి అహ్మదాబాద్‌కు బుల్లెట్ రైలులో వెళ్లి రావచ్చు కదా అని థాకరే వ్యంగ్యంగా ప్రశ్నించగా అక్కడి నుంచి ముంబయి వచ్చి కూడా తినవచ్చు అని పవార్ సమాధానం ఇచ్చారు.

పెరులో బస్సు ప్రమాదం : 44 మంది మృతి



లిమా : దక్షిణ పెరులోని కొండ ప్రాంతంలో బుధవారం ప్రయాణికులతో వస్తున్న డబుల్ డెక్కర్ బస్సు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో 44 మంది మృతి చెందారు. పెరు దక్షిణ ప్రాంతం అయిన అరెక్విపాలోని జాతీయ రహదారిపై వెళుతున్న డబుల్‌డెక్కర్ బస్సు బుధవారం అర్ధరాత్రి అదుపు తప్పి పక్కనే ఉన్న లోయలో పడింది. సుమారు 80 మీటర్ల లోయలో బస్సు పడిపోవడంతో అందులో ఉన్నవారంతా మృతి చెందినట్లు అధికారులు భావిస్తున్నారు. ఘటన స్థలికి చేరుకున్న అధికారులు, పోలీసులు సహాయక చర్యలు ప్రారంభించారు. ఈ ఘటనపై పెరు అధ్యక్షుడు పెడ్రో పాబ్లో మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. ఈ ఏడాదిలో చోటు చేసుకున్న రెండో ఘోర రోడ్డు ప్రమాదం ఇది. జనవరి 2న పెరు సెంట్రల్ కోస్టల్ ఏరియాలో చోటు చేసుకున్న బస్సు ప్రమాదంలో 52 మంది చనిపోయారు.

మత కల్లోలాల కేసులో యోగి ఆదిత్యనాథ్ పాత్రపై పునర్విచారణకు హైకోర్టు తిరస్కరణ



అలహాబాద్ : 2007లో గోరఖ్‌పూర్‌లో చోటు చేసుకున్న మత ఘర్షణల్లో ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాత్రపై పునర్విచారణ జరపాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు కొట్టి వేసింది. ఈ అల్లర్లకు సంబంధించి సీబీఐతో విచారణ జరిపించాలని పిటిషనర్ కోర్టును కోరారు. ఘటన వివరాల్లోకి వెళితే, 2007 జనవరి 27న రెండు మతస్థుల మధ్య జరిగిన గొడవల్లో ఓ హిందూ వ్యక్తి చనిపోయాడు. ఆ తరువాత రెచ్చగొట్టే వ్యాఖ్యలతో, ప్రతీకారం తీర్చుకోవాలని యోగి ఆదిత్యనాథ్ (అప్పుడు ఎంపీగా ఉన్నారు) హిందువులను రెచ్చగొట్టారంటూ అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. అలహాబాద్ హైకోర్టు కల్పించుకున్న తరువాతే పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. యోగి ప్రసంగాలతో దాదాపు 15 రోజులపాటు అంతులేని హింస చెలరేగిందని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. తాను విచారణ పూర్తి చేసి చార్జ్‌షీట్ దాఖలు చేయడం జరిగిందని సీబీ సీఐడి ఇన్‌స్పెక్టర్ చంద్రభూషణ్ ఉపాధ్యాయ కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో, యోగి పాత్రపై పునర్విచారణ జరపాలని కోరుతూ హైకోర్టులో దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది.

ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్



పణజి : ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతూ గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్ ముంబయిలోని లీలావతి ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. ఆయన ఆరోగ్యం కుదుటపడడంతో గురువారం వైద్యులు ఆయనను డిశ్చార్జ్ చేశారు. ఇది చాలా సంతోషకరమైన వార్త అని గోవా డిప్యూటీ స్పీకర్ మైఖేల్ లోబో అన్నారు. మనోహర్ పారికర్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తరువాత నేరుగా గోవాలోని తన నివాసానికి వెళ్లారు. అనంతరం వెంటనే ఆయన శాసనసభలో బడ్జెట్ బిల్లు ప్రవేశపెట్టడానికి రావడం గమనార్హం. పారికర్ అటు పిమ్మట గోవా అసెంబ్లీ సమావేశంలో బడ్జెట్ ప్రసంగం చేశారు. పారికర్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న సమయంలో ఆయన ఆరోగ్య స్థితిపై సర్వత్ర చర్చ జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన ఆరోగ్యంపై ఎన్నో వదంతులు వచ్చాయి.

మోడీ ప్రజాస్వామ్యాన్ని కూడా మాయం చేసేస్తారు



షిల్లాంగ్: ప్రధాని నరేంద్ర మోడీపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మరోసారి విరుచుకుపడ్డారు. మోడీ గొప్ప ఇంద్రజాలికుడని, త్వరలోనే దేశం నుంచి ప్రజాస్వామ్యాన్ని కూడా ఆయన మాయం చేస్తారని రాహుల్ ఎద్దేవా చేశారు. అవినీతిని అంతం చేస్తామంటూ అధికారంలోకి వచ్చిన మోడీ ఆ పని చేయకపోగా, కుంభకోణాలకు పాల్పడిన వారిని మాత్రం దేశం నుంచి మాయం చేస్తున్నా రని, భారత చట్టాలు చేరుకోలేని దేశాలకు వారిని తరలిస్తున్నారని ఆయన విమ ర్శించారు. ప్రజలకు జీవితంపై భరోసా కల్పించడంలో మోడీ ప్రభుత్వం పూర్తి గా విఫలమైందని అన్నారు. మేఘాలయలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆ యన ప్రసంగిస్తూ ఈ మేరకు విమర్శలు గుప్పించారు. రాఫెల్ ఒప్పందాలపై మోడీ ఎందుకు మౌనంగా ఉన్నారో తెలపాలని రాహుల్ డిమాండ్ చేశారు. 'మ న్ కీ బాత్' కార్యక్రమంలో నీరవ్ మోడీ కుంభకోణం, రాఫెల్ ఒప్పందాలపై ప్రధాని మాట్లాడాలని అన్నారు. ప్రజలు, మేధావులు ఇస్తున్న సూచనలను స్వీకరిం చలేనప్పుడు వారి నుంచి సూచనలు కోరడం ఎందుకని రాహుల్ ప్రశ్నించారు.

కోహ్లీసేన 5-1కి ఆ ఒక్క విజయమే స్ఫూర్తి : మురళీ



చెన్నై : దక్షిణాఫ్రికాపై చివరిదైన జొహనెస్‌బర్గ్ టెస్టులో విజయం సాధించడమే కోహ్లీసేన 5-1తో వన్డే సిరీస్ గెలిచేందుకు స్ఫూర్తిగా నిలిచిందని టీమిండియా టెస్టు ఓపెనర్ మురళీ విజయ్ అన్నాడు. ఆ విజయం విదేశాల్లో మనం ఏదైనా సాధించగలమని ప్రేరణనిచ్చిందన్నాడు. అంతకు ముందు శ్రీలంక సిరీస్‌లో రాణించిన మురళీ విజయ్ దక్షిణాఫ్రికా సిరీస్‌లో విఫలమయ్యాడు. ఆరు ఇన్నింగ్స్‌ల్లో కనీసం ఒక్క అర్ధశతకం సైతం సాధించలేదు. చెన్నైలో తన కోచ్ జీ జయశంకర్ ఆధ్వర్యంలో నెట్స్‌లో సాధన చేసిన తర్వాత మురళీ విజయ్ మీడియాతో మాట్లాడాడు. జొహనెస్‌బర్గ్‌లో సాధించిన విజయం టీమిండియాలో స్ఫూర్తి నింపిందని వెల్లడించాడు. మూడో టెస్టు మాకు కలిసొచ్చింది. భారత్‌కు ఊపునిచ్చింది. విదేశాల్లో ఏదైనా సాధించగలమని విశ్వసించేలా చేసింది. విదేశాల్లో మ్యాచ్ గెలవడం అనేది ఒక గొప్ప అనుభూతి. కోహ్లీసేన వన్డే సిరీస్‌లో సాధించిన విజయాలను చూసి గర్విస్తున్నా. సాధనలో కష్టపడ్డ తీరు, సన్నాహం ఫలితాలనిచ్చింది. ఒక జట్టుగా మేం సరైన దారిలో ఉన్నాం. భారత్ 5-1తో సిరీస్ కైవసం చేసుకోవడం నిజంగా చిరస్మరణీయం అని మురళీ విజయ్ అన్నాడు.

తలకు తగిలి సిక్స్...



వెల్లింగటన్ : ఏ వేలికో.. కాలికో పొరపాటున బంతి తగిలితే క్రికెటర్లు బాధతో ఎంత విలవిల్లాడిపోతారో చూస్తూనే ఉంటాం! కానీ న్యూజిలాండ్‌లో జరిగిన ఈ ఘటనను తలచుకుంటేనే భయంతో వణికిపోతాం. ఓ బ్యాట్స్‌మన్ కొట్టిన బంతి బౌలర్ తలకు ఎంత బలంగా తగిలిందంటే.. ఆ తర్వాత కూడా అది సిక్స్‌కు వెళ్లింది. త్రుటిలో పెద్ద అపాయం తప్పింది కానీ.. ఈ ఘటన ఆటగాళ్లను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. కివీస్ దేశవాళీ వన్డే మ్యాచ్‌లో జరిగింది ఘటన. ఆక్లాండ్ బ్యాట్స్‌మన్ జీత్ రావల్ బలంగా షాట్ కొట్టగా.. బంతి బౌలర్ ఆండ్రూ ఎలిస్ తల ముందు భాగంలో తగిలి అమాంతం బౌండరీ ఆవల పడింది.ఆటగాళ్లు కంగారుగాఎలిస్ వద్దకు పరుగెత్తుకెళ్లారు. కానీ అదృష్టవశాత్తు అతడికి ఏమీ కాలేదు. తలను చేత్తో రుద్దుకున్నాడంతే! కానీ వెంటనే మైదానాన్ని వీడాడు. ఆ తర్వాత ఎలిస్ తలకు పరీక్షలు నిర్వహించి ఎలాంటి ప్రమాదం లేదని తేల్చారు. మళ్లీ మైదానంలోకి వచ్చిన అతడు మరో ఆరు ఓవర్లు బౌలింగ్ చేశాడు. ఎప్పటిలాగే ఆరో స్థానంలో బ్యాటింగ్ కూడా చేశాడు. ఎలిస్‌లో ఎలాంటి అనారోగ్య ఛాయలూ కనపడలేదు అని న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు ఓ ప్రకటనలో తెలిపింది. 2014లో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్ ఫిల్ హ్యూస్ తలకు బంతి తగిలి దుర్మరణం చెందడం క్రికెట్ ప్రపంచాన్ని విషాదంలో ముంచెత్తిన సంగతి తెలిసిందే.

యువీ, రైనా స్థానాల్లో నాకు ఛాన్సా?

అంత సులువు కాదు : పాండే



సెంచూరియన్ : అచ్చొచ్చిన సెంచూరియన్‌లో అదరగొట్టాడు టీమిండియా మిడిలార్డర్ బ్యాట్స్‌మన్ మనీశ్ పాండే. దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టీ20లో 48 బంతుల్లోనే 79 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. గతంలో ఇదే మైదానంలో టీ20లో శతకం బాదేశాడు ఈ యువ బ్యాట్స్‌మన్. జట్టులో అవకాశాల కోసం ఎదురుచూడడం కష్టమే కానీ అంతా మన ఆలోచనా దృక్పథంలోనే ఉంటుందని అంటున్నాడు. గతంలో యువరాజ్, రైనా వంటి సీనియర్ ఆటగాళ్లు ఆడిన ఐదో స్థానంలో బ్యాటింగ్ చేయడం, వారి స్థానాలను భర్తీ చేయడం చాలా కష్టమని పాండే అభిప్రాయపడుతున్నాడు. అవకాశాల కోసం ఎదురుచూడడం నిజంగానే చాలా కష్టం. అదెప్పుడూ మదిలో మెదులుతూనే ఉంటుంది. ప్రస్తుత పర్యటనలో ఇంకా ఎక్కువగా అనిపించింది. కానీ క్రికెట్ అంటే అంతే మరి! స్టార్లు, దిగ్గజాలు నిండిన టీమిండియాలో చోటు దక్కాలంటే ఎదురుచూడక తప్పదు. ఐదో స్థానంలో ప్రయత్నించా కానీ ఇంకా మెరుగు పడాల్సి ఉంది అని పాండే అన్నాడు. టీమిండియాకున్న మంచి టాప్ ఆర్డర్ లైనప్ 30 నుంచి 35 ఓవర్లు ఆడుతోంది. కోహ్లీ, ధోనీ నా కన్నా ముందే ఉన్నారు. మరికొన్ని అవకాశాలు వస్తే ఇప్పటి కన్నా ఇంకా ఎక్కువ పరుగులు చేయగలను. ఇక సెంచూరియన్ నాకు ఇష్టమైన మైదానం. ఇక్కడ బాగా ఆడతాను. భారత్ తరఫున ఐదో స్థానంలో ఆడటం చాలా కష్టం. నా కన్నా ముందు ఈ స్థానంలో ఆడిన యువీ, రైనా అడుగుజాడల్లో నడవడం తేలిక కాదు. జట్టు బ్యాటింగ్ బాగుంది కాబట్టి అవకాశాల కోసం ఎదురుచూడక తప్పదు అని మనీశ్ అన్నాడు. రెండో టీ20లో దక్షిణాఫ్రికా బౌలింగ్ బాగుంది కాబట్టి 170 పరుగులు చేస్తామని అనుకున్నాం. చివరల్లో ధోనీ వుంజుకోవడం వల్ల 188 చేయగలిగాం. క్లాసెన్, డుమిని చాలా బాగా ఆడారు. వన్డేల్లో క్లాసెన్ ఆడలేదు కానీ ఇప్పుడు సత్తా చాటుతున్నాడు. దక్షిణాఫ్రికా-ఏ తరఫున అతడు అద్భుతంగా ఆడి శతకం చేయడం నాకు తెలుసు అని పాండే అన్నాడు.

రోహిత్ శర్మ ఖాతాలో చెత్త రికార్డు



న్యూఢిల్లీ : అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో మూడుసార్లు ద్విశతకాలు సాధించిన ఏకైక బ్యాట్స్‌మెన్‌గా రికార్డు సృష్టించిన భారత ఆటగాడు రోహిత్ శర్మ ఖాతాలో మరో రికార్డు వచ్చి చేరింది. ఐతే ఇది గొప్ప రికార్డు అని ఏమాత్రం చెప్పుకోలేములేండి. ఎందుకంటే ఇదో చెత్త రికార్డు. అంతర్జాతీయ టీ20ల్లో భారత్ తరఫున అత్యధిక సార్లు డకౌట్ అయిన జాబితాలో రోహిత్ శర్మ అగ్రస్థానంలో నిలిచాడు. ఆతిథ్య దక్షిణాఫ్రికాతో బుధవారం జరిగిన టీ20లో ఎదుర్కొన్న తొలి బంతికే రోహిత్ శర్మ ఔటయ్యాడు. దీంతో భారత్ తరఫున పొట్టి ఫార్మాట్‌లో అత్యధిక సార్లు డకౌటైన ఆటగాళ్ల జాబితాలో రోహిత్ మొదటి స్థానంలో నిలిచాడు. ఇప్పటి వరకు మొత్తం నాలుగు సార్లు రోహిత్ పరుగులేమి చేయకుండానే మైదానాన్ని వీడాడు. రోహిత్ తర్వాత స్థానాల్లో యూసుఫ్ పఠాన్(3), ఆశిష్ నెహ్రా(3) ఉన్నారు. దీంతో నెటిజన్లు బ్యాట్స్‌మెన్ ఆఫ్ ది డే.. రోహిత్ శర్మ; ఈ సిరీస్‌లో డకౌట్ అయిన ఏకైక బ్యాట్స్‌మెన్ రోహిత్ అని కామెంట్లు పెడుతున్నారు. దక్షిణాఫ్రికా పర్యటనలో ఆది నుంచి రోహిత్ తడబడుతూనే ఉన్నాడు. టెస్టు, వన్డేల్లోనూ ఆశించిన స్థాయిలో రాణించలేకోయాడు. పోర్ట్‌ఎలిజబెత్‌లో జరిగిన వన్డేలో మాత్రం రోహిత్ శతకం సాధించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఇది తప్ప సఫారీ గడ్డపై రోహిత్ శర్మ గురించి చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఒక్కటి కూడా లేదు. ఇక, దక్షిణాఫ్రికా పర్యటనలో చివరిదైన టీ20 ఈ శనివారం కేప్‌టౌన్‌లో జరగనుంది. ఇందులో ఎవరు గెలిస్తే వారు 2-1తో సిరీస్ విజేతగా నిలుస్తారు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇరు జట్లు చెరో మ్యాచ్ గెలిచి సముజ్జీవులుగా నిలిచిన సంగతి తెలిసిందే.

ఒక్క ఇన్నింగ్స్‌తో ధోనీ...

రికార్డుల మోత!



సెంచూరియన్ : ఆతిథ్య దక్షిణాఫ్రికాతో బుధవారం జరిగిన టీ20లో ధోనీ అర్ధశతకం సాధించాడు. ఈ ఒక్క అర్ధశతకంతో ధోనీ పలు రికార్డులను సొంతం చేసుకున్నాడు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ ఆదిలోనే కీలక వికెట్లు కోల్పోయింది. ఈ సమయంలో క్రీజులోకి వచ్చిన ధోనీ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. 27 బంతుల్లో అర్ధశతకం నమోదు చేశాడు. భారత ఇన్నింగ్స్ ముగిసే సమయానికి 28 బంతుల్లో 52 పరుగులతో ధోనీ నాటౌట్‌గా నిలిచాడు. అంతర్జాతీయ టీ20ల్లో ధోనీకి ఇది రెండో అర్ధశతకం. సహచర ఆటగాడు మనీశ్ పాండేతో కలిసి ఐదో వికెట్‌కు అజేయంగా 98 పరుగులు జోడించాడు. ఈ ఒక్క ఇన్నింగ్స్‌తో ధోనీ తన పేరిట పలు రికార్డులను లిఖించుకున్నాడు. వాటికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

★ సఫారీ గడ్డపై వేగవంతమైన అర్ధశతకం సాధించిన భారత ఆటగాళ్ల జాబితాలో ధోనీ రెండోవాడుగా ధోనీ రికార్డులకెక్కాడు. భారత్-దక్షిణాఫ్రికా మధ్య జరిగిన తొలి టీ20లో ఓపెనర్ శిఖర్ ధావన్ కూడా 27 బంతులకే అర్ధశతకం సాధించాడు.

★ టెస్టు, వన్డే, టీ20.. ఈ మూడు ఫార్మాట్లలో ధోనీ వేగవంతమైన అర్ధశతకం సాధించడం ఇది రెండోసారి. 2011లో ఇంగ్లాండ్‌పై 26 బంతుల్లోనే అర్ధశతకం నమోదు చేశాడు.

★ సెంచూరియన్‌లో జరిగిన రెండో టీ20లో ధోనీ చివరి రెండు ఓవర్లలో ఏకంగా 28 పరుగులు రాబట్టాడు. అతి తక్కువ బంతుల్లో ఎక్కువ పరుగులు సాధించిన భారత బ్యాట్స్‌మెన్‌లలో ధోనీ రెండోవాడు. 2007లో ఇంగ్లాండ్‌పై యువరాజ్ సింగ్ 10 బంతుల్లో 44 పరుగులు చేశాడు.

★ అంతర్జాతీయ టీ20ల్లో ధోనీ ఇప్పటి వరకు నమోదు చేసిన సిక్స్‌ల సంఖ్య మొత్తం 44. పొట్టి క్రికెట్‌లో అత్యధికంగా సిక్స్‌లు బాదిన వికెట్ కీపర్ల జాబితాలో ధోనీ మూడోవాడు. మహమ్మద్ షెజాద్ (68), బ్రెండన్ మెకల్లమ్ (58).. ధోనీ కంటే ముందున్నారు.

★ మనీశ్ పాండే-ధోనీ జోడీ ఐదో వికెట్‌కు అజేయంగా 98 పరుగులు జోడించారు. అంతర్జాతీయ టీ20 క్రికెట్లో ఐదో వికెట్‌కు అత్యధిక భాగస్వామ్యం నెలకొల్పిన జాబితాలో వీరు నాలుగో స్థానంలో నిలిచారు. షోయబ్ మాలిక్-మిస్బా ఉల్ హక్(119 నాటౌట్), యువరాజ్-ధోనీ(102 నాటౌట్), కోలింగ్‌వుడ్-షా(102) తొలి మూడు స్థానాల్లో ఉన్నారు.

సహచరుడిపై ఎంఎస్ ఫైర్



ఎప్పుడు చూసినా కూల్‌గా కనిపించే మహేంద్ర సింగ్ ధోనీకి కోపం వచ్చిందంటే నమ్మలేకపోతున్నారా! కానీ, ఇది నిజం. ఆ కోపంలో సహచర ఆటగాడిని తిట్టేశాడు కూడా. ఇంతకీ ధోనీకి ఎప్పుడు, ఎందుకు కోపం వచ్చింది అనే కదా మీ సందేహం. భారత్-దక్షిణాఫ్రికా మధ్య బుధవారం రెండో టీ20 జరిగింది. ఈ మ్యాచ్‌లో ఆదిలోనే కీలక వికెట్లు కోల్పోయిన భారత్ పీకల్లోతు కష్టాల్లో పడింది. సురేశ్ రైనా-మనీశ్ పాండే ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశారు. అనంతరం రైనా ఔటయ్యాక ధోనీ క్రీజులోకి వచ్చాడు. ప్రత్యర్థి జట్టు దక్షిణాఫ్రికాకు ఏ మాత్రం అవకాశం ఇచ్చినా మన గెలుపు అవకాశాలు చేజార్చుకున్నట్లే అని అందరికీ తెలిసిందే. అందులోనూ మైదానంలో ఉంది అనుభవజ్ఞుడైన ధోనీ. గేమ్‌ను అర్థం చేసుకోవడంలో ధోనీ దిట్ట అని తెలుసు. అందుకే మైదానంలో కాస్త అప్రమత్తంగా లేని సహచర ఆటగాడు మనీశ్ పాండేపై గట్టిగా అరిచేశాడు. 19.1వ ఓవర్ వద్ద ఇది చోటు చేసుకుంది. మొదటి బంతిని ఎదుర్కొన్న పాండే సింగిల్స్ తీసి ధోనీకి స్ట్రైకింగ్ ఇచ్చాడు. తదుపరి బంతిని ఎదుర్కొనేందుకు సిద్ధమౌతోన్న ధోనీ.. నాన్ స్ట్రైకింగ్ ఎండ్‌లో ఉన్న పాండే ఎటో దిక్కులు చూస్తూ కనిపించాడు. గమనించిన ధోనీ వెంటనే పాండేను ఉద్దేశించి.. ఓయ్ ఇటు చూడు. ఎటు చూస్తున్నావ్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. మనం చూస్తుంది ధోనీనేనా అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

ధోనీ.. నువ్వు సూపర్..!

వచ్చే ఏడాది ప్రపంచకప్ వరకు నెగ్గుకొస్తాడా! అని అనుమానం వ్యక్తం చేసిన వారందరికి చక్కటి బదులిచ్చాడు టీమిండియా మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీ. జట్టు ఓటమి అంచుల్లో ఉన్నప్పుడు, కీలక సమయాల్లో అద్భుత ప్రదర్శన చేసి, సిక్స్‌లతో ధోనీ అందించిన విజయాలను ఎవరు మాత్రం మరిచిపోగలరు చెప్పండి. అలాంటి ధోనీ ఈ మధ్య కాలంలో ఫామ్ సరిగా లేక కాస్త తడబడ్డాడు. కొందరు ఇదే అదునుగా చేసుకుని టీ20ల్లో ధోనీని తప్పించి యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని సూచించారు. తనలో సత్తా ఏ మాత్రం తగ్గలేదని తాజా ఇన్నింగ్స్‌తో బదులిచ్చాడు ధోనీ. దీంతో విమర్శకులందరూ ముక్కున వేలేసుకున్నారు. ఆతిథ్య దక్షిణాఫ్రికాతో బుధవారం జరిగిన మ్యాచ్‌లో ధోనీ టీ20ల్లో రెండో అర్ధశతకాన్ని నమోదు చేశాడు. 27 బంతుల్లో 50 పరుగులు పూర్తి చేసిన ధోనీ 52 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఇందులో మూడు సిక్స్‌లు, నాలుగు ఫోర్లు ఉన్నాయి. ధోనీ ఇన్నింగ్స్ చూసి అభిమానులు, మాజీ క్రికెటర్లు ఫిదా అయిపోయారు. సామాజిక మాధ్యమాల వేదికగా మహేంద్రుడిపై ప్రశంసల వర్షం కురిపించారు.

★ చివరి 4 ఓవర్లలో 55 పరుగులు వచ్చాయి. స్పెషల్ ప్లేయర్ మహేంద్ర సింగ్ ధోనీ నుంచి స్పెషల్ హిట్స్ వచ్చాయి : వీరేంద్ర సెహ్వాగ్

★ వావ్ ధోనీ. చాలా బాగా హిట్టింగ్ చేశావు : మహమ్మద్ కైఫ్

★ ఈ మధ్య కాలంలో ధోనీ నుంచి ఇలాంటి ఇన్నింగ్స్ చూడలేదు. మిడిల్ ఆర్డర్ రాణించడం.. భారత జట్టుకు శుభ పరిణామం : ఆకాశ్ చోప్రా

★ తలా(తమిళంలో నాయకుడు) ధోనీకి కంగ్రాట్యులేషన్స్. నువ్వు సిక్స్‌లు కొడుతుంటే ఎంతో ఆనందంగా ఉంది. : అభిమానులు

★ ఫామ్ కాస్త మారింది. కానీ, క్లాస్ మాత్రం అలాగే ఉంది. ఈ రోజు అందరూ గుర్తుపెట్టుకోండి. తలా నుంచి రెండో టీ20 అర్ధశతకం. ఇది చూసి విమర్శకులు ఏడుస్తూనే ఉంటారు.

★ తలా ఈజ్ బ్యాక్. ఐపీఎల్ ధోనీ 2018కి సిద్ధమయ్యాడు.

'నన్ను మ్యాచ్ ఫిక్స్ చేయమన్నారు'



కౌలాలాంపూర్ : ఇప్పటివరకూ పలు క్రీడలకే పరిమితమైన మ్యాచ్ ఫిక్సింగ్ ఇప్పుడు బ్యాడ్మింటన్ కూడా సోకినట్లు కనబడుతోంది. తాజాగా బ్యాడ్మింటన్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ కలకలం మొదలైంది. గతంలో ఒక మ్యాచ్‌ను ఫిక్స్ చేయాల్సిందిగా బుకీలు సంప్రదించిన విషయాన్ని మలేసియా స్టార్ షట్లర్ లీ చోంగ్ వి వెల్లడించాడు. అయితే దానిని తాను తిరస్కరించినట్లు పేర్కొన్నాడు. దీనిలో భాగంగా ఫిక్సింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు సహచర క్రీడాకారులను చూసి తలదించుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని లీ ఆవేదన వ్యక్తం చేశాడు. దేశ గౌరవమే తనకు ముఖ్యమని చెప్పాడు. ఫిక్సింగ్ ఆరోపణలపై ఇద్దరు మలేసియా ప్లేయర్లను బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ (బీడబ్ల్యూఎఫ్) ఈ నెల చివర్లో విచారించనుంది.

కోహ్లీ కోరితే విశ్రాంతి ఇస్తాం : బీసీసీఐ



ముంబయి : దక్షిణాఫ్రికా పర్యటన ముగించుకుని త్వరలో కోహ్లీ సేన భారత్‌కు రానుంది. ఆ తర్వాత పది రోజుల వ్యవధిలోనే టీమిండియా ముక్కోణపు టీ20 సిరీస్ కోసం శ్రీలంక వెళ్లాల్సి ఉంది. విరామం లేకుండా క్రికెట్ ఆడుతున్న కీలక ఆటగాళ్లకు బీసీసీఐ విశ్రాంతి ఇవ్వాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీ తనకు విశ్రాంతి కావాలని కోరితే తప్పకుండా ఇస్తామని బీసీసీఐ ప్రతినిధులు తెలిపారు. బీసీసీఐ సెలక్షన్ కమిటీ హెడ్ ఎమ్మెస్కే ప్రసాద్ ఈ వారాంతంలో కోహ్లీతో చర్చించి లంక పర్యటన కోసం జట్టును ఎంపిక చేయనున్నాడు. ఈ నేపథ్యంలో ఓ బీసీసీఐ ఉన్నతాధికారి మాట్లాడుతూ.. ఒక వేళ కోహ్లీ ముక్కోణపు సిరీస్ నుంచి ఉపశమనం కల్పించాలని కోరితే.. తప్పకుండా దాన్ని పరిగణనలోనికి తీసుకుంటాం. విరామం వద్దని చెప్పినా మాకెలాంటి అభ్యంతరం లేదు. ముక్కోణపు సిరీస్ ముగియగానే ఆటగాళ్లంతా తిరిగి భారత్ చేరుకుని ఐపీఎల్‌తో బిజీ అవుతారు అని ఆయన తెలిపారు. భువనేశ్వర్ కుమార్, బుమ్రాకు మాత్రం తప్పనిసరిగా విశ్రాంతి ఇవ్వాలని బీసీసీఐ భావిస్తోంది. మరి బీసీసీఐ.. ఎవరికి విశ్రాంతి ఇచ్చి ఎవరెవరికి జట్టులో స్థానం కల్పిస్తుందో తెలియాలంటే వచ్చే వారం వరకు వేచి ఉండాల్సిందే. కోహ్లీని తప్పిస్తే జట్టు పగ్గాలు రోహిత్ శర్మకు దక్కే అవకాశం ఉంది. క్రికెట్‌కు దూరంగా ఉండలేను, అది నా రక్తంలోనే ఉంది అని చెప్పిన కోహ్లీ ఇప్పుడు విరామం తీసుకుంటాడో లేదో చూడాలి. భారత్-శ్రీలంక-బంగ్లాదేశ్ మధ్య ముక్కోణపు టీ20 సిరీస్ మార్చి 6న ప్రారంభంకానుంది. ఒక్కో జట్టు మిగిలిన జట్లతో రెండు మ్యాచ్‌లు ఆడాలి. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న రెండు జట్ల మధ్య మార్చి 18న ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

గెలిచి నిలిచిన సఫారీలు

- క్లాసెన్ సూపర్ ఇన్నింగ్స్‌తో భారత్‌కు చెక్
- ఆరు వికెట్ల తేడాతో సౌతాఫ్రికా విక్టరీ
- రెండో టీ20లో భారత్‌కు భంగపాటు
- పాండే, ధోని మెరుపులు వృథా
- 3 మ్యాచ్‌ల టీ20 సీరీస్ 1-1తో సమం
- ఆసక్తికరంగా మారిన ఆఖరు టీ20



సెంచూరియన్ : గెలిచి సీరీస్ కైవసం చేసుకోవాలని భావించిన భారత్‌కు సెంచూరియన్‌లో భంగపాటు తప్పలేదు. ధోని, మనీష్ పాండేల విధ్వంసం సీరీస్‌ను కైవసం చేసుకునేందుకు సరిపోలేదు. రెండో టీ20లో గెలిచిన సీరీస్‌పై ఆశలు నిలుపుకోవాలని ఆకాంక్షించిన సఫారీల ఆశలు నెరవేరాయి. ఉన్నపళంగా ఈ సీరీస్‌లో దక్షిణాఫ్రికా వుంజుకుంది. వికెట్‌కీపర్/ బ్యాట్స్‌మన్ క్లాసన్, ఆల్‌రౌండర్, కెప్టెన్ డుమిని వీరవిహారం చేసిన వేళ... రెండో టీ20లో ఆతిథ్య సౌతాఫ్రికా 6 వికెట్ల తేడాతో టీమిండియాపై ఘన విజయం సాధించింది. సీరీస్ సాధించేందుకు కావల్సిన ఆశలను సజీవంగా ఉంచుకుంది. టీ20 సీరీస్‌లో దక్షిణాఫ్రికా వుంజుకుంది. క్లాసన్ (69; 30 బంతుల్లో 3 ఫోర్లు, 7 సిక్స్‌లు) చెలరేగడంతో బుధవారం జరిగిన రెండో టీ20లో ఆరు వికెట్ల తేడాతో భారత్‌పై గెలిచింది. మనీష్ పాండే (79 నాటౌట్; 48 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లు), ధోని (52 నాటౌట్; 28 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) మెరవడంతో మొదట భారత్ 4 వికెట్లకు 188 పరుగులు సాధించింది. క్లాసన్‌తో పాటు డుమిని (64 నాటౌట్; 40 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) విరుచుకుపడడంతో లక్ష్యాన్ని దక్షిణాఫ్రికా 18.4 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. చివరిదైన మూడో టీ20 రేపు (శనివారం) కేప్‌టౌన్‌లో జరగనుంది.

పాండే, ధోని దూకుడ

తక్కువ స్కోరుకే మూడు కీలక వికెట్లు కోల్పోయినా భారత్ భారీ స్కోరు చేసిందంటే ప్రధాన కారణం మనీష్ పాండే, ధోనీ మెరిపించిన మెరుపులే కారణం. విధ్వంసక బ్యాటింగ్‌తో ఐదో వికెట్‌కు 98 పరుగుల అభేద్య భాగస్వామ్యం నెలకొల్పిన ఈ జంట దక్షిణాఫ్రికా ముందు 189 పరుగుల విజయ లక్ష్యాన్ని ఉంచిన విషయం తెలిసిందే.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·